ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM
కరీంనగర్ : fb.com/vaartha
PUBLISHED FROM KARIMNAGAR, WARANGAL, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
10-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 99 పేజీలు : 8+16 వెల : 6.50

# ఫస్టియర్‌లో మేడ్చల్ టాప్
# సెకండియర్‌లో ములుగు

## ఇంటర్‌లో బాలికలదే ఆధిక్యం

### ఫలితాలు విడుదల చేసిన విద్యామంత్రి సబిత

### అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రెండువారాల్లోనే


మంగళవారం హైదరాబాద్‌లో ఇంటర్ ఫలితాలు విడుదల చేస్తున్న మంత్రి సబిత

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో ఈ ఏడాది కూడా బాలికలే టాప్‌లో ఉన్నారు. బాలుర కంటే బాలికల ఉత్తీర్ణతా శాతం ఎక్కువగా ఉంది. ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలను విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్, సీఈవో జయప్రదబాయి, జాయింట్ సెక్రటరీ (ఎగ్జామ్స్) వై శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ(అడ్మినిస్ట్రేషన్) భీంసింగ్, జాయింట్ సెక్రటరీ(అకడమిక్స్) వసుంధర, సీజీజీ డైరక్టర్ జనరల్ రాజేంద్ర నిమ్జే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో 61.68 శాతం ఉత్తీర్ణత సాధించగా.. ద్వితీయ సంవత్సరంలో 63.49 శాతం మంది పాసయ్యారు. రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు 9,48,153 మంది హాజరయ్యారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1473 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 26000 మంది ఇన్విజిలేటర్లను పరీక్షలకు వినియోగించారు. జవాబు పత్రాల మూల్యాంకనంను 15 కేంద్రాల్లో 13000 మందితో నిర్వహించారు. జూన్ 4 నుంచి ఇంటర్ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను రెండు సెషన్స్‌లలో నిర్వహించనున్నట్టు తెలిపారు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఈ నెల 10 నుంచి 16లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ≫2

## నేడు టెన్త్ ఫలితాలు 2లో

## నదిలో పడిన ప్రైవేటుబస్సు

### మధ్య ప్రదేశ్‌లో విషాదం

### 22 మంది మృతి, 20మందికిపైగా గాయాలు



**ఇండోర్, మే 9:** మధ్యప్రదేశ్‌లో ఘోరమైన రోడ్డుప్రమాదం జరిగింది. ఖర్గోన్ జిల్లాలోని ఓ నదీ వంతెనపైనుంచి ప్రైవేటు బస్సు ఒకటి అదుపు తప్పి నదిలో పడింది. ఈ ≫2



## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టు 5లో

## నేటి నుంచి ఎంసెట్ పరీక్షలు

### నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్న నిబంధన

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023 పరీక్షలు నేటి(బుధవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. 14 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. అయితే నేడు(బుధవారం), రేపు(గురువారం)అగ్రికల్చర్,ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఇందుకోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో ≫2

## యధావిధిగా పంచాయతీ కార్యదర్శుల సమ్మె 2లో

## సిఎం కెసిఆర్ ముఖ్య సలహాదారుగా సోమేశ్ 3లో

# 'ఉగ్ర' కలకలం!

### హైదరాబాద్‌లో ఐదుగురు, భోపాల్‌లో 11 మంది అరెస్టు

### పట్టుబడిన వారంతా హెచ్‌యుటి మద్దతుదారులే

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి ఉగ్రకలకలం రేగింది. తెలంగాణరాష్ట్రం ఏర్పాటయ్యాక రెండవసారి హైదరాబాద్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు వెలుగు చూశాయి. హైదరాబాద్‌లో పాటు మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో హిజ్బ్ ఉత్ తహరీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన టెర్రరిస్టు లు కార్యకలాపాలు సాగిస్తున్నట్లు, యువతను జిహాదీ వైపు మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కేంద్ర నిఘా వర్గాలు అందించిన సమాచారంతో మధ్యప్రదేశ్ యాంటి టెర్ర రిస్టు వింగ్ (ఎటిఎస్), తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ పోలీసులు శివార్లలోని జగద్గిరిగుట్టతో పాటు నగరంలోని దక్షిణ, పశ్చిమ మండల పరిధుల్లో దాడులు నిర్వ హించి ఐదుగురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. ఇదే సమయంలో భోపాల్‌లో అక్కడి ఎటిఎస్ పోలీసులు దాడులు చేసి ఇదే సంస్థకు చెందిన మరో 11 మందిని అరెస్టు చేశారు. కాగా హైదరాబాద్‌లో పట్టుబడ్డ వారిలో మధ్య మండలంలోని ఓ రాజకీయ నేతకు చెందిన వైద్య కళాశాలలో హెచ్ఓడిగా వున్న మహమ్మద్ సలీంతో పాటు ద క్షిణ మండల పరిధిలో డెంటిస్ట్‌గా వున్న షేక్ జునైద్, మరో బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్న అబ్దుల్ రహమాన్, రోజువారి ≫2



## బిజెపి, కాంగ్రెస్‌కు అగ్ని పరీక్ష నేడే

### పోలింగ్‌కు కర్ణాటక రెడీ

**బెంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం అయింది. బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలవరకూ పోలింగ్‌నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లుచేసారు. 224 స్థానాలకుగాను ఒకే విడతలో బుధవారం పోలింగ్ జరుగుతుంది. గతంలో 113 స్థానాలు గెలిచిన పార్టీ అధికారంకోసం మరోసారి పట్టుబిగిస్తోంది. ఇప్పటికే ఎన్నికల పోలింగ్‌కుసంబంధించి అన్ని రకాల ఏర్పాట్లుపూర్తిచేసిన యంత్రాంగం ఇవిఎంలను పోలింగ్‌కేంద్రాలకు తరలించారు. బెంగళూరులోని ప్యాలెస్ రోడ్డులోని పోలింగ్‌కేంద్రాల్లో ముఖగుర్తింపును సైతం అమలుచేస్తున్నారు. మొత్తం 5.21 కోట్లమంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 2.59కోట్లమంది మహిళా ఓటర్లు కాగా 2.62 కోట్ల మంది పురుషులున్నారు. కర్ణాటకలో తొలిసారి 9.17 లక్షలమంది ఈసారి ఓటుహక్కు వినియోగించుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58,282 పోలింగ్‌స్టేషన్లను సిద్ధంచేసింది. వీటిలో 1320 ≫2

## కన్నడ ఎన్నికలపై తెలుగు రాష్ట్రాల్లో జోరుగా బెట్టింగ్ 7లో



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Cumulative sales. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Maruti Suzuki Subscribe is available in Hyderabad only. Above offer is valid till 31st May 2023.



రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా మంగళవారం కోల్‌కతాలో ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం..

## మరో నలుగురి అరెస్టు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో అరెస్టుల పర్వం కొనసాగుతూనే వుంది. ఈ స్కాంలో మొదటగా వెలుగుచూసిన ఏఈ ప్రశ్నా పత్రం లీక్‌కు సంబంధించి ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు మరో నలుగురిని అరెస్టు చేశారు. వీరంతా ఈ కేసులో మొదటి ముద్దా యి ప్రవీణ్ నుంచి ఈ ప్రశ్నాపత్రాన్ని కొన్నట్లు తేలింది. ఇందుకోసం పదిలక్షల రూపాయలకు పైగా డబ్బులు ఇచ్చినట్లు తేలింది. తాజాగా అరె స్టయిన నలుగురితో కలిపితే ఈ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 27కు చేరింది.

# 'ఉగ్ర' కలకలం!

≫ కూలీలుగా వున్న మహమ్మద్ అబ్బాస్, హామీద్‌లు వున్నారు. మరో ఉగ్రవాది సల్మాన్ కోసం గాలిస్తున్నారు. వీరంతా ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారుగా తెలుస్తోంది. కొన్నేళ్ల క్రితం వీరంతా హైదరాబాద్‌కు వలసవచ్చి యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు వ్యూహాలు పనుతున్నారని తేలింది. కాగా హైదరాబాద్‌లో పట్టుబడ్డ ఉగ్రవాదుల నుంచి ఎయిర్ పిస్టళ్లతో పా టు పిల్లెట్లు, జిహాది సాహిత్యం, మరికొంత పేలుడు సామాగ్రి లభ్యమయ్యింది. వీరిని మధ్యప్రదేశ్ ఎటిఎస్ పోలీసులు విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా ఈ ఘటనపై తెలంగాణ పోలీసు శాఖ ఎలాంటి ప్రకటన విడుదల చేయక పోవడం గమనార్హం.

హైదరాబాద్ కేంద్రంగా మరోసారి ఉగ్రవాదుల కుట్ర భగ్నమయ్యింది. ప్రపంచ దేశాలను కొంతకాలం క్రితం వరకు వణికించిన ఐసిస్ తరహాలో ఉగ్రవాదాన్ని పెంచి పో షించేందుకుగానూ మధ్య ఆసియా, తూర్పు ఆసియాలోని పలు దేశాల్లో బలంగా వున్న హెచ్‌యుటి భారత్‌లో వేళ్లూనుకునేందుకు ప్రయత్నాలు చేయడంపై పక్కా సమా చారం అందుకున్న కేంద్ర నిఘా వర్గాలు దీనిపై మధ్యప్రదేశ్, తెలంగాణ పోలీసులను అప్రమత్తం చేశాయి. 2010లో ఢిల్లీలోని బాట్లా హౌస్ వద్ద ఇజ్రాయిల్ రాయబా రులతో పాటు వారి కుటుంబ సభ్యులు, ఆ దేశానికి చెందిన వారు గుమికూడిన చోట్ల ఇదే హెచ్‌యుటి ఉగ్రవాదులు పేలుడుకు పాల్పడడంసంచలనం రేపింది. అంతకు ముందు ముంబాయిలోని తాజ్‌మహల్ హోటల్‌ను లక్ష్యంగా చేసుకుని ఐఎస్ఐ ఉ గ్రవాదులు దాడులు చేసిన సమయంలోనూ ఇజ్రాయిల్ దేశస్థులను టెర్రరిస్టులు టార్గెట్ చేశారు. ముంబాయి దాడుల్లో మరణించిన వారిలో ఇజ్రాయిల్ దేశానికి చెందిన వారు కూడా వున్నారు. ఇక తాజా విషయానికి వస్తే హెచ్‌యుటి కొంత కాలంగా భారత్‌లో బలపడేందుకు ప్రయత్నాలు చేయసాగింది. ఐసిస్ తరహాలో తాము బలప డాలని హెచ్‌యుటి లక్ష్యం. ఈ క్రమంలోనే పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో ఈ సంస్థకు పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు వున్నారు. అయితే భారత్‌లో ఈ సంస్థ ఆటలు సాగడం లేదు. కొందరు ఉగ్రవాదులు భోపాల్‌తో పాటు హైదరాబాద్‌లో మకాం వేసినట్లు, వీరంతా ఆయా ప్రాంతాల లోని యువతను జీహాది వైపు మళ్లించేందుకు ప్రయత్నాలు చేయసాగారు. ఇందులో భాగంగా మహమ్మద్ సలీం అనే వైద్యుడు నగరంలోని ఓ ప్రముఖ వైద్య కళాశాల లో కీలక విభాగానికి హెచ్ఓడిగా వున్నాడు. ఇతగాడు ఆ కాలేజీలో అనేక మంది యువకులను జీహాది వైపు మళ్లించేందుకు ప్రయత్నించినట్లుగా సమాచారం. ఇదే సమ యంలో పాతబస్తీలో డెంటిస్టుగా వున్న షేక్ జునైద్, జగద్గిరిగుట్టలో వుంటున్న అబ్దుల్ రహమాన్ (ఇతను ఓ బడా సంస్థలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్నాడు), నగరంలోని పలుచోట్ల రోజువారి కూలీలుగా పనిచేస్తున్న అబ్బాస్, హామీద్‌లు కూడా హెచ్‌యుటిలో కీలకంగా వున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కాగా ఈ సమా చారం ఆధారంగా మధ్యప్రదేశ్ ఎటిఎస్, తెలంగాణ సిఐ సెల్ పోలీసులు మంగళవారం నాడు హైదరాబాద్‌లోని పటుచోట్ల సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి ఈ ఐ దుగురిని అరెస్టు చేశారు. వీరితో పాటు వున్న సల్మాన్ అనే వ్యక్తి పారిపోగా అతని కోసం గాలించసాగారు. కాగా పట్టుబడ్డ ఐదుగురు ఉగ్రవాదుల వద్ద ఎయిర్ పిస్టళ్లతో పాటు పిల్లెట్లు, జీహది సాహిత్యం, కొంత పేలుడు సామాగ్రి, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు.వీరిని వెంటనే విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా ఇదే సమ యంలో వీరిఅనుచరులు 11మందిని భోపాల్‌లో అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. ఇదిలావుండగా మధ్యప్రదేశ్‌తో పాటు తెలంగాణలో తమ రాష్ట్ర పోలీసులు హెచ్‌యుటి ఉగ్రవాదుల కోసం దాడులు నిర్వహించారని, ఈ సందర్భంగా 16 మంది ఉ గ్రవాదులు పట్టుబడ్డారని మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తం మిశ్రా మంగళవారం సాయంత్రం భోపాల్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. పట్టుబడ్డ ఉగ్రవాదు ల్లో 11 మంది భోపాల్‌లో, ఐదుగురు తెలంగాణలో దొరికారని ఆయన తెలిపారు.

# నేడు టెన్త్ ఫలితాలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరిగిన 10వ తరగతి పరీక్షల ఫలితాలు నేడు(బుధవారం) వెలువడనున్నాయి. ఎస్ఎస్‌సీ ఫలితాలను నేడు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి మధ్యాహ్నం విడుదల చేయనున్నారు. ఫలితాలను హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్‌టీ సమావేశ మందిరంలో విడుదల చేయనున్నారు. 10వ తరగతి విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా 18 కేంద్రాల్లో నిర్వహించారు. ఈ ఏడాది నుంచి ఎస్ఎస్‌సీ విద్యార్థులకు 11 పేపర్లకు బదులుగా కేవలం 6 పేపర్లతోనే పరీక్షలను నిర్వహించగా.. వాటికి సంబంధించిన జవాబుపత్రాల మూల్యాంకనం ప్రక్రియను గత నెల 23తో ముగిసింది. ఆ తరువాత ఫలితాల ప్రాసెస్‌కు సంబంధించిన డీకోడింగ్ తదితర ప్రక్రియను పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలకు 4,64,620 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 99 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:09/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 775328
2nd Prize Rs.7000/- 04895
3rd Prize Rs.3500/-
11468 22537 27714 35422 38078
50308 58606 69870 79992 94841
4th Prize Rs.200/-
1025 1108 1365 3399 4546 6212 6851
7685 7921 9518
5th Prize Rs.100/-
0595 1241 2192 2703 3372 4063 4231
7644 8261 8792
6th Prize Rs.50/-
0156 1885 3393 4371 6334 7774 9509
0341 1938 3397 4441 6399 7856 9523
0358 1982 3471 4566 6442 7907 9616
0404 2010 3546 4653 6451 7987 9747
0562 2109 3702 5042 6486 8369 9783
0626 2298 3752 5301 6725 8637 9856
0758 2510 3756 5489 6745 8673 9859
0862 2643 3759 5638 6898 8864 9922
0959 2647 3810 5703 7006 8898 9971
1028 2772 3824 5842 7117 9118 9986
1318 2857 3949 6009 7409 9120
1323 2861 4058 6073 7434 9233
1574 3126 4068 6078 7561 9355
1776 3279 4170 6121 7725 9464
1858 3379 4238 6124 7753 9482

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 564531
2nd Prize Rs.7000/- 98529
3rd Prize Rs.3500/-
10812 13551 18300 24150 31861
79403 86739 87931 93236 96790
4th Prize Rs.200/-
1041 2034 3051 3760 3806 3889 6082
7277 9435 9863
5th Prize Rs.100/-
0761 1383 2312 2444 2651 3722 3924
6479 7022 7538
6th Prize Rs.50/-
0007 2354 3577 5463 6832 8284 9423
0204 2419 3907 5524 6834 8393 9485
0280 2533 3970 5531 7032 8526 9537
0311 2654 3999 5571 7108 8680 9580
0400 2678 4201 5645 7225 8919 9656
0424 2749 4255 5725 7272 8988 9811
0504 2782 4290 5806 7275 9090 9822
0628 2824 4310 6097 7397 9097 9864
0639 2855 4697 6218 7428 9113 9896
0715 3035 5188 6328 7513 9160 9900
1048 3046 5234 6331 7517 9245
1687 3047 5271 6342 7613 9252
1752 3072 5290 6366 7839 9275
2072 3120 5327 6489 8018 9317
2144 3423 5432 6744 8268 9332

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:09/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 667723
2nd Prize Rs.7000/- 27859
3rd Prize Rs.3500/-
08767 09945 24092 31120 47907
53592 58893 72554 79635 98207
4th Prize Rs.200/-
1254 3370 3432 5868 5948 6112 8949
9003 9057 9672
5th Prize Rs.100/-
0776 2143 3023 4289 4455 5625 8643
9696 9753 9882
6th Prize Rs.50/-
0023 1815 3639 4772 6279 7139 8751
0086 1884 3808 4865 6312 7165 8807
0154 2002 3810 4947 6609 7221 8814
0168 2135 3815 5037 6628 7438 8898
0194 2173 3831 5238 6653 7478 8932
0359 2198 3918 5489 6657 7547 9015
0396 2319 4060 5646 6689 7688 9086
0617 2525 4204 5653 6694 7716 9369
0659 2544 4547 5704 6697 7746 9924
0714 2574 4557 5934 6861 8189 9935
0984 2950 4641 5939 6865 8280
0995 3161 4650 6033 6928 8304
1280 3244 4692 6046 6952 8331
1368 3467 4720 6207 7068 8489
1417 3637 4734 6230 7088 8562

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 236845
2nd Prize Rs.7000/- 18804
3rd Prize Rs.3500/-
10975 24200 32916 36692 53697
55665 68540 70162 87025 93070
4th Prize Rs.200/-
2827 4723 5163 5603 5775 6662 7834
9013 9515 9816
5th Prize Rs.100/-
1360 1994 2007 2574 3214 5498 5611
6938 8720 9652
6th Prize Rs.50/-
0195 1682 3377 4977 6254 7343 9057
0210 1702 3575 5065 6545 7347 9149
0212 2206 3578 5157 6569 7742 9191
0337 2276 3619 5217 6633 8061 9247
0351 2329 3713 5222 6652 8301 9279
0482 2672 3914 5339 6714 8429 9291
0529 2677 3965 5343 6752 8501 9385
0593 2685 4171 5347 6788 8609 9455
0931 2778 4493 5627 6913 8626 9675
0951 2809 4539 5731 6953 8635 9873
1239 2832 4773 5767 6986 8659
1267 2885 4774 5838 7004 8667
1400 3138 4775 5920 7151 8858
1438 3310 4779 6013 7206 8870
1566 3315 4896 6021 7231 8941

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:09/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 326159
2nd Prize Rs.7000/- 01541
3rd Prize Rs.3500/-
04074 16752 19006 20650 47192
66574 68582 74376 88579 99610
4th Prize Rs.200/-
0010 0067 2366 2719 3028 4333 6659
7774 9147 9758
5th Prize Rs.100/-
1298 2878 5921 6377 7148 7223 7977
8292 8397 8740
6th Prize Rs.50/-
0218 1119 2090 3377 5634 7075 9267
0307 1285 2146 3485 5749 7108 9281
0337 1310 2277 3610 5780 7622 9286
0388 1505 2329 4248 5781 7905 9352
0454 1543 2341 4429 5852 7908 9544
0490 1593 2462 4512 5895 7937 9652
0591 1614 2556 4603 5968 8014 9683
0645 1702 2625 4682 6072 8394 9774
0870 1712 2700 5024 6138 8439 9841
0875 1720 2966 5041 6242 8611 9891
0880 1807 3034 5049 6479 8728
0941 1827 3037 5121 6547 9058
0946 1841 3056 5183 6822 9115
1105 1857 3244 5316 6837 9122
1106 1905 3271 5435 6868 9139

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 728296
2nd Prize Rs.7000/- 63310
3rd Prize Rs.3500/-
20392 20596 27594 29690 35169
39001 63041 64617 87421 87594
4th Prize Rs.200/-
1434 2891 3155 4878 6228 7956 8159
8640 8879 9110
5th Prize Rs.100/-
2050 2312 2606 2839 4490 4804 6229
6485 7098 8770
6th Prize Rs.50/-
0170 1264 3419 4448 6270 7729 8638
0249 1346 3570 4459 6278 7775 8796
0293 1377 3636 4876 6283 7781 8974
0300 1508 3694 4993 6336 7791 8990
0528 1534 3725 5115 6443 7841 9237
0551 1587 3749 5156 6615 7843 9302
0557 1837 3750 5232 6756 7914 9347
0635 1961 3812 5265 6831 7954 9384
0640 2377 3887 5411 6856 8002 9953
0682 2585 3935 5685 6882 8066 9994
0687 3095 3961 5827 6962 8132
0763 3114 3982 5874 6991 8377
0933 3154 4190 5982 7381 8429
1013 3181 4192 6226 7503 8602
1134 3189 4226 6258 7610 8615

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:09/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 717641
2nd Prize Rs.7000/- 19719
3rd Prize Rs.3500/-
06283 16480 18505 22105 23184
35341 38779 42880 61337 72562
4th Prize Rs.200/-
0146 1004 4365 5123 5508 7916 8739
8843 9310 9609
5th Prize Rs.100/-
0140 0386 1271 2107 4142 4704 6026
6045 9302 9626
6th Prize Rs.50/-
0010 2275 3203 4588 5768 7325 8990
0092 2341 3233 4666 5806 7675 9021
0241 2375 3291 4876 5919 7708 9177
0245 2380 3794 4887 5975 7711 9207
0261 2397 3864 4984 6040 7739 9239
0272 2517 3893 5216 6050 8008 9327
0832 2559 3958 5254 6159 8039 9333
1248 2606 4005 5328 6287 8193 9853
1371 2773 4149 5436 6312 8234 9854
1609 2823 4154 5451 6313 8368 9928
1798 2843 4252 5519 6548 8409
1804 2894 4374 5628 6749 8520
1829 2899 4418 5649 7001 8629
2055 3006 4532 5739 7124 8633
2242 3069 4578 5743 7280 8791

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 551252
2nd Prize Rs.7000/- 25146
3rd Prize Rs.3500/-
02297 28350 31435 41420 56339
61571 65609 66507 68162 89374
4th Prize Rs.200/-
1847 1978 2367 2553 2793 5455 6797
7991 8627 9783
5th Prize Rs.100/-
4986 5074 5355 7100 7106 7410 8160
8187 8371 9672
6th Prize Rs.50/-
0154 1399 1958 3413 5875 7013 8242
0312 1449 1987 3593 5893 7134 8323
0322 1570 2334 3595 5894 7142 8369
0358 1607 2397 3688 5913 7181 8708
0378 1619 2432 3690 6028 7251 8753
0396 1628 2491 3742 6121 7330 8808
0421 1639 2671 3745 6413 7387 8813
0481 1642 2744 3908 6519 7611 8893
0611 1692 2877 3914 6631 7716 8915
0795 1725 3002 3934 6746 7800 9174
0868 1760 3007 4148 6750 7826
0883 1875 3069 4372 6755 7918
0922 1894 3143 4481 6822 8041
0973 1907 3321 4501 6959 8153
1085 1925 3338 5287 7009 8237

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:09/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 936136
2nd Prize Rs.7000/- 27939
3rd Prize Rs.3500/-
03416 06288 40132 49611 49833
56007 57736 70587 80332 80356
4th Prize Rs.200/-
0384 2101 2516 2915 3381 3452 3653
7844 8076 9041
5th Prize Rs.100/-
2032 2611 3187 3309 6197 6818 7027
7065 8275 9742
6th Prize Rs.50/-
0067 1260 2735 4009 5970 7720 9192
0165 1404 2835 4059 6031 7810 9371
0273 1433 2913 4171 6126 7857 9474
0289 1569 2996 4174 6330 8028 9509
0304 1636 3050 4175 6367 8304 9589
0439 1914 3130 4203 6744 8329 9595
0483 1928 3176 4784 6846 8521 9613
0489 1972 3429 4851 6868 8562 9642
0560 2202 3538 4879 6874 8596 9786
0629 2213 3610 5180 6961 8698 9860
0650 2324 3727 5238 6979 8733
0743 2363 3749 5275 7006 8807
0764 2381 3756 5330 7194 8867
0920 2419 3978 5558 7248 8884
1203 2671 3996 5728 7667 9005

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 734400
2nd Prize Rs.7000/- 56311
3rd Prize Rs.3500/-
20624 21851 36918 50300 51403
53926 63880 84832 85994 91485
4th Prize Rs.200/-
3212 3596 3710 3816 3924 4020 5848
6315 6692 7488
5th Prize Rs.100/-
1462 2221 4182 4570 4916 6508 6613
7860 7882 9990
6th Prize Rs.50/-
0095 1591 2726 4297 5677 7182 8985
0293 1745 2802 4343 5711 7403 8993
0360 1809 3094 4378 5728 7423 9007
0630 1886 3199 4424 5858 7527 9116
0707 1944 3208 4564 5974 7682 9491
0926 1968 3275 4749 5993 7750 9613
1006 2072 3323 4831 6051 7875 9629
1171 2104 3446 4876 6062 7922 9739
1241 2355 3478 5034 6151 7997 9754
1249 2387 3493 5236 6372 8227 9899
1369 2439 3547 5288 6420 8228
1401 2533 3644 5375 6681 8315
1450 2563 3748 5392 6810 8665
1461 2686 3758 5515 6813 8788
1472 2713 3888 5530 7168 8809

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:09/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 735920
2nd Prize Rs.7000/- 57515
3rd Prize Rs.3500/-
13534 24328 35487 46940 57236
68104 68635 81346 81844 92709
4th Prize Rs.200/-
1236 1348 3119 3415 5405 6273 8049
8738 8963 9575
5th Prize Rs.100/-
0495 1138 1689 4098 5186 6176 7980
8043 8754 9898
6th Prize Rs.50/-
0046 1901 3009 4573 6066 7350 9269
0150 2091 3136 4609 6073 7487 9311
0187 2161 3158 4685 6279 7543 9314
0239 2168 3159 4807 6292 7591 9349
0344 2247 3291 4860 6444 7675 9493
0432 2301 3853 5022 6687 7710 9608
0863 2407 3901 5255 6708 7948 9651
1080 2489 3947 5480 6715 8380 9667
1219 2507 3955 5526 6843 8422 9953
1390 2521 3972 5543 6855 8717 9994
1599 2601 4017 5578 7067 8768
1653 2619 4196 5681 7103 8844
1657 2687 4224 5830 7124 9118
1740 2723 4456 5871 7150 9165
1827 2999 4515 5888 7276 9240

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 523912
2nd Prize Rs.7000/- 34980
3rd Prize Rs.3500/-
12801 23145 34671 45844 56569
67223 78672 89462 91544 91703
4th Prize Rs.200/-
1303 1991 2093 2757 4736 5905 8068
8384 8442 8620
5th Prize Rs.100/-
0511 2958 4303 4471 4749 4901 4939
5722 7940 8477
6th Prize Rs.50/-
0137 1541 3094 4485 6453 7903 9052
0266 1643 3173 4729 6571 7989 9131
0307 1905 3437 4984 6671 8003 9181
0404 1913 3553 5115 6857 8118 9314
0474 2160 3590 5153 6975 8123 9481
0643 2179 3718 5281 7021 8293 9572
0681 2239 3763 5408 7174 8443 9611
0936 2271 3855 5565 7314 8447 9703
0956 2491 3894 5698 7392 8470 9763
0964 2734 3958 5805 7467 8594 9977
1228 2775 3978 5812 7615 8769
1254 2789 4051 6017 7657 8784
1266 2848 4261 6164 7678 8813
1331 2870 4289 6262 7712 8856
1427 3093 4461 6402 7726 8899

# నదిలో పడిన ప్రైవేటుబస్సు

≫ ఘటనలో 22 మంది మృతిచెందగా మరో 20 మందికిపైగా గాయపడ్డారు. ప్రమాదసమయంలో బస్సులో 50 మందివరకూ ఉన్నట్లు తెలుస్తోంది. ఖర్గోన్‌నుంచి ఇండోర్‌వెళుతుండగా ఈఘటన జరిగింది. మంగళవారం ఉదయం 8.40 గంటలకు ఈప్రమాదం చోటుచేసుకుంది. బోరాద్‌నదిలోని ఇసుకతిన్నెలపై ఈ బస్సు పడిపోయింది. ఈ వంతెన దొంగర్‌గాంవ్ గ్రామంలో ఉంది. గాయపడినవారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్సలు చేయిస్తున్నట్లుప్రకటించారు. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తుచేస్తున్నట్లు హోంమంత్రి నరోత్తమ్‌మిశ్రా తెలిపారు. ప్రమాద సంఘటనపై సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు.మృతుల కుటుంబాలకు 4లక్షలు, గాయపడిన వారికి 50వేలు స్వల్పంగా గాయపడినవారికి 25వేల వంతునసాయం ప్రకటించారు. ప్రధానికార్యాలయం సైతం నష్టపరిహారంప్రకటించింది. మృతుల కుటుంబాలకు రెండులక్షలు, క్షతగాత్రులకు 50వేల చొప్పున ఇస్తున్నట్లు పిఎంఒ వెల్లడించింది.

# బిజెపి, కాంగ్రెస్‌కు అగ్ని పరీక్ష నేడే

≫ కేంద్రాలను మహిళా అధికారరలే నిర్వహిస్తారు. స్టేషన్‌కు సగటున 883 మందిప్రజలు ఓట్లువేయనున్నారు. కర్ణాటకలోని మొత్తం ఓటర్లలో 17శాతం లింగాయత్‌లు, 15శాతం మంది వొక్కలిగలు, 35శాతం ఒబిసిలు, 18శాతం ఎస్సీ ఎస్టీలు, 12.92శాతం ముస్లింలు, మూడుశాతం బ్రాహ్మణులు ఉన్నారు. ఈసారి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ముఖగుర్తింపు విధానాన్ని అమలుచేస్తున్నారు. ఈ వ్యవస్థలో పోలింగ్‌స్టేషన్‌లోని ఓటర్లు ఇసి చునావానా మొబైల్ అప్లికేషన్ ఉపయోగించాలి. ఇందుకోసం ఓటర్లు తమ ఫోటో గుర్తింపుకార్డు,నంబరు, మొబైల్ నంబర్ నమోదుచేసి ఒటిపిని జనరేట్‌చేయాలి. ఒటిపివచ్చినతర్వాత ఓటర్లు యాప్‌ద్వారా సెల్ఫీని అప్‌లోడ్‌చేయాల్సి ఉంటుంది. ఓటరు బూత్‌కు చేరినపుడు వెరిఫికేషన్‌కోసం వార ఇ ముఖాన్ని ముఖగుర్తింపు టెక్నాలజీ ఉపయోగించి స్కాన్‌చేస్తారు. అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి 224 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దించింది. ప్రతిపక్ష కాంగ్రెస్ 223 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దించితే దేవెగౌడ స్థాపించిన జనతాదళ్‌సెక్యులర్ పార్టీ 207గురిని బరిలోకి దించింది. ఆమ్‌ఆద్మీపార్టీ తరపున 209 మందిపోటీపడుతున్నారు. బిఎస్పీనుంచి 133మంది, జెడియు నుంచి 8 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిపిఐనుంచి నలుగురుపోటీపడుతుండగా స్వతంత్రులు 918 మంది ఉన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లోఅన్ని పార్టీలకు కలిపి మొత్తం 2613 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కర్ణాటకలో 224సీట్లు ఉండగా మేజిక్‌ఫిగర్ 113సీట్లు సాధించిన పార్టీ అధికారం చేపడు తుంది. ఎన్నికల్లోవిజయం కోసం అధికార బిజెపి చతురంగ బలాలను వినియోగించింది. ప్రధానిమోడీ ప్రత్యేకించి తన ఫోకస్ మొత్తంకర్ణాటకపైనే ఉంచారు. రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలునిర్వహించారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌కూడా రాహుల్ ప్రచారాన్ని హోరెత్తించింది. అస్వస్థతతో ప్రచారానికి దూరంగా ఉన్న ఎఐసిసిమాజీ అధ్యక్షురాలు సోనియా సైతం ఈసారి రాహుల్ వెంట కర్ణాటక ఎన్నికలప్రచారంలో పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎంసెట్ పరీక్షలు

≫ 1,15,292 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 12 నుంచి 14 వరకు ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షలను నిర్వహించనున్నారు. ఎంసెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరును అమలు చేయనున్నారు. అభ్యర్థికి సంబంధించిన కుడిచేతి బొటనవేలుతో హాజరును తీసుకోనున్నారు. పరీక్ష కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతి ఇవ్వనున్నారు. కంప్యూటర్ బేస్డ్ విధానంలో పరీక్షలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఒకరికి బదులు.. ఇతరులు పరీక్షకు హాజరు కాకుండా చూడటం కోసం బయోమెట్రిక్ హాజరును అమలు చేస్తున్నట్టు ఎంసెట్-2023 అధికారులు ప్రకటించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ టీఎస్ ఎంసెట్-2023 పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహిస్తున్నారు. ఉదయం సెషన్‌ను 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్న సెషన్ సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించనున్నారు. 9 గంటల తరువాత నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించారు. 12 గంటలు ముగిసే వరకు ఎవరిని బయటికి పంపించరు. తెలుగురాష్ట్రాల నుంచి సుమారు 3.21లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఏప్రిల్ 30నుంచే విద్యార్థులు వారి హాల్ టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అకాశం కల్పించారు. గత ఏడాది కంటే ఎక్కువ మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో అదనంగా 29 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది ఇంజనీరింగ్‌కు 108 కేంద్రాలను, అగ్రికల్చర్‌కు 86 కేంద్రాలను ఏర్పాటు చేయగా..ఈ ఏడాది ఇంజనీరింగ్‌కు 137 పరీక్షా కేంద్రాలను.. అగ్రికల్చర్‌కు 113 కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో తెలంగాణలో104 కేంద్రాలను.. ఏపీలో 33కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేడు, రేపు జరిగే పరీక్షలకు తెలంగాణ రాష్ట్రంలో 94,551 మంది దరఖాస్తు చేసుకోగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి 20,741 మంది దరఖాస్తు చేసుకున్నారు. రెండు రోజుల్లో 4 సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు.



బెంగళూరులో మంగళవారం ఎన్నికల సామాగ్రితో పోలింగ్‌కు సిద్ధమవుతున్న అధికారులు

# ఫస్టియర్‌లో మేడ్చల్ టాప్

≫ ఉంటుంది. ఇంటర్‌లో ఫెయిలైన విద్యార్థులను తల్లిదండ్రులు మందలించకుండా.. వారిని దగ్గరకు తీసుకొని ఓదార్చి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురైనవారు సమస్య అని భావిస్తే వారి సమస్యల పరిష్కారానికి బోర్డులో సైకాలజిస్టులను అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. విద్యార్థులు తమ కలర్ మెమోలను మంగళవారం సాయంత్రం నుంచే డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు మంత్రి తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో బాలికలు ముందంజలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థులు తమ భవిష్యత్‌పై దృష్టి పెట్టాలని మంచి కోర్సులను ఎంచుకొని.. మంచి కాలేజీల్లో చేరాలని మంత్రి సూచించారు. ఇంటర్ ఫలితాల జారీకి కృషి చేసిన వారందరికీ మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 61.68 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా అందులో బాలికలు 68.68 శాతం కాగా బాలురు 54.66 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 63.49 శాతం ఉత్తీర్ణత సాధించగా అందులో బాలికల ఉత్తీర్ణత 71.57 శాతం ఉంటే బాలుర ఉత్తీర్ణత 55.60 శాతంగా ఉందన్నారు.సెకండియర్ జనరల్ ఫలితాల్లో ములుగుజిల్లా 85 శాతంతో మొదటి స్థానంలో ఉండగా, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా 81 శాతంతో రెండవ స్థానం.. ఇంటర్ మొదటి సంవత్సరంలో మేడ్చల్ జిల్లా 75 శాతంతో మొదటి స్థానంలో ఉండగా.. రంగారెడ్డి జిల్లా 73 శాతంతో రెండోస్థానంలో నిలిచిందన్నారు.

# వనపర్తి జిల్లాలో 'ఇంటర్' విషాదం

## ఓ విద్యార్థిని ఆత్మహత్య.. చావుబతుకుల్లో మరో విద్యార్థిని

**వనపర్తి ప్రతినిధి, మే 9 ప్రభాతవార్త:** బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాలు వనపర్తి జిల్లాలో విషాదాన్ని నింపాయి. కొత్తకోట పట్టణానికి చెందిన ఇంటర్ విద్యార్థిని ఫస్ట్ ఇయర్‌లో తక్కువగా వచ్చాయని ఇంట్లోనే ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకోగా మరో విద్యార్థిని ఆసుపత్రిలో చావు బతకుల మధ్య చికిత్స పొందుతున్న సంఘటన వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన ఇంటర్ విద్యార్థిని నవీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతుంది. చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో తల్లి లక్ష్మి కుటుంబాన్ని పోషిస్తూ విద్యార్థిని నవీనను మహబూబ్‌నగర్‌లో ప్రైవేట్ కళాశాలలో చదివిస్తుంది. నవీన ప్రాణాలు తీసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కొత్తకోట పట్టణానికి చెందిన వెంకటేష్ పద్మల కుమార్తె నవ్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. బుధవారం విడుదలైన విడుదలైన ఫలితాల్లో అమ్మాయి నవ్య ఫెయిల్ కావడంతో దోమలకు ఉపయోగించే ఆల్ అవుట్ లిక్విడ్ తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలోఉన్న విద్యార్థిని నవ్యను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి తరలించి కుటుంబ సభ్యులు చికిత్స అందిస్తున్నారు. విద్యార్థులు ఇంటర్‌లో ఫెయిల్ అవడం వల్ల ప్రాణాలు తీసుకోవద్దని పరీక్షలు మళ్లీ రాయవచ్చని జిల్లా ఎస్పీ రక్షిత కెమూర్తి విద్యార్థులకు సూచించారు.

# ఆర్మూర్‌లో మరో విద్యార్థి ఆత్మహత్య

**నిజామాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఇంటర్మీడి యట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోవడం తో మనోవేదనకు గురైన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజామాబాద్ జిల్లా ఆర్మూరులో జరిగింది.ఆర్మూర్‌కు చెందిన ప్రజ్వల్ హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్న ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి పరీక్షలకు హాజరయ్యాడు. మంగళవారం ఇంటర్ ఫలితాలు వెల్లడి కాగా ఉత్తీర్ణత సాధించ లేకపోయాడు. దీనితో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు.కుమారుడి మృతితల్లిదండ్రులకు తీరని వేదనను మిగిల్చింది. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోతే ఆత్మహ త్యలకు పాల్పడటం సరికాదని ఉపాధ్యాయులు, మానసిక నిపుణులు హెచ్చరికలు చేస్తున్నా కొందరు విద్యార్థులు తొందరపాటు చర్యలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

## వారం - వర్జ్యం

10-5-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి భరణి
పంచమి మ.03-15; పూర్వాషాఢ సా.05-48
వర్జ్యం రా.01-17 ల 02-46
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వాహన యోగం.

**కర్కాటకం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**సింహం:** పాప కార్య చింతన మంచిది కాదని తెలుసుకుంటారు.

**కన్య:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**తుల:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. పాత రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**ధనస్సు:** వ్యాపారులకు బాగుంటుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**కుంభం:** కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం కొరవడుతుంది.

**మీనం:** సామాన్య ధన లాభం. దేశ సంచారం చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# యథావిధిగా పంచాయతీ కార్యదర్శుల సమ్మె

## ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చినా పట్టించుకోని వైనం

**హైదరాబాద్ మే 9 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శులకు అల్టిమేటం జారీ చేసింది, మంగళవారం సాయంత్రం 5గంటలలోపు డ్యూటీలో చేరకుంటే వారిని తొలగిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. కానీ ప్రభుత్వం జారీ చేసిన అల్టిమేటాన్ని కార్యదర్శులు పట్టించుకోలేదు. యథావిధంగా సమ్మెను కొనసాగిస్తున్నారు. తగ్గేది లేదంటూ సాయంత్రం అయినప్పటికీ కార్యదర్శులు సమ్మెలోనే ఉన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేయడం నిబంధనలను ఉల్లంఘించడమే అంటే కాదు సబబమే అంటున్నారు. చట్టవిరుద్ధంగా ఏప్రిల్ 28, 2023 నుంచి సమ్మెకు వెళ్లారని, నిబంధనలను అతిక్రమించి సమ్మెకు దిగడం వల్ల జెపిఎస్‌లు తమ ఉద్యోగాలలో కొనసాగే హక్కును కోల్పోయారంటూ ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అయితే మంగళవారం సాయంత్రం 5గంటలలోపు విధుల్లో చేరాలంటూ ఆదేశాలు జారీ చేసినప్పటికీ కార్యదర్శులు మాత్రం ససేమిరా అంటున్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే కాంగ్రెస్, బిజెపి నేతలు మద్దతు పలికారు. తాము అధికారంలోకి వస్తే మీ సమస్యలు తీరుస్తామంటూ హామీలు కురిపించారు. అంతేకాకుండా క్రమబద్ధీకరణ చేయాలంటూ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సైతం లేఖలు రాసారు. ప్రభుత్వం అల్టిమేటం ఎలా జారీ చేస్తుందని ప్రశ్నించారు.

పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని కార్యదర్శులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తాము ఎంతో కష్టపడి పనిచేసినప్పటికీ ప్రభుత్వం తమను గుర్తించడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. క్రమబద్ధీకరణకు సంబంధించి 12 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపిస్తున్నారు. మరోవైపు మరొక సంవత్సరం తరువాతే క్రమబద్ధీకరణ అంటూ ప్రకటిస్తుంది. ఇప్పటికే ఒక సంవత్సరం ప్రొబేషనరీ కాలాన్ని పొడగించారన్నారు.

నూతన పంచాయతీరాజ్ చట్టం గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీ కార్యదర్శులు నియమించింది. 2019 సఏప్రిల్ 12న 9355 మందిని నియమించారు. మొదట మూడు సంవత్సరాల ప్రొబేషనరీ పిరియడ్‌గా టైమ్ విధించారు. ఆ తరువాత మరోక యేడాది పెంచుతున్నట్లు, ఆ తరువాత క్రమబద్ధీకరణ చేస్తామని సిఎం అసెంబ్లీలో ప్రకటించారు. ఈ యేడాది ఆ సమయం కూడా పూర్తికావడంతో తమను క్రమబద్ధీకరణ చేయాలని సమ్మెకు దిగారు.



జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారం అహిర్‌తో సమావేశమైన సిఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్

# జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్‌తో సిఎస్, డిజిపి భేటీ

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల జనగణన, సమస్యలు తదితర అంశాలను పరిశీలించేందుకు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారం అహిర్ హైదరాబాద్ పర్యటనకు విచ్చేశారు. ఆయన వెంట జాతీయ బిసి కమిషన్ సలహాదారు రాజేష్ కుమార్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఛైర్మన్ అహిర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకరోజు పర్యటన నిమిత్తం హైదరాబాద్ వచ్చిన అహిర్‌తో హరిత ప్లాజాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ బలహీనవర్గాల పథకాలను గూర్చి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరించారు. రాష్ట్రం బడుగు, బలహీనవర్గాలకు అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను గూర్చి తెలియచేశారు. అంతేకాకుండా ఓబీసీలకు రిజర్వేషనఢ్లు, రిజర్వేషన్లలో రోస్టర్ అమలును గూర్చి వెల్లడించారు. కాగా రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ఏర్పాటుఉ చేసిన షీ టీమ్స్, పోలీస్ విభాగం చేపట్టిన వివిధ కార్యక్రమాలనఉ గూర్చి డీజీపీ అంజనీకుమార్ తెలియచేశారు. అదేవిధంగా జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారంతో మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సీఎండీ, భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) చీఫ్, హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీల ఛాన్సలర్లు, డీడీ న్యూస్ రీజినల్ హెడ్ తదితరులు భేటీ అయ్యారు.

## జనాభా కంటే సెల్‌ఫోన్లు ఎక్కువ!

### 3.5 కోట్ల జనాభాకు 4 కోట్ల కనెక్షన్‌లు

### దేశంలోనే అత్యధికం: సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అనే టెలికాం సూచిలలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ముందుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షత స్టేట్ బ్రాడ్‌బ్యాండ్ కమిటీ సమావేశంలో టెలికాం రంగంలో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఇంటర్ డిపార్ట్‌మెంట్ సమస్యలపై చర్చించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, ఐటి ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్, ఆర్ అండ్ బి కార్యదర్శి శ్రీనివాసరాజు, పి అండ్ ఆర్ కార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తానియాతో పాటు బిఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు. ఖదాపు 3.5కోట్ల జనాభాకు నాలుగు కోట్లకు పైగా మొబైల్ కనెక్షన్‌లతో టెలిసాంద్రత 107శాతం దేశంలో అత్యధికం అన్నారు. 97.7శాతం గ్రామాలు మొబైల్ కనెక్టివిటితో ఉన్నాయన్నారు. దేశంలో 5 జి ప్రారంభించిన అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటన్నారు. పెండింగ్‌లో ఉన్న రైట్ ఆఫ్ వే దరఖాస్తుల పరిస్థితిని సమావేశంలో సమీక్షించారు. 5 జి సేవలను వేగవంతం చేసేందుకు వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఏ రకమైన తవ్వకాలనైనా ప్రారంభించేందుకు కాల్ బి ఫోర్ యు డిగ్ యాప్ ద్వారా ముందస్తు సమాచారం అందించిన తరువాత తవ్వకాలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని ఇంజనీరింగ్ విభాగాలు ముందుగా యాప్‌ను ఉపయోగించేలా అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వా ప్రధాన కార్యదర్శి కోరారు.

## జార్ఖండ్ నక్సల్స్ కాల్పుల్లో నగరవాసి మృతి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 9, ప్రభాతవార్త :** జార్ఖండ్ రాష్ట్రంలో నక్సలైట్లు నగరానికి చెందిన ఓ వ్యక్తిని కాల్చి చంపారు. హైదరాబాద్ కొత్తపేటలోని విజయపురికాలనీలోని సన్‌షైన్ అపార్ట్మెంట్లో వీ.శరత్‌బాబు(55) నివాసం ఉంటున్నాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో ఒరిస్సాలో జరిగిన ప్రాజెక్టు వర్క్‌లో కూడా ఇతను పనిచేశాడు. కాంట్రాక్టు వర్క్ విషయమై నాలుగు రోజుల క్రితం శరత్‌బాబు ఝార్ఖండ్ వెళ్ళాడు. కాగా మంగళవారం విధి నిర్వహణ నిమిత్తం వాహనంలో వెళ్తుండగా అతన్ని కాల్చి చంపారు. శరత్‌బాబుకు భార్య ఒక కొడుకు ఉన్నారు. మృతదేహాన్ని ప్రత్యేక విమానంలో అర్ధరాత్రి వరకు నివాసానికి తీసుకు వస్తున్నట్లు బంధువులు తెలిపారు. శరత్‌బాబు మృతితో స్థానికంగా విషాద ఛాయలు నెలకొన్నాయి.

# అయిదు, ఆరేళ్లుగా ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

## ● ప్రైవేటు కాలేజీల కంటే గురుకులాల్లోనే ఉత్తీర్ణత శాతం ఎక్కువ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత 5, 6 ఏళ్లుగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఉత్తీర్ణతలో బాలికలే ముందంజలో ఉంటు న్నారు. ఉత్తీర్ణతా శాతంలో సెకండియర్‌తోపాటు మొదటి సంవత్సరం ఫలితా ల్లోనూ బాలికలే ముందుంటున్నారు. సెకండియర్ ఫలితాల్లో బాలుర కంటే బాలిలకల ఉత్తీర్ణత 15.97 శాతం ఎక్కువగా ఉండగా.. మొదటి సంవత్సరంలో 14.02 శాతం ఉత్తీర్ణత ఎక్కువగా సాధించారు. మొదటి సంవత్సరంలో 23 మంది విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు చేయగా.. ఒక్కరి ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు. ఇక ద్వితీయ సంవత్సరంలో 46 మందిపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేయగా.. 11 మంది విద్యార్థుల ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు.

### ఇంటర్ ఫలితాల్లో వివిధ గణాంకాలు

మొదటి సంవత్సరంలో 4,82,675 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 2,97,741 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 61.68 శాతంగా నమోదు. వీరిలో బాలికలు 68.68 శాతం కాగా బాలురు 54.66 శాతంగా ఉన్నారు. ద్వితీయ సంవత్సరంలో 4,65,478 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 2,95,550 మంది పాసయ్యారు. వారిలో బాలికలు 71.57 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 55.60 శాతం పాసయ్యారు.

### గ్రేడుల వారీగా విద్యార్థుల వివరాలు

ఏ గ్రేడ్ సాధించిన వారు మొదటి సంవత్సరంలో 1,75,505 మంది ఉండగా ద్వితీయ సంవత్సరంలో 1,91,698 మంది ఉన్నారు. అలాగే బి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 75,820 మంది కాగా ద్వితీయ సంవత్సరంలో 64,385 మంది ఉన్నారు. సి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 31,659 మంది ఉండగా ద్వితీయ సంవత్సరంలో 21,166 మంది ఉన్నారు. డి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 14,757 మంది ఉంటే ద్వితీయ సంవత్సరంలో 7784 మంది ఉన్నారు. కంపార్ట్‌మెంటల్‌లో 10,517 మంది పాసయ్యారు.

### యాజమాన్యాల వారీగా ఫలితాల వివరాలు..

రాష్ట్రంలో మార్చిలో జరిగిన ఇంటర్‌ఫలితాల్లో ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థుల కంటే ప్రభుత్వ గురుకులాల్లో చదివిన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 54 శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రభుత్వ రెసిడెన్షియల్ కాలేజీల్లో 92 శాతం, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 89 శాతం, బీసీ వెల్ఫేర్ గురుకులాల్లో 87 శాతం, మోడల్ స్కూల్స్ జూనియర్ కాలేజీల్లో 66 శాతం, కేజీబీవీ జూనియర్ కాలేజీల్లో 77 శాతం, గిరిజన గురుకులాల్లో 84 శాతం, మైనారిటీ గురుకులాల్లో 83 శాతం, ప్రైవేటు ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో 46 శాతం, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 63 శాతం ఉత్తీర్ణత సాధించారు.

### గ్రూపుల వారీగా ఉత్తీర్ణత శాతం

మొదటి సంవత్సరం ఫలితాలు

| గ్రూపు | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| ఎంపీసీ | 2,07,752 | 1,57,773 | 75.94 |
| బైపీసీ | 1,00,336 | 64,358 | 64.14 |
| సీఈసీ | 98,600 | 37,449 | 37.98 |
| హెచ్ఈసీ | 11,294 | 3,408 | 30.18 |
| ఎంఈసీ | 14,674 | 8,927 | 60.84 |

### రెండవ సంవత్సరం ఫలితాలు

| గ్రూపు | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| ఎంపీసీ | 1,65,708 | 1,20,515 | 72.73 |
| బైపీసీ | 1,11,275 | 75,040 | 67.44 |
| సీఈసీ | 1,11,765 | 52,807 | 47.25 |
| హెచ్ఈసీ | 10,263 | 4,792 | 46.69 |
| ఎంఈసీ | 19,557 | 11,729 | 59.97 |

### అయిదేళ్లుగా ఇంటర్ ఫలితాల వివరాలు..

ఇంటర్(జనరల్) మొదటి సంవత్సరం ఫలితాలు

| సంవత్సరం | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| 2019 | 4,09,141 | 2,47,973 | 60.60 |
| 2020 | 4,31,358 | 2,63,463 | 61.07 |
| 2021 | 4,09,911 | 4,09,911 | 100 |
| 2022 | 4,14.380 | 2,68,763 | 64.85 |
| 2023 | 4,33,082 | 2,72,208 | 62.85 |

### ఇంటర్(జనరల్) ద్వితీయ సంవత్సరం ఫలితాలు

| సంవత్సరం | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| 2019 | 3,82,529 | 2,48,412 | 64.94 |
| 2020 | 3,74,492 | 2,60,703 | 69.61 |
| 2021 | 4,07,684 | 4,07,684 | 100 |
| 2022 | 3,92,258 | 2,69,431 | 68.68 |
| 2023 | 3,80,920 | 2,56,241 | 67.27 |

# సిఎం ముఖ్యసలహాదారుగా సోమేశ్‌కుమార్ నియామకం



### పదవీకాలం మూడేళ్లు, కేబినెట్ ర్యాంక్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్(రిటైర్డ్)కు కీలక బాధ్యతలు అప్పగించారు. సోమేశ్‌కుమార్‌ను తన ముఖ్య సలహాదారుగా నియమించుకున్నారు. మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్య సలహాదారుకు కేబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సోమేశ్‌కుమార్ మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. గతంలో ఆయన తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయనను హైకోర్టు తీర్పు మేరకు ఏపీకి కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన ఆంధ్రప్రదేశ్‌లో జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. ఇక, ఇటీవలే సోమేశ్‌కుమార్ విఆర్ఎస్ తీసుకున్నారు. దీంతో సిఎం కెసిఆర్ ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించారు. బిహార్‌కు చెందిన ఆయన 1989 బ్యాచ్ ఐఎఎస్ అధికారి... రాష్ట్ర విభజన సమయంలో ఆయనను ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటయించినా... సెంట్రల్ అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబ్యునల్(క్యాట్) ఉత్తర్వుల మేరకు తెలంగాణలోనే కొనసాగారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. అయితే క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ తెలంగాణ హైకోర్టులో సవాల్ చేయడంతో హైకోర్టు ఆయనను తక్షణం ఏపీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. మరో అవకాశం లేకపోవడంతో 2023 ఫిబ్రవరిలో ఆయన ఏపీ జీఏడీలో రిపోర్టు చేశారు. ఆ వెంటనే హైదరాబాద్‌కు వచ్చారు. ఏపీ ప్రభుత్వం కూడా ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. ఒక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, మరో రాష్ట్రంలో అంతకంటే తక్కువ పోస్టులో పని చేయడానికి సోమేశ్ ఇష్టపడలేదు. ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు ఏపీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆమోద ముద్ర వేశారు. వాస్తవానికి సోమేశ్‌కుమార్‌కు 2023 డిసెంబర్ వరకూ సర్వీస్‌లో కొనసాగే అవకాశం ఉంది. కానీ తెలంగాణ ప్రభుత్వంలో మరో పోస్టులో కొనసాగడానికి వీలుగా ఆయన ముందుగా విఆర్ఎస్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటు డీవోపీటీ నిబంధనల ప్రకారం 30 ఏళ్లు సర్వీస్ పూర్తి చేసిన వవారు స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తే... దానిని కేంద్రం ఆమోదించాల్సిన అవసరం లేదు. సదరు అధికారులు ఏ రాష్ట్రానికి కేటాయించిన వారు అయితే ఆ రాష్ట్ర ప్రభుత్వమే విఆర్ఎస్‌ను ఆమోదించవచ్చు. సోమేశ్‌కుమార్ కూడా ఈ నిబంధనలను ఉపయోగించుకుని విఆర్ఎస్‌ను ఆమోదింప చేసుకున్నట్లు ఐఏఎస్ వర్గాల్లో చర్చ జరిగింది. ఇన్ని నెలల తర్వాత సోమేశ్‌కుమార్‌ను మళ్లీ తెలంగాణ ప్రభుత్వమే కీలక పదవి ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి చీఫ్ సెక్రటరీగా పనిచేసిన రాజీవ్‌శర్మ ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారు పదవిలో కొనసాగుతున్నారు. అయినప్పటికీ సోమేశ్‌కుమార్‌కు ముఖ్య సలహాదారు పేరుతో కీలక పనులు అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త:** ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి ఉద్యమించిన తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఉద్యమ కారుల ఫోరం ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి నెల రోజులపాటు జూన్ 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ ఫోరం ప్రతినిధులు, ఉద్యమకారులు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పిస్తారని చెప్పారు. సోమ వారం తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కోసం పలు వాగ్దానాలు చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీతోసహా ఇతర రాజకీయ పార్టీలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారుడికి ప్రతినెల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ పథకాల్లో 20 శాతం కోటా ఉద్యమ కారులకు కేటాయించాలని, ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జంగా సుదర్శన్, రవీందర్, శ్రీనివాస్‌గౌడ్, విష్ణువర్ధన్, నరేందర్‌గౌడ్, కోలా జనార్దన్, జెరుషాలెం మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి ఇచ్చిన వినతిపత్రాన్ని ప్రదర్శిస్తున్న కోలా జనార్దన్, డాక్టర్ చీమా శ్రీనివాస్

# చీకోటి ప్రవీణ్‌కు ఇడి మరోసారి తాఖీదులు

### మరో ఇద్దరికి కూడా నోటీసులు

### 15న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** క్యాసినో నిర్వాహకుడు హైదరాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు మరోసారి తాఖీ దులు జారీ చేశారు. ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని అందులో ఆదేశించారు. థాయ్ లాండ్‌లో ఇటీవల వెలుగుచూసిన గ్యాంబ్లింగ్ వ్యవహారంలో చీకోటి సహా 90 మంది వరకు పట్టుబడడం తెలిసిందే. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా వున్నారు. వీరిలో కొందరు రాజకీయ నేతలు, ఇంకొందరు సర్కారీ విభాగాల అధికారులున్నారు. అక్కడి ఘటనలో వీరంతా అరెస్టు కావడం, బెయిలుపై విడుదల కావడం తెలిసిందే. కాగా ఈడీ అధికారులు చీకోటి ప్రవీణ్‌తో పాటు అతని అనుచరులు సంపత్, మాధవ రెడ్డిలకు కూడా నోటీసులు ఇచ్చారు. థాయ్‌లాండ్ ఘటనలో అక్కడ పట్టుబడ్డ వారంతా ఫెమా నిబంధనలను ఉల్లంఘించి నట్లు ఈడీ గుర్తించిందని సమాచారం. ఈ క్రమంలోనే ఇందులో కొందరిని విచారించేందుకు ఈడీ రెడీ అయినట్లు సమాచారం. వీరి విచారణ వారం పది రోజులకు పైగా సాగే వీలుందని సమాచారం.

# నోటిఫికేషన్ తరువాతనే అడ్మిషన్లు తీసుకోవాలి

- మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ప్రకటనలు ఇవ్వరాదు
- త్వరలో అనుబంధ గుర్తింపు పూర్తి
- మాటామంతిలో మంత్రి సబిత, ఇంటర్ బోర్డు కార్యదర్శి, నవీన్ మిత్తల్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లను నోటిఫికేషన్ కంటే ముందుగానే తీసుకుంటే చర్యలు తప్పవని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ స్పష్టం చేశారు. అలాగే కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కాలేజీలు పత్రికలు, ఛానల్స్‌లో ఇవ్వదలచిన ప్రకటనలకు సంబంధించి ముందుగానే ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. జూనియర్ కాలేజీలు కరపత్రాల ప్రచారానికి సంబంధించి.. అలాగే వాల్ రైటింగ్‌కు సంబంధించి కూడా తప్పనిసరిగా మానిటరింగ్ కమిటీ అనుమతి తీసుకో వాలన్నారు. మంగళవారం ఇంటర్ ఫలితాల అనంతరం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ విలేకరులతో కొద్దిసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ఇష్టానుసారంగా ప్రకటనలు ఇవ్వడానికి లేదని స్పష్టం చేశారు. మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ప్రకటనలు జారీ చేస్తే ప్రకటనలకు ఎంత ఖర్చు చేశారో అంతే మొత్తం ఫైన్ వేస్తామన్నారు. కాలేజీలు ప్రచారం చేసుకునే కరపత్రాలు, వాల్‌రైటింగ్ కోసం కూడా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. కాలేజీలకు సంబంధించిన వివరాలను.. అలాగే విద్యార్థి సాధించిన విజయాలను ప్రచారం చేయాలనుకుంటే.. ఆయా కాలేజీల కోడ్‌లను తప్పనిసరిగా రాయాలన్నారు. అలాగే విద్యార్థి విజయాలను ప్రచారం చేసుకునే క్రమంలో అతని హాల్‌టికెట్ నంబర్ తప్పనిసరిగా రాయాలన్నారు. అలాగే నీట్, జేఈఈ, ఎంసెట్‌లో తప్పకుండా ర్యాంకులు అంటూ ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే.. ఇంటర్ బోర్డున ఇబంధనల మేరకు వారికి తగిన పెనాల్టీతోపాటు ఇతర చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు సంబంధించిన అనుబంధ గుర్తింపు(అఫ్లియేషన్) త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రభుత్వరంగ కాలేజీలకు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన అనుబంధ గుర్తింపును పూర్తి చేసినట్టు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు సంబంధించిన గుర్తింపు ప్రక్రియ 40 శాతం పూర్తి అయిందని.. త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. జూన్ 1 నుంచి ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా క్లాసులను ప్రారంభిస్తామన్నారు. త్వరలోనే ఇంటర్ అడ్మిషన్లకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేస్తామని తెలిపారు. నోటిఫికేషన్‌ను జారీ చేసిన తరువాతనే ఇంటర్ అడ్మిషన్ల ను చేపట్టాలని స్పష్టం చేశారు.

# జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధీకరణ చేయండి

### అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీకే దిక్కులేదా?

### సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధీకరణ చేయాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం బహిరంగ లేఖ రాసారు. మీ ప్రభుత్వంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి బానిసల కంటే హీనంగా మారిందన్నారు. వాళ్లతో గొడ్డు చాకిరి చేయించుకోవడం తప్ప, వారి హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రదర్శిస్తోందన్నారు. న్యాయంగా వారికి దక్కాల్సిన హక్కు అయిన ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, గత 12 రోజుల నుంచి సమ్మె చేస్తున్న మీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదన్నారు. ఎంత సేపు రాజకీయాలే తప్ప జూనియర్ పంచాయతీ కార్యదర్శుల గోసను పట్టించుకునే సోయి లేకుండా పోయిందన్నారు. దేశంలోనే మా పంచాయతీలు ఆదర్శం అందుకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందని గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఆ గొప్పల వెనుక పగలనక, రాత్రనక కుటుంబాలను సైతం పట్టించుకోకుండా పంచాయతీ కార్యదర్శులు పడిన శ్రమ ఉందన్నారు. వారి కష్టంలో రాష్ట్రంలోన గ్రామపంచాయతీలకు 79 అవార్డులు వచ్చాయన్నారు.

నూతన పంచాయతీ రాజ్ చట్టం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం బాండ్ లేబర్ మాదిరిగా మూడేళ్ల ప్రొబేషనరీ పిరియడ్‌తో 2018లో నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. 2019 నప్రిల్ 12న 9355 మందిని పలు రకాల షరతులను విధించి రూ.100రూపాయల బాండ్ పేపర్ మీద సంతకాలు తీసుకుని ఉద్యోగాలు తీసుకున్నారన్నారు. మూడు సంవత్సరాల పిరియడ్ 2022 నప్రిల్ 11న పూర్తయిందన్నారు. అయితే వారిని క్రమబద్ధీకరణ చేయకుండా వారి ప్రొబేషనరీ పిరియడ్‌ను పెంచుతున్నట్లు సిఎం హోదాలో అసెంబ్లీలో ప్రకటన చేశారన్నారు. వారికి క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. నఅయతే ప్రొబేషన్‌ను యేడాది పెంచడ కోసం 2022 జూలై 17న తెలంగాణ రెగ్యులరైజేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్ యాక్టుకు విరుద్ధంగా జిఓనెం.26 ద్వారా జరాఈ చేశారు. పొడగించిన గడువు కూడా ఏప్రిల్ 11తో ముగిసిందన్నారు. గ్రామపంచాయతీలలో 56 రకాల విధులను అప్పగించి, 10 నుంచి 12గంటల పాటు వెట్టిచాకిరి చేయించుకున్నారన్నారు. ఇప్పటికే స్థానిక రాజకీయాల కారణంగా రాష్ట్రంలో 1500 మంది ఉద్యోగాలు వదిలేశారని, 44 మంది మృతి చెందారన్నారు. నోటిఫికేషన్ ప్రకారం మూడు సంవత్సరాల తరువాత గ్రేడ్ 4 ఉద్యోగులుగా గుర్తించాలని, కానీ నాలుగు సంవత్సరాలు కావోస్తున్నా ఆ దిశగా మీ ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా చోద్యం అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకే దిక్కు లేకపోతే రాష్ట్రంలో పాలన ఉన్నట్లా లేనట్లా అంటూ ప్రశ్నించారు. తక్షణమే వారిని క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మహిళా పంచాయతీ కార్యదర్శులకు ఆరునెలల ప్రసూతి సెలవులు, 90 రోజుల చైల్డ్‌కేర్ సెలవులు ఇవ్వాలంటూ లేఖలో పేర్కొన్నారు.

# టాప్ మార్కులతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు

> మొదటి సంవత్సరంలో బైపిసిలో 434 మార్కులు.. ఎంపిసిలో 465 మార్కులు
>
> సెకండియర్‌లో ఎంపిసిలో 991 మార్కులు.. బైపిసిలో 990 మార్కులు సాధించిన విద్యార్థులు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులు టాప్ మార్కులు సాధించి తామేమీ ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల విద్యార్థులకు తక్కువ కాదని నిరూపించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు గానూ ఎంపీసీలో 991 బైపీసీలో 990 మార్కులను సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 465 మార్కులను సాధించగా.. బైపీసీలో 434 మార్కులను సాధించారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించి భుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేటు కాలేజీల్లో చదివే విద్యార్థులతోపాటు.. గురుకులాల్లో చదివే విద్యార్థులకు తామేమీ తీసిపోలేదని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు 99 శాతం మార్కులు సాధించి నిరూపించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ హుజూర్‌నగర్‌కి చెందిన ఎస్‌వి వైష్ణవీ దేవి ఎంపీసీలో 1000కి 991 మార్కులు సాధించింది. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజ్ భైంసాకు చెందిన జవేరియా ఫిర్దోస్ నిబా ఎంపీసీలో 1000 మార్కులకు గానూ 990 మార్కులను సాధించింది. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ న్యూమలక్‌పేట్‌కి చెందిన మీనాక్షి 986 మార్కులను.. ఏఎస్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సంతోషినగర్, ఖమ్మంకు చెందిన తప్పెట రోహిణి బైపీసీలో 1000కి 990 మార్కులను సాధించింది. బైపీసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సొక్కయ్యగుట్ట, బీంగల్‌కు చెందిన నిచ్చమొల్ల సౌమ్య బైపీసీలో 1000కి 989 మార్కులు సాధించింది.

ఒకేషనల్ కోర్సులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గోదావరిఖనికి చెందిన టేకు రజిత 1000కి 989 మార్కులు సాధించింది. సీఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రాజేంద్రనగర్‌కు చెందిన వర్యా మంజుల మంగియా చౌహాన్ 1000కి 973 మార్కులను సాధించాడు. హెచ్ఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గరల్స్ సత్తుపల్లికి చెందిన దాసరి సిరి 1000కి 972 మార్కులను సాధించింది. మొదటి సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ బాయ్స్, పెద్దపల్లికి చెందిన ఉట్ల సాయి అమూల్య 470కి 465 మార్కులు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గరల్స్, ఫలక్‌నూమాకు చెందిన సైమా జమా 470కి 465 మార్కులు సాధించింది. బైపీసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఖమాన్‌పూర్‌కి చెందిన రాడారపు శ్రీనిధి 440కి 434 మార్కులను సాధించింది.

గవర్నమెంట్ జూనియరన కాలేజ్, గూడూరుకి చెందిన ఉప్పునూతల రుచిత 440కి 432 మార్కులు సాధించింది. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ తాండూర్‌కి చెందిన సైదా ఆసిఫియా హాష్మీ బైపీసీలో 440కి 432 మార్కులు సాధించింది. హెచ్ఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, హన్మకొండకి చెందిన కల్లా సందేష్ 500కి 487 మార్కులు సాధించాడు. సీఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, నాంపల్లికి చెందిన సానియా 500కి 481 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరంలో ఒకేషనల్ కోర్సులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, గోదావరిఖనికి చెందిన కన్నూరి రాజలక్ష్మి 500కి 496 మార్కులు సాధించింది

# జూన్ తొలి వారంలో రైతుబంధు విడుదల

### తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** వచ్చే వానాకాలం సాగుకు సంబం ధించి రైతు బంధు నిధులను జూన్ మొదటి వారంలో విడుదల చేయాలని తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి వానాకాలం సీజన్ ప్రారంభం అయ్యాక రైతు బంధు పథకం కింద పెట్టుబడి సాయం నిధులను రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తోంది. ఈసారి వానా కాలం సీజన్ ప్రారంభానికి ముందే జూన్ తొలి వారంలోనే రైతు బంధు పథకం కింద పెట్టుబడి సాయాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేయా లని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలియవచ్చింది.

# ప్రశాంతంగా ముగిసిన ఎఇఇ (అగ్రికల్చరల్, మెకానికల్) పరీక్షలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఆరాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఏఈఈ) పోస్టుల భర్తీ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం కంప్యూటర్ బేస్డ్ విధానంలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) పరీక్షను నిర్వహించింది. పరీక్ష ప్రశాంతంగా జరిగినట్టు కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చు పెట్టడానికి ముందు పడే బాధను బడ్జెట్ అంటారు.

-వాల్

# మేల్కొంటారా?

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిష్యత్ నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ పథకాలమీద పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు జీవనోపాధి, ఉద్యోగాలకల్పన, స్వయం ఉపాధిలాంటి ఎన్నోప్రకటిస్తుంటారు. అందుకోసం లక్షలాది కోట్ల రూపాయలు కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాలు వెచ్చిస్తూనే ఉంటాయి. అయినా ఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకూ నిరుత్సాహం పెరిగిపోతుంది. నిరక్షరాస్యులైన యువకులే కాదు, ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాలు, నగరాల్లో ఉన్న యువజనుల పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. కానీ దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీపోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ కూలీలకు వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. పనిచేసే శక్తిఉంది. ఉన్నంతలో గొద్దోగొప్పో మేధాశక్తిఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. తమకో స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో అర్థాకలితో, అసంతృప్తులతో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశాల బాటపడుతున్నారు. లక్షలాది రూపాయలు ప్రజాధనంతో తాము చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదువుకొని ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదో ఒకరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలు అందించాలని ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఇటీవల కాలంలో రాజకీయపార్టీలు యువతను ఆకర్షించేందుకు అనేక వాగ్దానాలు చేస్తున్నాయి. కానీ ఆ వాగ్దానాలను పరిపూర్ణంగా నెరవేర్చడంలో మాత్రం విఫలమవుతున్నాయి. అందుకే హామీలపై రానురాను యువతలో అంతగా విశ్వాసం కలగడం లేదు. ఏదో ఎన్నికల కోసం, ఓట్ల కోసం ఈ ఆపదమొక్కులు మొక్కుతున్నారనే అభిప్రాయం అధికశాతం యువతలో వ్యక్తమవుతుంది. నిన్న సోమవారం కాంగ్రెస్‌నేత ప్రియాంకగాంధీ ఉపన్యాసం అంతా యువతను ప్రత్యర్థి పార్టీలు మోసగించాయని, తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు అగ్రపీఠం వేస్తామని సభాముఖంగా ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తొలియేడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలతోపాటు నిరుద్యోగులకు నెలకు నాలుగువేల రూపాయలునిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రకటించారు. యేటా జూన్ రెండున అన్నిశాఖల్లోని ఖాళీల వివరాలతో క్యాలెండర్‌ను విడుదల చేసి అదే యేడాది సెప్టెంబరు 17 కల్లా ఉద్యోగాలు భర్తీ చేస్తామని సభాముఖంగా వెల్లడించారు. నిరుద్యోగులకు ఉపాధికి పదిలక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తామని లాంటి ఎన్నో వరాలు కురిపించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే తెలంగాణరాష్ట్రంలో పద్దెనిమిదేళ్లు నిండినప్రతి విద్యార్థినికి ఉచితంగా విద్యుత్ స్కూటర్ అందిస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈ హామీలన్నింటికి వేదిక మీద ఉన్న కాంగ్రెస్ నేతలందరూ బాధ్యతవహిస్తారని ఆమె సభాముఖంగా ప్రకటించారు. ఒకవేళ అధికారం వచ్చిన ఐదేళ్లలోపల పూర్తి చేయలేకపోతే తిరస్కరించాలని కూడా ఆమె ఆ వేదిక నుండే స్పష్టం చేశారు. నిరుద్యోగుల్లో కాంగ్రెస్‌పట్ల నాయకుల పట్ల విశ్వాసం కల్పించేందుకు తన ఉపన్యాసంలో శక్తిమేరకు ప్రయత్నించారు. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువసంఘర్షణ సభకు భారీగానే యువజనం హాజరయ్యారు. జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంక గాంధీ కాంగ్రెస్‌శ్రేణులు ఘనంగానే స్వాగతం పలికారు. రాష్ట్ర కాంగ్రెస్‌నేతలందరికీ ముక్కుతాడు వేసి ఒకచోటుకి లాగడం అసాధ్యకాదనే విషయం అందరికి తెలిసినా, ఒకరిద్దరు ముఖ్య నాయకులు తప్ప సోమవారం ప్రియాంక పర్యటనలో అది సాధ్యమైందనే చెప్పొచ్చు. ఆమె ఢిల్లీలో బయలుదేరారని తెలియగానే నాయకులు కొందరు బేగంపేట్ విమానాశ్రయానికిపోతే, మరికొందరు సరూర్‌నగర్ స్టేడియంకు చేరుకున్నారు. అక్కడ వేసిన వేదిక వద్దకు ఆమె రాగానే దర్శనం కోసం సీనియర్లు సైతం వేదిక కింద,పైనా క్రమశిక్షణగల కార్యకర్తలుగా భక్తివిశ్వాసాలు ప్రదర్శించుకున్నారు. వర్గవిబేధాలు, తోపులాటలు, పోటాపోటీగా హోరెత్తించే నినాదాలన్నీ పక్కకు పెట్టడంతో వాతావరణం హుందాగా కన్పించింది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంత వరకు ఇది మంచిపరిణామమే. అయితే ఇది తాత్కాలికమేననే సందేహాలు లేకపోలేదు. ఏదిఏమైనా ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటనలో మనసులో ఎలా ఉన్నా తామంతా ఐక్యంగా ఉన్నట్లు కొంతసేపు అయినా కంటికి కన్పించారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల్లో కొంతలోకొంతనూతనోత్సాహానికి నాంది పలికిందనే చెప్పొచ్చు. ఇప్పటికైనా కాంగ్రెసు నేతలు మేల్కొంటారా? వర్గాలు, ముఠాలు, కక్షలు కార్పణ్యాలు, వెన్నుపోట్లు, వదలి సమిష్టిగా ఎన్నికల పోరులో పాల్గొంటారా? నిరుద్యోగ యువత ఏమేరకు ఈ హామీలు విశ్వసిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది.

> మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌లా ఉపయోగించాలి.
>
> హెచ్.డబ్ల్యు.బీచర్



> నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలం లేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.
>
> గాంధీజీ



## ప్రజావాక్కు



### కరోనా కోరల పదును తగ్గింది

ప్రపంచ ఆరోగ్యసంస్థ కరోనా ఇకఎమర్జెన్సీ అనారోగ్యం కాదంటూ ప్రకటించడం విశేషం. దాదాపు మూడేళ్లకుపైగా ప్రపంచ స్థాయి అత్యయిక వ్యాధిగా కోరలు చాచి దేశాల్ని వణికించిన కరోనా తన స్థాయిని కోల్పోవడం మానవ విజయం. అయితే కోరలు పదును కోల్పోయినా ముప్పు పూర్తిగా తప్పిపోలేదని గుర్తించడంఅవశ్యకం. కరోనా తన మహమ్మారి హోదాని కోల్పోవకపోవడం గమనార్హం. ధనిక, పేద దేశాల తారతమ్యం లేకుండా లక్షలాది ప్రాణాల్ని తోడేసిన కరోనా కోట్లాది కుటుంబాల్ని రోడ్డున పడేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసింది. అలలు అలలుగా విజృంభించి ఎప్పటికప్పుడు రూపాలు మార్చుకుంటూ ఈ వైరస్ విస్తృతంగా వ్యాపించి ప్రజారోగ్య వ్యవస్థను కుప్పకూల్చింది. అందుకనే గతంలో నేర్చిన పాఠాల్ని దేశాలు, అంటే ప్రభుత్వాలు, ప్రజలు మరువరాదు. ప్రజారోగ్య వ్యవస్థను పటిష్టం చేసి, సన్నద్ధంగానే ఉండాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఎడారి, స్మశానం అని కీర్తించిన పాలకులుఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేద వారికందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాత గారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు. ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా? ఇడుపులపాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగే మూడురాజధానులు అంటున్నవారు విశాఖలో ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా? అసలు కోర్టులోవ్యాజ్యం నడుస్తుండగా భూములు ఎలా పంచుతారు? రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మాండమస్ ఆర్డర్ అమలు చేయకుండా ఈవిధంగా చేయడం చట్ట విరుద్ధం!

-జి.భారతీ, ఏలూరు, ఏలూరుజిల్లా

### డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

బ్యాంకు ఖాతాలోని నగదు పదేళ్లుగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గాపరిగణిస్తారు. బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్ పోర్టల్‌నుప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐతెలిపింది. ఇటు వంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకరించినప్పుడే ఖాతాదారుల పూర్తివివరాలు, నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోక పోవడమేకాకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఖాతాదారులకు లేదా వారి వారసులకు తెలియచేయకపోవడమే.

-డి.జె.మోమన్‌రావు, శ్రీకాకుళం జిల్లా

### జైలుశిక్ష సబబే!

కోర్టు ధిక్కరణ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు జైలుశిక్ష, జరిమానా విధించడం పూర్తిగా సబబే! నిజానికి వారు ఆయా ఉద్యోగాల్లో కొనసాగడానికి అనర్హులు అని చెప్పాలి. సమస్య మూలాల్లోకి వెళ్లితే సామాన్యులకు కోర్టు వరకు రాకుండా న్యాయం చేయాల్సిన అధికారులు కోర్టు తలుపులు తట్టే పరిస్థితి తీసుకువస్తున్నారు. ఆపైన కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించడం, మరలబాధితులు ఆదేశాలు అమలుకోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి. కనీసం కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా అప్పీలుకు వెళ్లడం మరో దుర్మార్గం. ఇలా వేల సంఖ్యలో కోర్టు ధిక్కార కేసులు రాష్ట్ర హైకోర్టులో పరిష్కారంకావలసి ఉంది. కోర్డు ఆదేశాలు అమలుకాక, కోర్టు వరకు రానివి మరిన్ని ఉండి ఉంటాయి? చిన్న చిన్న సమస్యలను కోర్టు వరకు రాకుండా చూడవలసిన పాలకులు, ప్రజాధనాన్ని, కోర్టులసమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రతిపక్ష నేతపై విమర్శలు తగదు

ఆరుగాలం కష్టించి పండించినధాన్యాన్ని కొనే దిక్కులేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రాప్ నమోదు, తేమ, నూక అంటూ రకరకాల ఆంక్షలు పెట్టడంతో రైతులను దళారులు, మిల్లర్లు అడ్డంగా దోచుకున్నారు. ఆపైన అకాల వర్షాలతో కల్లాల్లో ధాన్యం తడిసి మొలకలు వచ్చి రైతులు పూర్తిగా నష్టపోయారు. అయినా ప్రభుత్వ యంత్రాంగం చేష్టలుడిగి చోద్యం చూస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నేత గోదావరి జిల్లాలో రైతుల వద్దకు రావడంతో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇది వాస్తవం. ప్రభుత్వ తీరును అధికారపార్టీ స్థానిక ప్రజాప్రతినిధులే తప్పుపడుతున్నారు. ఇప్పటివరకు కుంటిసాకులు, వక్రభాష్యాలు చెప్పిన మంత్రులు, అధికార యంత్రాంగం యధావిధిగా ప్రతిపక్ష నేతపై ఎదురుదాడికి దిగారు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు?

భారత్‌లో ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి. అయితే ధరలు ఇలా మండిపోవడానికి గత ప్రభుత్వాల తీరే కారణమని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఇంధన దిగుమతుల విషయమై గత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. మరి ఆర్థికపరిస్థితులు, సంపద సృష్టిలో మా వాటాయేది? మరి మనం ఎక్కడున్నాం? మరి సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక విద్యపై అవగాహన అవసరం

**భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి.**

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

భారతదేశం అన్ని రంగాలలో ముందంజ వేస్తున్నప్పటికీ ఆర్థిక సమ్మేళనాన్ని సాధించడంలో కొంతవరకు విఫలమైందని, దీని సాధనకు కీలకమైన ప్రాథమిక ఆర్థిక పరిజ్ఞానం దేశ జనాభాలో ఎక్కువ శాతం మందికి లేకపోవడం, అంతేకాకుండా ఆర్థిక అక్షరాస్యతకు తగినంత ప్రోత్సాహం కల్పించకపోవడం అని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఆర్థిక విద్య అవగాహనాలోపం కారణంగా వ్యక్తులు ఆర్థిక నిర్ణయాలు దృఢంగా తీసుకోలేకపోవడం, వారికి ఆర్థిక సంస్థలపై విశ్వాసం సన్నగిల్లడం, ఆర్థిక చేరికకు ఆటంకం కలిగిస్తున్నాయన్నది పలువురి వాదన. ప్రపంచ సగటు 35శాతంతో పోలిస్తే భారతదేశం ఆర్థిక అక్షరాస్యత రేటు 24 శాతం మాత్రమే ఉంది. యుఎస్, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో వరుసగా 57 శాతం,68 శాతం రెట్లు కలిగి ఉండడం ఆశ్చర్యం. భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి. ఆర్థిక విద్య పిల్లలకు బడ్జెట్, పొదుపు, పెట్టుబడి వంటి ప్రాథమిక ఆర్థిక అక్షరాస్యత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఈ నైపుణ్యాలు వారి డబ్బును మరింత ప్రభావంతంగా నిర్వహించడంలోనూ, భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోనడంలోనూ వారికి సహాయపడతాయి. ప్రభుత్వం ఆర్థిక విద్యాబోధనకు మరింత ప్రాధాన్యమిచ్చి అన్నీ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కొంత ఆర్థిక ఎరిజ్ఞానాన్ని అందించే దిశగా చర్యలు చేపట్టాలి. ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడానికి, ఆర్థిక ఉత్పత్తులు, సేవలపై అవగాహన కల్పించడానికి భారత ప్రభుత్వం నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్‌సిఎఫ్‌ఇ జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తుంది. మహిళలు, గ్రామీణ సంఘాలు, తక్కువ ఆదాయ కుటుంబాలు వంటివారిపై ప్రత్యేక దృష్టిసారించి, వారికి విద్యావనరులు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన పరిశోధనలను తెలియచేయడం, అంతేకాకుండా ఆర్థికమోసాలు, వాటి అవగాహనను పెంచడానికి ఈ మిషన్ తోడ్పడుతుంది. ఎన్‌సిఎఫ్‌ఇ ప్రారంభించిన




కొన్ని కార్యక్రమాలు ముఖ్యంగా నేషనల్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్, ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ఎంచుకోతగ్గవి. పాఠశాలలకు సంబంధించి ప్రామాణికమైన ఆర్థిక అక్షరాస్యత పాఠ్యాంశాల అభివృద్ధి కూడా ఇందులోభాగమే. దేశవ్యాప్తంగా ఆర్థిక విద్యను ప్రోత్సహించడానికి పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఎన్‌జిఒలు వంటి వివిధ వాటాదారులతో కలిసి వారికి సహకరిస్తూ పనిచేస్తుంది. మొత్తం మీద భారతదేశంలోని నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ దేశంలో ఆర్థిక అక్షరాస్యత విద్యను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వ్యక్తులు సంఘాలు వారి ఆర్థిక విషయాల గురించిన సమాచారం అందించి ఎవరికి వారు నిర్ణయాలు తీసుకునేలా శక్తివంతం చేయడంలోనూ సహాయపడుతుంది. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతోసహా ప్రైవేట్ రంగ కంపెనీలు ప్రజలకు బడ్జెట్, పొదుపు,పెట్టుబడి, క్రెడిట్ నిర్వహణలను గురించిన అవగాహన కల్పించడానికి వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, ఆన్‌లైన్ కోర్సులను నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగింది. డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, క్రిప్టోకరెన్సీ పెరుగుదలతో పాఠశాల విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యత మరింత పెరిగింది. ఆర్థిక నిర్వహణలు తమకు తామే బలవంతంగా చేసుకునేలా కొవిడ్ మహమ్మారి ఆర్థిక అక్షరాస్యత పాఠాలను నేర్పింది. భారతదేశంలోని ఆర్‌బిఐ, సెబి, ఐఆర్‌డిఎఐ, పిఎఫ్‌ఆర్‌డిఎ వంటి నియంత్రణ సంస్థలు చిన్న వ్యాపారాలలో ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచడానికి ప్రాధాన్యతనిస్తాయి. ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారాలు, భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటివి కాబట్టి ఆర్థిక అక్షరాస్యత కలిగిన చిన్న వ్యాపార యజమానులు ఫైనాన్సింగ్, పెట్టుబడి పెట్టడం, నగదు ప్రవాహాన్ని నిర్వహించడం వంటి లావాదేవీలకు సంబంధించిన నిర్ణయాలు వారే తీసుకోవచ్చు. ఇది మెరుగైన ఆర్థిక ఫలితాలకు దారితీస్తుంది. అదనంగా, ఇది వివిధ ఆర్థిక ఉత్పత్తులు, సేవల నష్టాలను ప్రయోజనాలను అర్థం చేసుకోవడంలో వ్యక్తులకు సహాయపడుతుంది. ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమైనవి అయినప్పటికీ, భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను మరింత మెరుగుపరచడానికి దీర్ఘకాలిక ప్రయత్నం చాలా అవసరం. ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను పెంచడం వల్ల పేదరికాన్ని తగ్గించవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన ఆర్థిక వృద్ధిని పెంచవచ్చు. ఏదేమైనప్పటికీ ఈ లక్ష్యాన్ని సాధించడానికి యువకులు తమ ఆర్థిక నిర్వహణ గురించి అవగాహన చేసుకోవడానికి చొరవ తీసుకోవడం, ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయపడే సమాచార ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం అవసరం. ఆర్థిక విద్యను విద్యావ్యవస్థలో చేర్చడం, భారతదేశంలోని పెద్దలకు అందుబాటులో ఉంచడం చాలా కీలకం. ఒక విధంగా చెప్పాలంటే ఆర్థిక అక్షరాస్యత మొత్తం ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా మరింత సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుంది. ఆర్థిక అక్షరాస్యత అనేది ప్రభుత్వం, ప్రైవేట్‌రంగం, పౌర సమాజం, విద్యాసంస్థలతోసహా బహుళ వాటాదారులతో కూడిన సహకార ప్రయత్నంగా ఉండాలి. ఆర్థిక విద్య సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ●

# మణిపూర్ రావణకాష్ఠం చల్లారేనా?

డా.యం.సురేష్‌బాబు

రిజర్వు, రక్షిత అడవులు, చిత్తడి నేలలకు సంబంధించి మణిపూర్‌లోని బిజెపి ప్రభుత్వం చేసిన సర్వేపై ఆదివాసీ గిరిజనులు తీవ్ర అభ్యంతరాలు చెబుతున్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం చర్చిలను కూల్చివేస్తోందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదే సమయంలో మణిపూర్ జనాభాలో కీలకంగా ఉన్న మైతీలకు ఎస్టీ హోదాపై కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. దీంతో ఎనిమిది జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారి ఎక్కడికక్కడ హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. బుధవారం చురచంద్పుర్ జిల్లా టోర్బంగ్ ప్రాంతంలో గిరిజన విద్యార్థుల సంఘం ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ భారీ ర్యాలీ చేపట్టింది. ఇంపాల్ లోయలో అధిక సంఖ్యలో ఉండే మైతీ సామాజిక వర్గం తమను ఎస్టీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తోంది. దీనిని వ్యతిరేకిస్తూ ఎటిఎస్యూఎం నిరసన ప్రదర్శన చేపట్టింది. ఈ ఆందోళనకు వేలాది మంది గిరిజనులు హాజరయ్యారు. ఈ ర్యాలీలో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఘర్షణలు చెలరేగి తీవ్రరూపం దాల్చాయి. వీటిని అదుపు చేసేందుకు పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించారు. మణిపూర్ జనాభాలో 53 శాతం ఉన్న ప్రధానంగా మణిపూర్ లోయలో నివసించే మైతీ కమ్యూనిటీని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ అశాంతిని నెలకొల్పింది. కానీ అది కారణం మాత్రమే. అంతర్లీనంగా ఉన్న కోపం, చాలా కాలం పాటు తెగల మధ్య వైరుధ్యాలు అన్నీ కలిసి మణిపూర్‌లో రావణకాష్టానికి దారితీసింది. మండిపడటానికి ఇతర కారణాలున్నాయి. ఇవి రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో రిజర్వ్ చేయబడిన రక్షిత అడవులపై ప్రభుత్వం నిర్బంధానికి మాత్రమే కాకుండా కుకీల హింసకు గురవుతున్న భావనతో కూడా ముడిపడి ఉంది. మయన్మార్‌లోని సరిహద్దుకు ఆవల ఉన్న ఒకే జాతికి చెందిన అనేక మంది చిన్‌లు, హింస నుండి పారిపోతూ భారతదేశంలోకి ప్రవేశించారు. అక్రమ వలసదారులు అని పిలవబడే వారిపై ప్రభుత్వం కఠినమైన వైఖరి అవలంభించడం కుకీలకు కోపం తెప్పించింది. వారి బంధువులు, మణిపూర్‌లోని కొండల్లోని రిజర్వ్‌డ్ రక్షిత అడవీ ప్రాంతాలను గిరిజన సంఘాలు ఆక్రమించడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి ముఖ్యమంత్రి కఠినమైన వైఖరి వివిధ కారణాల వల్ల ఈ ఘటనలు జరుగుతున్నాయి. కొండల్లోని అనేక ఎకరాల భూములు గసగసాల సాగుకు ఉపయోగించబడుతున్నాయి. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగేయుద్ధంలో భాగంగా అటవీ ప్రాంతాలపై దాని అణచివేతను ప్రభుత్వం చూస్తుంది. అయితే కుకి ప్రజలందరికీ వ్యతిరేకంగా డ్రగ్‌లార్డ్స్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని కూడా తప్పుబట్టింది. రెండవది మణిపూర్‌లో భూమిపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. గిరిజన గ్రామాల్లో జనాభా పెరగడంతో వారు తమ చారిత్రక, పూర్వీకుల హక్కుగాభావించే చుట్టుపక్కల అటవీ ప్రాంతాలకు వ్యాపిస్తున్నారు. దీన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో లోయలలో నివసించే



మెయిటీలు, కొండ ప్రాంతాల్లో స్థిరపడటానికి లేదా భూమిని కొనుగోలు చేయడానికి అనుమతించనందున కోపంతో ఉన్నారు. గిరిజన ప్రజలు లోయలో భూమిని కొనుగోలు చేయవచ్చు. కొత్తగ్రామాలను ఎలా గుర్తించాలనే దానిపై ప్రభుత్వానికి అసలు విధానం లేదు. అలాగే మణిపూర్‌లో పారదర్శకమైన అటవీ విధానం లేదు. దీంతో సొంత పార్టీలోనే దుమారం రేగింది. మణిపూర్‌లో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణల్లో మృతుల సంఖ్యపై అధికారులు తొలిసారిగా ప్రకటన చేశారు. ఈ హింసలో 54 మంది మృతిచెందినట్టు తెలిపారు. అయితే అనధికారిక వర్గాల ప్రకారం ఈ సంఖ్య 100కిపైగా ఉంటుందని తెలుస్తోంది. ఘర్షణలో దాదాపు 200 మందికిపైగా గాయపడినట్టు పేర్కొంటున్నాయి. కాగా చురచందాపూర్ జిల్లా మోర్గే ఆస్పత్రిలో 16, తూర్పు ఇంఫాల్ జిల్లా జవహర్‌లాల్‌నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 15 మృతదేహాలున్నాయి. ఆర్మీ, అసోం రైఫిల్స్ పహారా మధ్య ఇంఫాల్ లోయలో జనజీవనం సాధారణ స్థితికి చేరుకుంటోంది. శనివారం మార్కెట్లు, దుకాణాలు తెరచుకున్నాయి. భారీ స్థాయిలో రంగంలోకి దిగిన కేంద్ర బలగాలు ప్రధాన రహదారులు, కీలక ప్రాంతాల్లో మోహరించాయి. ఇంఫాల్ లోయలోని తిరుగుబాటుదారులు శిబిరాల్లో చేరితే మైతీ గిరిజన వర్గాల మధ్య పూర్తిస్థాయి సాయుధ పోరాటంగా సంక్షోభం తీవ్రరూపం దాల్చుతుందనే భయాల మధ్య సైన్యం, అసోం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్‌లను కొనసాగించడంతో శనివారం కొంత సాధారణ స్థితి తిరిగి వచ్చింది. ఇదే సమయంలో భారత్, మయన్మార్ సరిహద్దుల్లో అస్థిర పరిస్థితి నెలకొంది. మణిపూర్‌లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ఇది హానికరం అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. బుధవారం నుంచి ఉద్రిక్తంగా మారిన మణిపూర్‌లో 10వేల మంది సైన్యం పారామిలిటరీ బలగాలతో పహారా కాస్తున్నారు. ఇప్పటివరకు 13వేల మందిని శిబిరాలకు తరలించినట్లు రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. మరోవైపు ప్రజలు శాంతిని పాటించాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. జాతుల మధ్య చర్చలు జరగాలనిఆయన పిలుపునిచ్చారు. చాలా మంది చనిపోయారు. ఆస్తులకు భారీ నష్టం కలిగింది. మైతీలైనా, కుకీలైనా అందరూ ఒక రాష్ట్రానికి చెందిన వారు. శాంతి నెలకొంటేనే సమాజం ముందుకు సాగుతుంది. ఇదే సమయంలో శుక్రవారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఐదుగురు మిలిటెంట్లు హతమయ్యారని, ఇద్దరు జవాన్లు గాయపడ్డారని అధికారులు తెలిపారు. తమను షెడ్యూల్డ్ తెగలో చేర్చాలన్న మైతీల డిమాండుకు అనుకూలంగా నాలుగు వారాల్లో కేంద్రానికి సిఫార్సు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. మైతీల డిమాండును మైనారిటీలైన కుకీ, నాగా గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హైకోర్టు ఆదేశాల అనంతరం గిరిజన సంఘాలు నిర్వహించిన ర్యాలీలో ఘర్షణ చెలరేగింది. రెండు వర్గాలు దాడులు, ప్రతిదాడులు చేసుకోవడంతో రాష్ట్రం అట్టుడికిపోయింది. మరోవైపు, మణిపూర్‌లో చిక్కుకున్న తమ పౌరులను తరలించేందుకు విమానాలు నడపాలంటూ తాము చేసిన విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించిందని మిజోరం అధికారి ఒకరు తెలిపారు. దీనిపై కేంద్రం ఇంకా స్పందించలేదు. ●

# మీడియా స్వేచ్ఛలో జోక్యం వద్దు!



మేకిరి దామోదర్

భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పౌరులు అనుభవిస్తున్న స్వేచ్ఛక్రమంగా దిగజారిపోతుంది. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛలో అంతర్భాగమైన మీడియా స్వేచ్ఛకు స్వయం ప్రతిపత్తి కల్పించడం జరిగింది. తద్వారా మీడియా స్వతంత్రంగా వ్యవహరిస్తూ వాస్తవాలు చెప్పే హక్కు కలిగి ఉంది. దీన్ని అడ్డుకుంటే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం ఏర్పడనుంది. అందుకే ప్రజాస్వామ్యానికి మీడియా స్వేచ్ఛను నాలుగో స్తంభం (ఫోర్త్ ఎస్టేట్)గా పేర్కొంటారు. ఈ మీడియా స్వేచ్ఛ యాజమాన్యాలకు ఇచ్చింది కాదు. ప్రభుత్వాల, వ్యవస్థీకృత వర్గాల నుండి ఆంక్షలు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా, సరైన రీతిలో సంపూర్ణంగా వార్తలను సేకరించడం, ప్రచురించడంలో నిజాయితీగా వ్యవహరించాలి. మీడియా పత్రిక స్వేచ్ఛ అటే? దేశ పౌర, రాజకీయ, మత స్వాతంత్ర్య, స్వేచ్ఛ పరిరక్షణ కల్పవృక్షం. ఈ ప్రజా కల్పవృక్షాన్ని ప్రశ్నించడానికి న్యాయస్థానాలకు, చట్టసభలకు కూడా వీలుండదు. ఎంతో విశిష్టతను, స్వతంత్రతను కల్పించారు రాజ్యాంగ నిర్మాతలు. ప్రజలకు వాస్తవాలు తెలిపే హక్కు మీడియాకు ఉంది. కఠిన వాస్తవాలను ప్రజల ముందు ఉంచితేనే వారు సరైన ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసుకుంటారు. అలా మీడియా ఎన్నో సంస్కరణలకు, సామాజిక, రాజకీయ మార్పులకు దోహదపడింది, పడుతుంది. ఈ మధ్య మళయాల వార్త ఛానల్ మీడియా వన్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని తొలగిస్తూ, ప్రజాస్వామ్య మనుగడకు మీడియా స్వతంత్ర ముఖ్యమని సుప్రీం భావించి తీర్పును వెలువరించింది. విమర్శిస్తే ప్రభుత్వ వ్యతిరేకత అంటే ఎలా అన్ని ప్రశ్నించింది. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన మీడియా స్వేచ్ఛలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం భావ్యంకాదు. ప్రపంచంలో భారతదేశ స్థానం మీడియా స్వేచ్ఛలో దిగజారిపోతుంది. ప్రభుత్వాన్ని విమర్శించే మీడియా సంస్థలు, స్వతంత్ర మీడియా సంస్థలను సంపాదకీయ వర్గాన్ని, జర్నలిస్టుల మీద ఉగ్రవాదం, రాజద్రోహం లాంటికఠిన శిక్షలకింద తప్పుడు కేసులను బనాయించడమే కాకుండా దాడులు, హత్యలు జరుగుతున్నాయనిహ్యూమన్ రైట్స్ వాచ్ పేర్కొంది. అలాగే ఈ మధ్య అధ్యయనం చేసిన పారిస్‌కు చెందిన స్వతంత్ర ఎన్‌జీఓ రిపోర్ట్ విథౌట్ బోర్డర్స్ రిపోర్టర్స్ సాన్స్‌రపాంటియర్స్ అనే సంస్థ రాజకీయ, ఆర్థిక, లెజిస్లేటివ్, సామాజిక భద్రత లాంటి ప్రధాన అంశాలు, మీడియా స్వేచ్ఛ సూచీల మీద 'ప్రపంచ పత్రిక దినోత్సవం మే-3'న నివేదికను విడుదల చేసింది. ఆ మేరకు 21వ ఎడిషన్ వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో ప్రపంచంలోని 180దేశాల్లో భారత్ 2023 సంవత్సరంలో 161 స్థానంతో బలహీన ర్యాంకులో ఉంది. మనకన్న చిన్న దేశాల కన్నా దిగజారిపోవడంతో ఇది ప్రజాస్వామ్యవాదులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇలా గతంలో 2009 సంవత్సరంలో 105వ ర్యాంకులో ఉండేది. 2019 నాటికి దాని పరిస్థితి 140వ ర్యాంకుకు దిగజారిపోయింది. ఆ తరువాత 2020-21 నాటికి భారత ర్యాంకు 142కు, 2022 నాటికి 150వ స్థానానికి పడిపో యింది. తాజాగా 2023కి వచ్చేసరికి ఇంతకన్నా 11స్థానాలు దిగజారి 161వ స్థానానికి కుదేలయింది. మన పొరుగుదేశాలు భూటాన్, నేపాల్ అఫ్ఘానిస్థాన్, మయన్మార్ కన్నా తక్కువ స్థానా ల్లో ఉండడం గమనార్హం. నాడు బ్రిటిష్ పాలనలో పాశ్చాత్య మీడియా వలస దోపిడీని సమర్థించడం జరిగింది. వారి దోపిడీకి ఆకృత్యాలకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత జాతిప్రయో జనాలను కాపాడుకోవడం కోసం భారతీయ మీడియా ఏర్పడింది. పత్రికా రంగంలో నాడు ఎలాంటి సౌకర్యాలు, స్వేచ్ఛలేని నిర్బంధ కాలంలో స్వాతంత్రోద్యమ ఆకాంక్షను, ఉద్యమ భావజాల వ్యాప్తికై భారత జాతిని చైతన్యపరుచుటకు సొంత ఆస్తులు అమ్ముకొని అష్టకష్టాలు పడి పత్రికలను నడిపినారు. ఆనాడు మన మీడియా స్వాతంత్రోద్యమానికి వెన్నుదన్నుగా నిలిచింది. దేశ స్వాతంత్ర్యానికి నిస్వార్థంగా మీడియా పని చేసింది. ఆ తదనంతరం గత మూడు దశాబ్దాల నుండి ప్రపంచీకరణలో భాగంగా పెట్టుబడిదారీ విధానాలు పాలనలోకి మనదేశంలో ప్రవేశించడంతో ప్రజాప్రయో జనాలు కాపాడాల్సిన మీడియా కార్పొరేట్ ప్రయోజనాలకు వత్తాసు పలుకుతుంది. అయినా నేటికీ పత్రిక విలువల కోసం నిబద్ధతతో వ్యవహరిస్తూ, పాలకుల నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పత్రికా సంస్థలు చాలానే ఉన్నాయి. ప్రజల కోసం రాజ్యాంగం ప్రసాదించిన మీడియా స్వేచ్ఛను కాపాడుతుంది. వారి ఆకాంక్షలకు, ఆశయాలకు కట్టుబడి రాస్తున్నాయి. వినిపిస్తున్నాయి. మీడియా స్వేచ్ఛను అడ్డుపెట్టుకొని కార్పొరేట్ మీడియా చేసే అసత్యప్రచారాలు ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా కీర్తించబడుతున్నవేళ రాజ్యాంగబద్ధంగా ప్రజాపాలన సాగించాల్సిన చట్టసభలు పదవీ ప్రమాణాలకు కట్టుబడి మీడియా స్వేచ్ఛలో తలదూర్చకుండా సంక్షేమ, శ్రేయోరాజ్యంగా పాలన అందించాలి. లేదంటే నాటి బ్రిటిష్ పాలకులను నేటి ప్రజాపాలకులు మించిపోతున్నారనే అపకీర్తిని మోయాల్సి వస్తుంది. మనదేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికై పరితపించిన ఆనాటి ఉద్యమ నాయకుల భారత జాతి ఆకాంక్షలైన సమభావన, భావప్రకటనా స్వేచ్ఛ, పౌర స్వేచ్ఛలను పరిరక్షించాలి. పౌర సమాజం ఆకాంక్షల్ని పాలకుల ఆకృత్యాన్ని చెప్పని చూపని మీడియా ఉన్నా ఒకటే లేకున్నా ఒక్కటే అన్ని ప్రజాస్వామ్యవాదులు భావిస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా సరే భావ ప్రకటనా స్వేచ్ఛను, మీడియా స్వేచ్ఛను హరించడానికి, విమర్శలను తొక్కిపట్టడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. వాస్తవంగా నిర్మాణాత్మక విమర్శలు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటివి. చాలా అవసరం. ప్రజల భావవ్యక్తీకరణ హక్కును పరిరక్షించడం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు ఉండాల్సిన అతి ముఖ్యమైన లక్షణం. మన రాజ్యాంగం పౌరులకు ఆ భరోసా నిస్తుంది. అందుకే మీడియా స్వేచ్ఛ దిగజారడం వలన పౌర సమాజం గతి ఏమవుతుంది? కావున పాలకులు వెంటనే నిర్బంధం, ఒత్తిడి లేని ప్రజాజీవనానికి పాటుపడుతూ మీడియా స్వేచ్ఛ పరిరక్షణలో ప్రపంచంలోనే అగ్రభాగాన నిలవాలి. ●

# మధ్యప్రదేశ్ బాటలో యోగి సర్కార్
## ది కేరళ స్టోరీకి పూర్తిగా పన్ను మినహాయింపు

**లక్నో, మే 9:** ట్రైలర్ విడుదలైనప్పటి నుంచే ది కేరళ స్టోరీ సినిమా వివాదలో చిక్కుకుంది. ఈ సినిమాపై పలు రాష్ట్రాలు తీవ్ర నిరసనలు వ్యక్తమవుతుండగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మద్దతు లభిస్తోంది. తాజాగా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ సినిమాకు పన్ను మినహాయింపు నిస్తున్నట్లు ప్రకటించింది. ది కేరళ స్టోరి సినిమాపై ఉత్తరప్రదేశ్‌లో పన్ను రహితం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ట్వీట్‌చేశారు. యోగి ఆదిత్యనాథ్ సహా ఆయన క్యాబినెట్ మంత్రుల కోసం సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. ఇప్పటికే ఈ వివాదాస్పద చిత్రానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం పన్ను మినహాయింపు ఇచ్చింది. దీంతో పన్ను రహితంగా ప్రకటించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఈ చిత్రానికి పన్ను రహితంగా ప్రకటించే అవకాశం ఉంది. ఆ రాష్ట్ర సిఎం ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ప్రకటన చేస్తారని తెలుస్తోంది. డెహ్రాడూన్‌లోని పివిఆర్ మల్టీప్లెక్స్ ఆయన సినిమాను చూసే అవకాశం ఉంది. ఆయనతో పాటు క్యాబినెట్ మంత్రి గణేష్ జోషి కూడా పాల్గొననున్నారు. మరోవైపు, సినిమా విడుదలను ఆపేయాలని పలువురు కేరళ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా స్టే విధించేందుకు నిరాకరించింది. ట్రైలర్‌లో ఏ ఒక్క వర్గానికి అభ్యంతరకరమైన అంశాలు లేవని పేర్కొంది. సినిమా ప్రదర్శనకు వ్యతిరేకంగా కేరళ రాష్ట్రంలోని వివిధ యువజన సంఘాలు ప్రదర్శనలు నిర్వహించాయి. తమిళనాడులోని మల్టీప్లెక్స్ థియేటర్లు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని పేర్కొంటూ మే 7 నుంచి కేరళ స్టోరీ ప్రదర్శనను నిలిపివేశాయి. బెంగాల్ ప్రభుత్వం కూడా ఈ సినిమాను నిషేధించింది.

# హైకోర్టు ఆవరణలోనే మాజీ ప్రధాని ఇమ్రాన్ అరెస్టు

**ఇస్లామాబాద్, మే 9:** పాకిస్థాన్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను మంగళవారం ఇస్లామాబాద్‌హైకోర్టు ఆవరణలోనే అరెస్టుచేసారు. గత ఏడాది ఆయన పదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత డజ్లకొద్దీకేసులు ఆయనపై పెండింగ్‌లోఉన్నాయి. 70 ఏళ్ల మాజీ ప్రధానమంత్రిని కోర్టు ఆవరణలోనే పోలీసులు, మిలిటరీ అదుపులోకి తీసుకున్నారు. పారామిలిటరీ సిబ్బంది భారీ స్థాయిలో కోర్టు ఆవరణలోకి వచ్చారు. పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ తమ అధినేతను అరెస్టుచేయడంపై తీవ్రనిరసన వ్యక్తంచేసింది. అంతేకాకుండా కోర్టు ఆవరణలోకి పోలీసులు ప్రవేశించడాన్ని తప్పుపట్టింది. గదికి ఉన్న అద్దాలను పగులగొట్టారని, ఇమ్రాన్ బయోమెట్రిక్ డేటా తీసుకునే గదిని కూడా ధ్వంసంచేసారని ఆరోపించారు. గదినుంచి ఇమ్రాన్‌ను బయటికి లాక్కొని వచ్చి అరెస్టుచేసి ప్రత్యేకవాహనంలో తరలించారు. అయితేప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్‌ను మాత్రం ఖాదిర్‌ట్రస్ట్ కేసులో అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. కోట్లాదిరూపాయల విలువైన భూమిని బహ్రియా పట్టణంలో అల్‌ఖాదిర్‌ట్రస్టుకు కేటాయించారని, ఈ ట్రస్టు పిటిఐ చైర్మన్ ఇమ్రాన్‌ఖాన్ ఆయన భార్యకు చెందినదని ఇస్లామాబాద్‌పోలీసులు ఉర్దూలో ట్వీట్‌చేసారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణల ఆధారంగానే ఆయన్ను అరెస్టుచేసామని పోలీసులు వెల్లడించారు. కోర్టు ఆవరణపరిసరాల్లో సెక్షన్ 144ను విధించారు. పిటిఐ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ప్రదర్శనలుచేసినా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దేశ అంతర్గత వ్యవహారాలమంత్రి సనాముల్లా ఇమ్రాన్‌ఖాన్ కోర్టు ఎదుట హాజరయ్యేందుకు విఫలం అయ్యారని, అనేకసార్లు నోటీసులు జారీచేసినా ఆయన హాజరుకాలేదని అందువల్లనే పాక్‌నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో ఆధ్వర్యంలో అరెస్టుచేసారని, దేశ ఖజానాకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినందువల్లనే ఆయన్ను అరెస్టుచేసినట్లు తెలిపారు. ఆయన అరెస్టుపరంగా ఎలాంటి హింస జరగలేదన్నారు. కోర్టును వీడే క్రమంలో ఇమ్రాన్‌ఖాన్ విడియోను కూడా విడుదలచేసారు. గతంలో ఐఎస్ఐకి చెందిన ఒక సీనియర్ అధికారిపై ఇమ్రాన్ నిరాధారమైన ఆరోపణలుచేయడాన్ని ఆదేశ ఆర్మీ తీవ్రంగా ఖండించింది. ఐఎస్ఐ అధికారి మేజర్‌జనరల్ ఫైసల్ నసీర్‌కు తనపై జరిగిన హత్యాప్రయత్నాల్లో ప్రమేయం ఉందని ఆరోపించారు. వజీరాబాద్‌లో తనపై హత్యాయత్నం సంఘటనలో ఆయనప్రమేయం ఉందని ఇమ్రాన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఐఎస్ఐ చీఫ్ తనను రెండుపర్యాయాలు హత్యచేసేందుకుకుట్రచేసారని ఆ ర్యాలీలో ఇమ్రాన్ ఆరోపించారు. అర్షద్‌షరీఫ్ హత్యకేసులో ఆయన ప్రమేయం ఉందని, తన పార్టీ సెనేటర్ ఆజమ్ స్వాతిని నగ్నంగా చేసి క్రూరంగా హింసించారని పిటిఐ చీఫ్ ఆరోపించారు. ఈనెల ఏడోతేదీ లాహోర్‌లో జరిగిన ర్యాలీలోనే ఇమ్రాన్ తన వాహనంపైనుంచి ర్యాలీలో ఆర్మీ చీఫ్, ఐఎస్ఐ చీఫ్, షరీఫ్‌ప్రభుత్వంపైనా తీవ్రస్థాయి విమర్శలుచేసారు. సెక్యూరిటీ ఏజెన్సీలనుంచే తనకు ప్రాణహాని ఉన్నదన్న భయంతో టివి యాంకర్ అర్షద్‌షరీఫ్ కెన్యాకు పారిపోయినా గత ఏడాది అక్టోబరులో కెన్యాలోనే హత్యకు గురయ్యాడని ఐఎస్ఐ చీఫ్‌ప్రమేయం ఉందని ఆరోపించారు. ఇటీవలికాలంలోనే ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కూడా అనేకపర్యాయాలు అరెస్టునుంచి తప్పించుకున్నారు. లాహోర్‌లోని జమన్‌పార్క్ నివాసంపై పోలీసుల దాడినుంచి కూడా తృటిలో తప్పించుకున్నారు. పాకిస్తాన్ మిలిటరీ రేంజర్స్ ఇమ్రాన్‌ను చుట్టుముట్టి సాయుధ వాహనంలో ఎక్కించుకుని తరలించుకుని పోతున్న విడియోలు సోషల్‌మీడియాలో హల్‌చల్‌చేసాయి. తమ అధినేతను క్రూరంగా లాక్కొని వెళ్లారని, తీవ్ర గాయాలయ్యాయని ఆరోపించారు. అరెస్టు అయిన 15 నిమిషాలకే ఇస్లామాబాద్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఆమర్ ఫరూక్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి, అదనపు అటార్నిజనరల్, పోలీస్ చీఫ్‌లు 15 నిమిషాల్లోపు తనముందు హాజరుకావాలని ఆదేశించినట్లు పాకిస్థాన్ డాన్‌పత్రిక వెల్లడించింది. కోర్టుకు హాజరయి ఇమ్రాన్‌ను ఎందుకు అరెస్టుచేసారో వివరణ ఇవ్వాలని, ఏకేసులో ఇమ్రాన్‌ను అరెస్టుచేసారన్నది తెలియాలని జస్టిస్‌ఫరూఖ్ ఆదేశించినట్లు పత్రిక ఉటంకించింది. ఇస్లామాబాద్ హైకోర్టు ఆవరణ మొత్తం పాకిస్థాన్ రేంజర్స్ ఆక్రమించుకున్నట్లుగా ఉందని న్యాయవాదులను హింసించారని, ఇమ్రాన్ ఖాన్ కారునుసైతం చుట్టుముట్టారని పిటిఐ నేత ఫవద్‌చౌదరి ఆరోపించారు. ఇమ్రాన్‌ఖాన్ న్యాయవాదిగా చెపుతున్న ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచారని, కోర్టు ఆవరణలోనే గాయపరిచినట్లు పిటిఐ ఆరోపించింది. దేశప్రజాసామ్యవ్యవస్థలో ఇదొక దుర్దినమని పిటిఐ వ్యాఖ్యానించింది.



# మీ ప్రేమాభిమానాలు నాకు దేవుని ఆశీస్సులు
### కర్ణాటక ఓటర్లకు ప్రధాని
## మోడీ బహిరంగ లేఖ



**న్యూఢిల్లీ, మే 9:** అసెంబ్లీఎన్నికల పోలింగ్‌కు ముందురోజు ప్రధాని మోడీ కర్ణాటక ప్రజలకు బహిరంగ లేఖ రాసారు. ఆదేవుడే తనకు ఆశీస్సులు అందచేసినట్లు కర్ణాటకప్రజలంతా ఎంతో ప్రేమాభిమానాలుచూపించారని ఆజాదీకా అమృత్‌కాల్‌సమయంలో మన భారత దేశాన్ని అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. కర్ణాటక ప్రజలకు అభివృద్ధిపట్ల పూర్తిస్థాయిలో అవగాహన ఉందని పేర్కొన్నారు పార్టీ అంకితభావంతో కర్ణాటక అభివృద్ధికి పనిచేస్తుందని, ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. కొవిడ్‌మహమ్మారి సమయంలోకూడా కర్ణాటకకు 90వేల కోట్ల వార్షిక పెట్టుబడులు వచ్చాయని, బిజెపి ప్రభుత్వంలో మాత్రమే ఇది సాధ్యం అయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 30 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చాయన్నారు. పెట్టుబడులపరంగా కర్ణాటకను నంబర్‌వన్ స్థాయికి తీర్చిదిద్దుతామని, పెట్టుబడులు, పారిశ్రామికరంగం, సృజనాత్మక ఐటిరంగంలోను ప్రథమ స్థానానికి తెస్తామన్నారు. అలాగే విద్యారగంగం, ఉపాధిరంగం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలనుప్రోత్సహించడంలోకూడా కర్ణాటక ముందడుగు వస్తుందని ఆయన అన్నారు. మంత్తం 5.2 కోట్లమంది ఓటర్లలో కర్ణాటకలో ఈసారి 9.17 లక్షలమంది మొదటిసారి ఓటుహక్కువినియోగించుకుంటున్నారు. గ్రామీణ,పట్టణ మౌలికవనరులపరంగా సమస్యలనుప్రస్తావిస్తూ రవాణరంగం, ఉపాధి రంగాలు వృద్ధిచెందానల్నఆరు. బిజెపి ప్రభుత్వం నిరంతరం భావితరం మౌలికవనరులను కల్పించేందుకు ఎంతోకృషిచేస్తుందన్నారు. రవాణారంగాన్ని ఆధునీకరిస్తుందన్నారు. గ్రామీణ,పట్టణప్రాంతాల్లోకూడా ప్రజల జీవనశైలిని మార్చేదిశగాకృషిచేస్తామని చెప్పారు. మహిళలు,యువతకు ఉపాధి అవకాశాలు మరింతపెరుగుతాయన్నారు. కర్ణాటకలో ప్రతి పౌరుని కలలు తనవిగానే భావిస్తానని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపి 224 మంది అభ్యర్థులను పోటీకి దించింది. కాంగ్రెస్ 223 మందిని పోటీకి దించితే జెడిఎస్ 207 మందిని పోటీలో ఉంచింది. మొత్తం అన్ని నియోజకవర్గాలకు పదవ తేదీ పోలింగ్ జరుగుతుంది. 13వ తేదీ ఓట్లలెక్కింపుతో ఫలితాలను వెల్లడిస్తారు.

### కర్ణాటకలో ఎన్నికల ఎఫెక్ట్
## ఒకేసారి 5,500 బస్సులు మాయం




**బెంగళూరు(మంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 10వ తేదీన జరగనుంది. మే 13వ తేదీన ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్‌కు ఎన్నికల అధికారులు, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇన్ని రోజులు కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న 5,500 బస్సులు మాయం అయ్యాయి. బెంగళూరు నగరంతో పాటు కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. ప్రతి నియోజక వర్గంలో పలు ప్రాంతాల్లో పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు విధులు నిర్వహించడానికి అన్ని ఏర్పాటు చేశారు. ఒక ప్రాంతంలో ఉన్న అధికారలు, పోలీసులను మరో ప్రాంతంలో విధులు నిర్వహించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇవిఎం యంత్రాలు, ఎన్నికల అధికారులు, పోలీసులు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి పిలుచుకుని వెళ్లి వారిని మళ్లీ స్ట్రాంగ్ రూమ్‌లకు పిలుచుకుని రావడానికి ఎన్నికల అధికారులు కెఎస్ఆర్‌టిసి, బిఎంటిసి బస్కుసలు వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రతి రోజు రోడ్ల మీద వివిధ ప్రాంతాల్లోని ప్రయాణికులను తరలిస్తున్న 5,500 బస్సులు ఎన్నికల విధుల కోసం పంపించడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కోసం కెఎస్ఆర్‌టిసి బస్సులు 3,700, బెంగళూరు సిటీలో నిత్యం సంచరిచంప 1,868 బస్సులు ఎన్నిక విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది, పోలీసులను తరలించడానికి తీసుకున్నారు. కర్ణాటకలో రెండు రోజుల పాటు కెఎస్ఆర్‌టిసికి చెందిన 46శాతం బస్సులు, బెంగళూరులోని 28శాతం బిఎంటిసి బస్సులను రెండు రోజులు ఎన్నికల విధుల కోసం తీసుకోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## పార్టీ ఎలా నడపాలో మాకు తెలుసు: పవార్ కౌంటర్

**పుణె, మే 9:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి వారసుడిని తయారు చేయడంలో శరద్ పవార్ విఫలమయ్యారంటూ ఉద్ధవ్ వర్గానికి చెందిన శివసేన చేసిన విమర్శలకు పవార్ తనదైన శైలిలో బదులిచ్చారు. అలాంటి వ్యాఖ్యలను తాము పట్టించుకోబోమంటూనే పార్టీని ఎలా నడపలో తమకు తెలుసని వ్యాఖ్యానించారు. ఈమేర విలేకరులతో ఆయన మంగళవారం మాట్లా డారు. ఎన్సీపీలో ఇటీవలి చోటు చేసుకున్న పరిణామాలపై శివసేన (ఉద్ధవ్ వర్గం) అధికారిక పత్రిక సామ్నాలో సోమవారం ఓ సంపాదకీయం వెలువడింది. పార్టీ వారసుడి ఎంపికలో ఆయన విఫలమయ్యారని పేర్కొంది. పవార్ రాజీనామా తర్వాత ఏర్పాటైన జంబో కమిటీలో బిజెపితో కలిసి వెళ్లాలనుకునే నాయ కులూ సభ్యులుగా ఉన్నారని తెలిపింది. అయితే ఎన్సీపి శ్రేణుల నుంచి ఒత్తిడి కారణంగా ఆ కమిటీ పవార్‌కే మళ్లీ బాధ్యత అప్పగించాలని నిర్ణయించిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో సామ్నా సంపాదకీయంపై పవార్‌ను విలేకరులు ప్రశ్నించగా ఆయన స్పందించారు. పార్టీ నాయకత్వం గురించి ఎవరో ఏదో రాస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రాయడం వారి హక్కు విస్మరించడం మా పని. మేమేం



చేస్తున్నామనే విషయంలో మేం సంతృప్తిగా ఉన్నాం. పార్టీని ఎలా నడపాలో, నాయ కత్వాన్ని ఎలా రూపొందించాలో మాకు తెలు సు. ఎవరో చెప్పే వాటిని పట్టించుకోం అని పవార్ వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల మధ్య అన్ని విషయాల్లో 100శాతం పొంతన ఎప్పుడూ ఉండదని, కొన్ని విషయాల్లో భిన్నాభిప్రాయాలు ఉంటాయని అవేవీ మహావికాస్ అఘాడిపై ప్రభావం చూపవని పేర్కొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1327, మృతులు 11
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,72,800

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1327 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,72,800కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,18,351మంది కోలుకోగా 22,742మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,707చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా,80,17,530మంది వరకు కోలుకున్నారు.1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,01,014కి చేరింది.





## రాహుల్‌గాంధీకి ఢిల్లీ యూనివర్సిటీ నోటీసులు!

**న్యూఢిల్లీ, మే 9:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి ఢిల్లీయూనివర్సిటీ నోటీసులు పంపించింది. అనుమతులు లేకుండా భవిష్యత్తులో వర్సిటీ క్యాంపస్‌లోకి ప్రవేశించవద్దని నోటీసు పంపించినట్లు సీనియర్ అధికారులు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు యూనివర్సిటీ హాస్టల్‌లో కొందరు విద్యార్థులను కలుసుకోవడంపై వర్సిటీ తీవ్రంగాపరిగణించింది. మంగళ,బుధవారాల్లో ఈనోటీసులను పంపించనున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వికాస్ గుప్తా వెల్లడించారు. ఈతరహా పర్యటనలవల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, సరైన ప్రోటోకాల్‌ను కూడా పాటించాలని, విద్యార్థులతో ముఖాముఃః నిర్వహించేందుకు వర్సిటీ అధికారిక ప్రోటోకాల్‌ను పాటించాలని సూచించింది. గత శుక్రవారమే రాహుల్ వర్సిటీలోని పోస్టుగ్రాడ్యుయేట్ మెన్స్ హాస్టల్‌ను సందర్శించి కొందరు విద్యార్థులతో ముఖాముఃః నిర్వహించి వారితోనే భోజనంచేసారు. రాహుల్‌పర్యటన అనధికారికమని ఇలాంటి పర్యటనలను సహించబోమని మేం నోటీసు జారీచేస్తామని రిజిస్ట్రార్ వెల్లడించారు. అయితే కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐ రిజిస్ట్రార్‌చర్యలను తీవ్రంగా ఆక్షేపించింది. ప్రభుత్వ ఒత్తిడితోనే వర్సిటీ అధికారులు ఈచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమపై ఎలాంటి వత్తిడి లేదని, క్రమశిక్షణలోభాగంగా మాత్రమే వ్యవహరిస్తామని రిజిస్ట్రార్ స్పష్టంచేసారు. రాహుల్ పర్యటన జరిగిన వెంటనే వర్సిటీ యాజమాన్యం నోటీసుబోర్డులో ఎలాంటి అక్రమ అనుమతి లేనిప్రవేశాలను ఉపేక్షించబోమని ఇలాంటివాటివల్ల విద్యార్థుల భద్రతతోపాటు వచ్చిన నాయకుని భద్రతకుసైతం ముప్పు వాటిల్లుతుందని అన్నారు.

## 'కీలక మలుపు వద్ద ప్రపంచం'
### విక్టరీ డే సందర్భంగా పుతిన్ వ్యాఖ్యలు

**మాస్కో, మే 9:** రష్యాకు వ్యతిరేకంగా పశ్చిమ దేశాలు యుద్ధాన్ని ప్రారంభించాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రపంచం కీలక మలుపు వద్ద ఉందని అన్నారు. మంగళవారం విక్టరీ డే సందర్భంగా మాస్కోలోని రెడ్‌స్క్వేర్ వద్ద జరిగిన పరేడ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా యేటా విక్టరీ డే' మే 9న రష్యా ఘనంగా నిర్వహిస్తుంది. 'ప్రస్తుతం ఈ ప్రపంచం ఒక కీలక మలుపు వద్ద ఉంది. మన మాతృభూమికి వ్యతిరేకంగా ఒక అసలైన యుద్ధాన్ని ప్రారంభించారు' అని పుతిన్ తీవ్ర ఆరోపణలుచేశారు. ఈ యుద్ధంలో రష్యా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మనం అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని తరిమికొట్టాం. డాన్‌బాస్ ప్రాంత ప్రజలకు రక్షణగా కల్పిస్తాం. అలాగే ఉక్రెయిన్‌లో సైనిక చర్యలో భాగమై నందుకు గర్వంగా ఉంది అని అన్నారు. అంతేకాకుండా హుర్రే అంటూ పరేడ్‌లో పాల్గొన్న సైనికులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా భారీ స్థాయి సైనిక కవాతు నిర్వహించారు. గత యేడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం జరుగుతోంది. రోజుల్లో ముగుస్తుందనుకున్న ఈ యుద్ధానికి యేడాది దాటింది. దీంతో ఇరువైపులా ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తున్నాయి. అయినా దీనికి ముగింపు మాత్రం కనిపించడం లేదు. ఈ సమయంలోనే ఇటీవల రష్య అధ్యక్షుడి నివాస, కార్యాలయ భవనాలున్న క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడియత్నం జరిగింది. వాటిని గుర్తించిన పుతిన్ సేన ముందుగానే ఆ డ్రోన్లను పేల్చివేసింది. ఇది ఇరువైపులా తీవ్ర వ్యాఖ్యలకు దారితీసింది. క్రెమ్లిన్ ఘటనవెనుక అమెరికా హస్తం ఉందని రష్యా ఆరోపించింది. మరోపక్కో విక్టరీ డే ముందు ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసింది.



## ప్రపంచ దేశాల్లో 68.79 కోట్లకు పెరిగిన బాధితులు
## 68.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 9:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. మంగళవారం నాటికి మొత్తం 68.79 కోట్లమందికి కరోనాసోకి 68.71 లక్షలమంది చనిపోయారు. మరో 38,977 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.03 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6333 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6267 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగామరో 25.60 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.69 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,612 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13,.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## గుజరాత్‌లో ఇప్పటికీ తెలియని 2124 మంది మహిళల ఆచూకీ


**అహ్మదాబాద్, మే 9:** గుజరాత్‌లో మొత్తం 41,621 మంది మహిళల ఆచూకీ తెలియడంలేదన్న సంచలన వార్తలతో గుజరాత్‌పోలీసుల్లోకలకలం బయలుదేరింది. ఒక అంగ్లపత్రిక వెలువరించిన కథనంపై ప్రభుత్వానికి మద్దతుగా పోలీస్‌శాఖ రక్షణగా నిలుస్తూ ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకి గుర్తించామని, వారు తిరిగి వచ్చినట్లు ప్రకటించింది. అయితే 2124 మంది మహిళల ఆచూకీ ఇప్పటికీ మిస్టరీగానే ఉందని, పోలీసులు వారి ఆచూకీని గుర్తించలేనిపరిస్థితి నెలకొందని వెల్లడించింది. రాష్ట్రప్రభుత్వం ఇప్పటికీ 2021, మరియు 2022 సంవత్సరాల మహిళల మిస్సింగ్ డేటాను ప్రకటించలేదు. 2016 నుంచి 2020 మధ్యకాలంలో మొత్తం 41,621 మంది మహిళలు అదృశ్యం అయ్యారని, వారిలో ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకిని గుర్తించామని పోలీసులు ప్రకటించారు. వారందరినీ కూడా వారి కుటుంబాలతో కలిపామన్నారు. కుటుంబ కలహాలు, లేవదీసుకుపోవడం, పరీక్షల్లో ఫెయిల్ కావడం వంటి అంశాలతోనే ఎక్కువమంది మహిళల ఆచూకీ లభించడంలేదన్నారు. జాతీయ క్రైమ్‌రికార్డుల బ్యూరో డేటాప్రకారం 2016లో 7105మంది, 2017లో 7712 అలాగే 2018లో 9246, 2019సంవత్సరంలో 9268 మంది మహిళలు అదృశ్యం అయినట్లు ప్రకటించింది.

## కెనడా, చైనా మధ్య దౌత్యయుద్ధం
## టొరంటో రాజకీయాల్లో బీజింగ్ జోక్యం !

**బీజింగ్, మే 9:** చైనా, కెనడా మధ్య సంబంధాలు నానాటికీ దిగజారుతున్నాయి. ఇరు దేశాలు దౌత్యయుద్ధానికి దిగుతున్నాయి. తమ దేశానికి చెందిన ఎంపిపై నిఘా పెట్టారనే ఆరోపణలతో చైనా దౌత్యవేత్తను కెనడా బహిష్కరించగా, డ్రాగన్ అందుకు ప్రతీకారం తీర్చుకుంది. షాంఘైలోపని చేస్తున్న కెనడా దౌత్యవేత్తను చైనా బహిష్కరించింది. ఝావోవెయ్ బహిష్కరణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చైనా విదేశాంగ శాఖ ప్రకటించింది. టోరంటో చర్యకు ప్రతిగా షాంఘైలోని కెనడా కాన్సులేట్ జనరల్‌లో రాయబారిగా పని చేస్తున్న జెన్నీఫర్ లిన్ లాలోండేను బహిష్కరించింది. మే 13లోగా తమ దేశాన్ని విడిచి వెళ్లాలని జెన్నీఫర్‌ను చైనా ప్రభుత్వం ఆదేశించింది. చైనా, కెనడా మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంతగా దిగజారుతున్నాయి. కెనడాలో చైనా ప్రాబల్యం పెరుగుతుండటం పట్ల ఆందోళనలు తలెత్తుతున్నాయి. కెనడాలో 2019,2021ల్లో జరిగిన ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు చైనా ప్రయత్నించిందనే ఆరోపణల పట్ల జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. లాలోండేను బహిష్కరిస్తామని బీజింగ్ ప్రకటించిన కొద్ది గంటలకే విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి కెనడా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కెనడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తమ దేశం దృఢంగా, బలవంతంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించారు. కెనడా మీడియా, కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు సమాచారాన్ని రూపొందించారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన చట్టసభ సభ్యుడు మైకెల్ చోంగ్‌తో పాటు చైనాలోని ఆయన బంధువులను చైనా దౌత్యవేత్త లక్ష్యంగా చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారని కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ గుర్తించింది. దీనిపై స్పందించాలని కెనడా ప్రభుత్వంపై ప్రజల నుంచి ఒత్తిడి తీవ్రమైంది. దీంతో ఝావోను కెనడా తమదేశం నుంచి బహిష్కరించింది. ఉయ్ఘర్ ముస్లింల పట్ల చైనా వ్యవహరిస్తోన్న తీరును ఖండిస్తూ చోంగ్ కెనడా పార్లమెంట్‌లో ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఆయన్ను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమ అంతర్గత వ్యవహారాల్లో ఏ విధంగాను విదేశీ జోక్యాన్ని సహించబోమని కెనడా విదేశాంగ మంత్రి మెలనీ జోలే వ్యాఖ్యానించారు. దౌత్యవేత్తలు ఎవరైనా ఇలాంటి ప్రవర్తనను కనబరిస్తే వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. కాగా కెనడాలో రాజకీయ జోక్యం ఆరోపణలు చైనా మరోసారి ఖండించింది. చైనా, కెనడా సంబంధాలు గత కొన్నేళ్లుగా క్షీణిస్తున్నాయి. 2018లో చైనాకు చెందిన మహిళా వ్యాపారవేత్త మెంగ్ వాంఝౌను కెనడా అరెస్ట్ చేయగా అందుకు ప్రతిగా చైనా ఇద్దరు కెనడీయులను అదుపులోకి తీసుకుంది. మాజీ దౌత్యవేత్త కోవ్రిగ్, వ్యాపారవేత్త అయిన మైఖెల్ స్పావోర్‌ను చైనా తిరిగి వెళ్లడానికి 2021లో అనుమతిచ్చింది. కెనడాలో భారీ సంఖ్యలో చైనా సంతతి ప్రజలు నివసిస్తున్నారు. వీరి సాయంతో తమ రాజకీయాల్లో చైనా జోక్యం చేసుకుంటోందని ఆరోపణలు తలెత్తుతున్నాయి. చైనా జోక్యం పెరుగుతుండటం కెనడా ప్రభుత్వానికి, ప్రధాని జస్టిస్ ట్రూడోకు సంకటంగా మారింది.

## ఒక్క మామిడి పండు ధర రూ.1900 - జపాన్‌లో ప్రకృతి సాగుతో కొత్త మామిడి

**టోక్యో, మే 9:** మామిడి ఉత్పత్తిలో జపాన్‌రైతు కొత్తచరిత్ర సృష్టించాడు. మైనస్ 8 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే వాతావరణంలో మామిడిని పండించి అందరి దృష్టి తనవైపు తిప్పుకోగలిగాడు. హక్కైడో ద్వీపంలోనితోకచి ప్రాంతానికి చెందిన హిరోయుకి నకగావా అనేరైతు 2011నుంచి మామిడిసాగుచేస్తున్నారు. గడ్డకట్టే చలి వాతావరణంలో గ్రీన్‌హౌస్ లోపల 36 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండేలా ఏర్పాట్లుచేసి మామిడితోటలు పెంచాడు. అక్కడ పండిన ఒక్కొక్క పండును ప్రస్తుతం 230 డాలర్లకు విక్రయిస్తున్నాడు. అంటే భారత కరెన్సీలో 19వేల రూపాయలు అన్నమాట. సుస్థిర వ్యవసాయంలో ఆతడుచేసిన ప్రయోగం ఒక్కరోజున ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడిని ఉత్పత్తిచేస్తుందని భావించలేదు. ఒక పెట్రోలియం కంపెనీని నడిపిన నకగావా తాను వ్యవసాయం చేస్తానంటే ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. హక్కైడోలో నేను ప్రకృతిసహజమైన ఉత్పత్తులనే సృష్టించాలని నిర్ణయించినట్లు చెప్పాడు. మియాజాకి దక్షి ప్రిఫెక్చర్‌కు చెందిన మరొక మామిడిరైతు మార్గదర్శకత్వంలో శీతాకాలంలో మామిడి పండించడంకూడా సాధ్యమేనని నిరూపించాడు. నోరావర్క్స్ జపాన్ పేరుతో స్టార్టప్ వ్యవసాయ క్షేత్రాన్ని స్థాపించి తన మామడిబ్రాండ్‌నుహకుగిన్ నో తైయోగా అంటే మంచుసూర్యడు బ్రాండ్‌గా మార్చి పండించాడు. నకగావా సాగురహస్యం మంచు వేడినీటి బుగ్గలు రెండు సహజవనరులను మాత్రమే వినియోగించాడు. శీతాకాలంలో మంచును నిల్వచేసి వేసవిలో తన గ్రీన్‌హౌస్‌లను చల్లబరిచేందుకు ఉపయోగిస్తున్నాడు. దీనివలన లపండ్లు ఆలశ్యంగా పక్కావనికి వస్తాయి. గ్రీన్‌హౌస్‌ను వేడిచేయడానికి సహజమైన వేడినీటి బుగ్గలు ఉపయోగిస్తాడు. సీజన్‌లో సుమారు ఐదువేల మామిడి పండ్లనుపండిస్తున్నట్లు తెలిపాడు. 2014లో ఇసేటాన్ డిపార్టుమెంటల్‌స్టోర్‌లో తన మామిడిపండును ప్రదర్శనకు ఉంచితే 400 డాలర్లకు అమ్ముడుపోయిందని, ఒక్క మామిడిపండుకు కళ్లుచెదిరే ధర పతాక శీర్షికలకు ఎక్కి అందరి



దృష్టిని ఆకర్షించింది. ఇపుడు నకగావా క్లయింట్లలో మామిడిపువ్వులకేకులలో పండ్లను ఉపయోగించే ఆసియాస్ బెస్ట్ ఫిమేల్‌చెఫ్ నాట్సుకో షోజి వంటి రెస్టారెంట్‌లు కూడా ఉన్నాయి. విదేశాల్లోకూడా వందలాదికస్టమర్లు ఉన్నారు. హాంకాంగ్‌లోని సిటీసూపర్ వంటి అత్యాధునిక రిటైలర్లకు తన మామిడి పండ్లను ఆయన సరఫరాచేస్తున్నాడు. శీతాకాలంలో వ్యవసాయం వల్ల ఆయన ఊహించని విధంగాప్రనయోజనాలు పొందుతున్నట్లు తెలిపాడు. మామిడి టీకోసం ఒక ప్రముఖ కంపెనీ లుపిసియా తనను సంప్రదించిందని నకగవా చెప్పాడు. శీతాకాలంలో టోకాచిని పండ్ల ఉత్పత్తికేంద్రంగా మార్చేందుకు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందించడానికి అదేపద్ధతిని ఉపయోగించి ఇతర ఉష్ణమండల ఉత్పత్తులనెంచాలని లక్ష్యంగాపెట్టుకున్నాడు. వెచ్చని వాతావరణంలో వృద్ధిచెందడానికిప్రసిద్ధిచెందిన పండ్లను సాగుచేయాలని నిర్ణయించాడు.

# విశ్వనగరంగా ముందుకు దూసుకెళ్తోన్న హైదరాబాద్

## రూ. 985కోట్ల ఖర్చుతో స్ట్రాటజిక్ నాలా అభివృద్ధి కార్యక్రమం
## అత్యాధునిక వసతులున్న వైకుంఠధామాన్ని ప్రారంభించిన ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్
## అద్భుతమంటూ అధికారులకు ప్రశంసలు



**హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా మరింత అభివృద్ధి చెందుతున్నదని, ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్‌తో భాగ్యనగర అభివృద్ధి మరింతగా కొనసాగుతోందని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారాకరామారావు అన్నారు. మంగళ వారం కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్ పరిధిలోని ధనియాల గుట్టలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామం (శ్మశాన వాటిక)ను మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. సుందరంగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన వైకుంఠధామంలోని ప్రతి ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. హైదరాబాద్ నగరంలో నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ప్రతి యేటా వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగాలంటే ఫ్లైఓవర్లు, మెట్రో సౌకర్యాలు, తాగునీటితోపాటు చక్కటి వాతావరణాన్ని అందించే శ్మశాన వాటికలు సైతం అవసరం అని అన్నారు. గతంలో జూబ్లీహిల్స్‌లో మహాప్రస్థానం ఉండేదని, నేడు హైదరాబాద్ నగరంలోని అన్ని నియోజకవర్గాల్లో వైకుంఠధామాల నిర్మా ణాన్ని ప్రారంభించి పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా ఎల్బీనగర్‌లో హిందూ, క్రిస్టియన్, ముస్లిం మతాల కోసం ఒకేచోట ఏర్పాటు చేసామని మంత్రి కెటిఆర్ చెప్పారు.

హైదరాబాద్ నగరంలో వరదముంపు ముప్పు తట్టుకునేలా నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి అన్నారు. అదే విధంగా ఆగస్టు 15నాటికి హైదరాబాద్ నగరంలో మురుగును పూర్తిగా శుద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం 3800కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని మంత్రి ప్రకటించారు. మౌలికవసతుల కల్పనలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని ఆయన అన్నారు.

అలాగే ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ ఈ మధ్యకాలంలో హైదరాబాద్ నగరం సందర్శించి న్యూయార్క్‌లా ఉందని అభిప్రాయం వ్యక్తం చేసారని, అలాగే అమెరికాలో నివసిస్తున్న సినీనటి లయ ఈ మధ్య కాలంలో హైదరాబాద్ నగరాన్ని సందర్శించి లాస్‌ఏంజెల్స్‌లా మారిందన్న కితాబు ఇచ్చారని మంత్రి వెల్లడించారు. పల్లె, పట్టణ ప్రగతిలో తెలంగాణా ప్రభుత్వానికి అవార్డులు గెల్చుకుం టున్నదని, ఇది తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. మంచి నాయకులు, మంచి ప్రభుత్వాన్ని ప్రజలు కాపాడుకోవాలని, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి కోసం అహర్నిశలు తపిస్తుంటాడని, అలాంటి నాయకుడికి ప్రజలు అండగా ఉండి కాపాడు కోవాలని పిలుపు నిచ్చారు.

త్వరలోనే డబుల్‌బెడ్ ఇళ్లను పంపిణీ చేయనున్నామన్నారు. ప్రజావాణాను మరింతగా మెరుగు పరుస్తున్నా మన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఈ స్థాయిలో నిలబెట్టిన ఈ ప్రభు త్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి కెటిఆర్ కోరారు. కార్యక్రమంలో మంత్రి తలసాని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముఠాగోపాల్, ఎమ్మెల్సీలు నవీన్‌రావు, శంభిపూర్ రాజు, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి, కూకట్‌పల్లి నియోజక వర్గంలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తదితరులు

# భూములను దోపిడీ చేస్తున్న కెసిఆర్ సర్కార్‌ను గద్దె దింపుతాం

### పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (సరూర్‌నగర్), మే 9, ప్రభాతవార్త:** గత కాంగ్రెస్ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూములను దోపిడీ చేస్తున్న బిఆర్ఎస్ ప్రభు త్వాన్ని గద్దె దింపుతామని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్యాయానికి గురవుతున్న ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోల్పోయిన భూములను, ఇంటి స్థలాలను ప్రజలకు తిరిగి పంపిణీ చేస్తామని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పీపుల్స్ మార్చ్ పేరిట భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర మహేశ్వరం నియోజకవర్గానికి చేరుకుంది. 54వ రోజు పాదయాత్ర మంగళవారం నియోజకవర్గంలోని జిల్లెలగూడ నుండి ప్రారంభమై మీర్‌పేట్, అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్, నాదర్‌గుల్‌ల మీదుగా సాగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూముల వివరాలను నియోజకవర్గాల వారీగా లెక్కలు తీస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ చుట్టూ సుమారు 25 లక్షల కోట్ల విలువ చేసే ప్రజల భూములను కెసిఆర్ ప్రభుత్వం బలవంతంగా లాక్కున్నదనీ ఇది అతిపెద్ద కుట్ర అని ఆయన అభివర్ణించారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫార్మాసిటీ కోసం రైతులకు చెందిన 500 ఎకరాల భూమిని బలవంతంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుందనీ మరో 400 ఎకరాలు బఫర్ జోన్‌లో పెట్టి ప్రజలకు అన్యాయం చేసిందని భట్టి ఆరోపించారు. ప్రభుత్వం బలవంతంగా గుంజుకున్న భూముల్లో బాధితులతోనే దున్నిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన అతివేగం

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 9 ప్రభాతవార్త :** అతి వేగంతో బైక్‌పై వెళుతూ డివైడర్ ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భూత్పూర్‌కు చెందిన ఆనంద్ (26) తన వ్యక్తిగత పని నిమిత్తం మహబూబ్‌నగర్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అమిస్తాపూర్ వద్ద ఉన్న తన సోదరి నాగమణి (26), మేనత్త వెంకటమ్మ అలియాస్ లక్ష్మమ్మ (60)లు భూత్పూర్‌కు బబయలుదేరారు. భూత్పూర్ మున్సిపల్ హైసూనకల్ వద్ద తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా యూటర్న్ ఉండగా బైక్ అతివేగంగా రావడంతో అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొట్టాడు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆనంద్ తల డివైడర్‌ను ఢీకొట్టడంతో నుజునుజ్జుగా మారింది. ఘటనా స్థలానికి సిఐ రజితారెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డిలు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సిఐ రజితారెడ్డి మాట్లాడుతూ అతివేగం వల్లేప్రమాదం జరిగిందని బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం కూడా ఇందుకు కారణమని పేర్కొన్నారు. వాహనదారులు నిదానంగా ప్రయాణించాలని సూచించారు.

# ఆయన నోటికి అడ్డూ.. అదుపు లేదు!

### పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగిన మంత్రి తలసాని

**హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం నూత నంగా నిర్మించి ప్రారంభించిన సచివాలయంపై విపక్షాలు బిఆర్ఎస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. మంగళవారం బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ధనియాలగుట్టలో రూ 8కోట్ల 54లక్షలతో అత్యా ధునికంగా నిర్మించిన వైకుంఠధామాన్ని మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి తలసాని మాట్లాడుతూ తీవ్రపదజాలంతో ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. సెక్రటేరియట్ అనేది ఈ రాష్ట్ర పౌరులందరికీ సంబంధించిన విషయం.. ఈ రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, అందించాలంటే సచివాలయమే కేంద్ర స్థానం. పాత సెక్రటేరియట్ స్థానంలో నూతన భవనాన్ని నిర్మిస్తామంటే ఆరోజు (విపక్షాలు) ఎన్ని గొడవలు చేసారో అందరికీ తెలుసు. కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ రోజు వీరంతా సచివాలయంలోకి మేం కూడా వస్తాం అంటారు. అని నిప్పులు చెరిగారు. ఇది అద్భుతమైన సెక్రటేరియట్ అని, చూస్తే అమెరికాలోని వైట్‌హౌస్ చూడాలి. లేకపోతే తెలంగాణలో మన సచివాలయాన్ని చూడాలి అని తలసాని అభివర్ణించారు. రాజ్యాం గాన్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని, సచివాలయానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో తలసాని టీపీసీసీ చీఫ్ రేవంత్‌పై ఘాటైన పదజాలంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. నిన్న ఆమె(ప్రియాంక గాంధీ) వచ్చింది. ఆమె ఒక డిక్లరేషన్ ఇచ్చింది. ఆ పొట్టివాడు డిక్లరేషన్ గురించి మాట్లాడుతాడు. ఆయన నోటికి అడ్డు అదుపు లేదు. ఎమ్మెల్యే, మంత్రి లేదు. అందరి గురించి అవాకులు, చవా కులు మాట్లాడుతాడు అంటూ రేవంత్‌రెడ్డి గురించి పరుషంగా మాట్లా డుతూ తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించారు. ఇంకొకరు మతాల మధ్య చిచ్చుపెట్టేలా ప్రవర్తిస్తున్నారు. వీరు మాకు బొట్టు పెట్టుకోవడం నేర్పు తారా? వారు సొంతంగా ఏమైనా ఆలయాలు నిర్మించారా? మతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపు కోవాలని చూడటం దారుణమైన చర్య అన్నారు. చేసిన అభివృద్ధి ఏమి లేనపుడే ఇలా రెచ్చగొడుతుంటారని, ప్రజలకు అభివృద్ధి ఎవరూ చేస్తున్నారన్న విషయం ఇప్పటికే పూర్తిగా అర్థమైందని, ప్రజలు అలాంటి పగటి వేషగాళ్లను నమ్మరని తలసాని అన్నారు.

# బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం

### పిల్లలను చూడకుండా పదేళ్లుగా అక్కడే ఉద్యోగం
### ఇంటికొచ్చిన గంటలోనే కొడుకు మృతితో విషాదం



శివకార్తిక్ (ఫైల్)

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ పోషణకై చౌట్‌పల్లి మోహన్ గల్ఫ్ వెళ్లి డబ్బు సంపాదించుకొని వద్దామని వెళ్లి పది సంవత్సరాలు అక్కడే ఉండి ఇంటి కొచ్చిన గంటలోనే కొడుకు మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నా యి. తండ్రి తన కొడుకు పుట్టిన రెండేళ్లకే ఉపాధి వెతుక్కుంటూ గల్ఫ్ వెళ్లాడు. పదేళ్ల పాటు అక్కడే ఉండి ఒక్కసారి కూడా ఇంటి ముఖం చూడలేదు. కుటుంబ వ్యవహారాలు,పిల్లల బాగోగులు ఫోన్‌లో మాట్లాడి తెలుసుకునేవాడు చాలాకాలం నిరీక్షణ పూర్తయ్యాక ఎట్టకేలకు ఇంటికి బయటు దేరాడు. కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వచ్చి ప్రేమతో ఇంటికి తీసుకెళ్లారు. ఇంటికెళ్లిన తర్వాత తాగడానికి నీరు లేకపోవడంతో నీటి డబ్బా తీసుకొస్తానని బైక్‌పైవెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లి పోయాడు. విగత జీవిగా పడి ఉన్న కొడుకుని చూసి తండ్రి కుప్పకూలి పోయాడు. ఈ ఘటన జగిత్యాలలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాలలోని మహాలక్ష్మినగర్‌కు చెందిన చౌట్‌పల్లి మోహన్, పద్మిని దంపతులకు కుమార్తె హర్ష, కుమారుడు శివకార్తిక్ (12) ఉన్నారు. తండ్రి మోహన్ ఉపాధి నిమిత్తం పదేళ్ల క్రితమే సౌదీ అరేబియా వెళ్లారు. సోమవారం ఆయన గల్ఫ్ నుంచి స్వదేశానికి తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వెళ్లి తోడ్కొని వచ్చారు. ఇంట్లో తాగునీరు అయి పోవడంతో తాను తీసుకొస్తానని శివకార్తిక్ ద్విచక్రవాహనంపై వెళ్లాడు. బైపాస్ రహదారిలోని దేవిశ్రీ గార్డెన్ సమీపంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు .తీవ్రగాయాలవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యం లోనే చనిపోయాడు. పదేళ్ల తర్వాత తన కొడుకును చూసుకున్న ఆ తండ్రి ఆనందం అంతలోనే మాయమైపోయిందని అంతా కంటతడి పెట్టారు.

# కార్పొరేట్‌కు దీటుగా తార్నాక ఆర్టీసి ఆస్పత్రి

● అందుబాటులోకి మరో 25 ఐసియు పడకలు: ఎండి విసి సజ్జనార్



తార్నాక ఆర్టీసి హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్లను ప్రారంభిస్తున్న ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్ (తార్నాక), మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల ఆరోగ్యానికి సంస్థ పెద్ద పీట వేస్తూ కార్పొరేట్ హాస్పిటల్‌ళ్లకు ధీటుగా ఆసుపత్రిలో సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టీఎస్‌ఆర్టీసీ ఎండి వీసి సజ్జనార్ పేర్కొన్నారు. తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో నూతనంగా నిర్మించిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు 15 బెడ్ల మెడికల్, 10 బెడ్ల సర్జికల్ ఐసీయూలను మంగళవారం ఎండీ వీసీ సజ్జనార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్లలోని వైద్య పరికరాలను పరిశీలించి హాస్పిటల్లో సిబ్బందికి అందుతున్న వైద్య సేవలను డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్య సంక్షేమంపై సంస్థ ప్రత్యేక దృష్టి సారించించడంతో పాటు సంస్థ అభ్యున్నతి దిశగా తీసుకెళ్లడానికి అందరి సహకారంతో ముందుకు వెళ్లుతున్నానని వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో కూడిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో మద్ద తుతో 25 ఐసీయూ బెడ్లతో పాటు అవసరమైన పరికరాలను సమకూ ర్చుకుం టున్నామని చెప్పారు. ఈ ఆసుపత్రిపై గతంలో చాలా ఫిర్యాదులు వచ్చేయని నేడు ఆ పరస్థితిలేకపోవడం మంచి పరిణామం అన్నారు.

**ఉద్యోగుల ఆరోగ్యం కోసం**

**హెల్త్ వలంటీర్ల వ్యవస్థ: ఎండి సజ్జనార్**

తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో ఉద్యోగుల సౌకర్యం కోసం కొత్తగా వాలంటీర్లను అన్ని డిపోలల్లో ఏర్పాటు చేస్తున్నామని ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. వీరు ఉద్యోగుల ఆరోగ్యకరమైన అలవాట్లపై మాట్లాడుతారని, నిత్యం కౌన్సిలింగ్‌తో పాటు పలు సూచనలు చేస్తారని వెల్లడించారు. డాక్టర్లు సూచించిన సమయానికి అనుగుణంగా మందులు వేసుకునేలా, ఆహారపు అలవాట్లపై వీరు సూచిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సీపీఎం ఎస్. కృష్ణకాంత్, సీసీవోఎస్ విజయభాస్కర్, సీసీఈ రాంప్రసాద్, తార్నాక హాస్పిటల్లో ఓఎస్డీ సైదిరెడ్డి, ఆసుపత్రి సూపరెండెంట్ డా. శైలజామూర్తి, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

# మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

### గ్రా. 41 ఎండిఎంఎ, ద్విచక్రవాహనం స్వాధీనం

**మేడ్చల్ మే 9, ప్రభాతవార్త:** అత్యంత ప్రమాదకరమైన నిషేధిత మాదకద్రవ్యాలను దొంగ చాటుగా విక్రయిస్తున్న వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మేడ్చల్ ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వరంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు వివరాల ప్రకారం ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదారి జిల్లా తాడేపల్లి గూడెంకి చెందిన పోతిరెడ్డి మెహర్ బాబా (30) గత కొంతకాలంగా నగరంలోని బేగంపేట్ కుందన్ బాగ్‌లో గల వరద అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటు న్నాడు. కాగా విలాసవంతంగా బతకాలనీ ఉద్దేశంతో అత్యంత ప్రమాదకరమైన ఎండిఏ డ్రగ్ మాదకద్రవ్యాన్ని విక్రయించేందుకు గాను ఢిల్లీకి చెందిన జిన్ని అనే వ్యక్తితో పరిచయం ఏర్పరచుకొని గత రెండు సంవత్సరాలుగా నగరంలో ఈ డ్రగ్ విక్రయిస్తున్నాడు.కాగా గత కొంతకాలంగా తప్పించుకుని తీరుగుతున్న ఇతను మేడ్చల్ పోలీసులకు పట్టుబడ్డాడు..మేడచల్ ఎస్ఓటీ పోలీసుల అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టపూర్ గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం పక్కన 8వ తేది సుమారు 6గంటల సమయంలో మెహర్ బాబా మాదకద్రవ్యాలు విక్రయిస్తుండగా అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు కాపు కాసి పట్టుకున్నారు.కాగా అతని వద్ద నుండి 41 గ్రాముల ఎండిఎంఏతో పాటు రెండు సెల్‌ఫోన్లు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ రూ. 3లక్షల 40వేలు ఉంటుందని పేర్కొన్నారు.అత్యంత చాకచక్యంతో పట్టుకున్న ఎస్ఓటి పోలీసులుతోపాటు మేడ్చల్ పోలీసులను అభినందించిన ఏసిపి వారికి నగదు రివార్డులను ప్రకటించారు.

# మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి లైంగిక వేధింపులు దేశానికే అవమానం




ప్రదర్శనలో పాల్గొన్న సిపిఐ నేతలు అజీజ్ పాషా, సాంబశివరావు, వెంకట్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త:** ఒలింపిక్, కామన్వెల్త్ పోటీలలో పతకాలను సాధించి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి బ్రిజ్‌భూషన్‌శరన్‌సింగ్ లైంగిక వేదింపులకు పాల్పడటం దేశానికి అవమానకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిజ్‌భూషన్ వంటి నిందితులను కాపాడుతూ న్యాయకోసం పోరాడుతున్న మహిళా క్రీడాకారులను అవమానపరుస్తూ బిజెపి దేశ పరువు ప్రతిష్టలను దిగదార్చు తున్నదని వారు ధ్వజమెత్తారు. గత కొన్ని రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న రెజ్లర్లులకు సంఘీభావంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్ నుంచి హిమాయత్‌నగర్‌లోని వైజంక్షన్ వరకు మంగళవారం ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే బ్రిజ్‌భూషన్‌ను అరెస్టు చేయాలని, మహిళా రెజ్లర్లుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మైనర్‌తోసహా 7గురు రెజ్లర్లుపై లైంగిక వేధింపులకు పాల్పడిన శరణ్‌సింగ్ విషయంలో బిజెపి కేంద్ర నాయకత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని వారు ప్రశ్నించారు. రెజ్లర్లుకు న్యాయం జరిగేంతవరకు సిపిఐ దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, టి.శ్రీనివాస్‌రావు, శంకర్, ఎస్.బాలమల్లేష్, ఇటి నరసింహ , పశ్య పద్మ, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాల్‌రాజ్, ఎం.డి.యూసఫ్, బి.హేమంత్‌రావు, ఎస్.ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు కోసం కాంగ్రెస్ వ్యూహం

### రాష్ట్రమంతా విలేజ్ కమిటీల ఏర్పాటు
### కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ దృష్టి సారించింది. అందులో భాగంగానే విలేజ్ కమిటీలపై దృష్టి సారించింది. ఇక రానున్న రోజుల్లో కాంగ్రెస్ త్రిముఖ పోటీ పడే అవకాశం కనిపిస్తుంది. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ నెలకొందని చెప్పొచ్చు. అందులో భాగంగానే గ్రామీణ ఎన్నికల బృందాలపై దృష్టిసారించింది. ప్రతి మండలంలో కనీసం 25 మంది సభ్యులతో ఎన్నికల బృందాన్ని ఏర్పాటు చేస్తుంది. ఇందులో 40 శాతం మంది మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బిసిలతో పాటు 50 సంవత్సరాలలోపు వారు ఉంటారు. ఈ నెలాఖరులోగా రూరల్ ఎన్నికల టీమ్‌లు అన్ని అందుబాటులోకి రానున్నాయి. ముందస్తు ప్రచారశిక్షణ తరగతుల అనం తరం ఆ బృందం గ్రామాల్లో ప్రచారం చేయ నున్నారు. తెలంగాణలో ఉన్న 119 నియోజకవర్గాలోని 600 మండలాలలో 13 వేలకు గ్రామపంచాయతీలు ఉన్నాయి.

### ఇంటర్‌లో ఫెయిల్ అవుతానని..

# ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి ఉత్తీర్ణత



కృష్ణ (ఫైల్)

**కేసముద్రం, మే 9, ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అవుతా నేమోనన్న భయంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి తీరా ఫలితాలు వచ్చిన తర్వాత ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించిన సంఘటన మహబూ బాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో చోటు చేసుకుంది. అప్పటికే కొడుకును పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంతో ఉన్న ఆ తల్లిదండ్రులు తమ వాడు ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడని తెలిసి గుండెలవిసేలా రోదిస్తు న్నారు. కేసముద్రం మండలంలో పీక్లాతండా శివారు బోడగుట్టతండా ఈ విశాదానికి వేదికగా నిలిచింది. తండాకు చెందిన గుగులోతు లచ్చు, జో ్యతిలకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. అందులో పెద్దవాడైన గుగులోతు కృష్ణ (19) ఇటీవల ఏటూరునాగారం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి వార్షిక పరీక్షలకు హాజరయ్యాడు. మొదటి నుండి డాక్టర్ కావాలని కలలు కంటూ శ్రద్ధగా చదివి ఇంటర్మీడియట్ బైపీసీ పూర్తి చేసాడు. డాక్టర్ కావాలనుకున్న తన కోరికను కూడా ఇంట్లోని తన గదిలో నినాదాల రూపంలో రాసుకున్నాడు. పరీక్షలు రాసి ఇంటికొచ్చిన కృష్ణ ఒకరోజు తల్లి దండ్రులు ఇంట్లోలేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ పరీక్షలు తాను సరిగా రాయలేకపోయానని, డాక్టర్ కావాలనుకున్న కోరిక తీరని పరిస్థితి ఉందని అందుకే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఉరివేసుకునే ముందు కృష్ణ వదిలిన సూసైడ్ నోట్‌లో పేర్కొ నడంతో అప్పుడు దీనిపై పోలీసు కేసు కూడా నమోదైంది. కాగా మంగళవారం వెలువడిన ఇం టర్ ఫలితాల్లో కృష్ణ 1000మార్కులకు 892 మార్కులు సాధించి ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు.

# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేలా చర్యలు తీసుకోండి

### జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** దేశంలోని 56శాతం గల బిసిల జనాభా అభివృద్ధికి కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని అలాగే కేంద్రబడ్జెట్‌లో రెండులక్షకోట్లు, పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారామ్‌ను ఎంపి. ఆర్. కృష్ణయ్య



జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారామ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య తదితరులు

కోరారు. ఈమేరకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న చైర్మన్‌ను మంగళవారం తన బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత 75ఏళ్లుగా దేశ జనాభాలో సగభాగం ఉన్న బిసిలకు విద్యా,ఉద్యోగ, ఆర్థిక , రాజకీయ ,సామాజిక రంగాల్లో అన్యాయం చేస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం కనుక అన్నికులాల వారికి వారివారి జనాభా ప్రకారం వాటా దక్కాలన్నారు. కానీ మనదేశంలో బిసికులాలకు ఏరంగంలో కూడా వాటా దక్కలేదన్నారు. అందుకే రాజ్యాంగబద్ధమైన జాతీయ బిసి కమిషన్ జోక్యం చేసుకుని బిసిలకు అన్నిరంగాల్లో వాటా దక్కేలా చూడాలని కోరినట్లు తెలిపారు. చైర్మన్ కలిసిన జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్,నందగోపాల్, వేముల రామకృష్ణ, సుధాకర్, జోషి రాఘవ,నిఖిల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఒఆర్ఆర్ పచ్చదనానికి ముగ్గురు ఐఎఫ్ఎస్‌ల బృందం

### డ్రిప్ సిస్టమ్, పూలమొక్కలపై అధ్యయనం
### పచ్చదనం ప్రత్యేకతలను వివరించిన డైరెక్టర్ ప్రభాకర్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఔటర్‌రింగ్ రోడ్డు పచ్చదనాన్ని చూసి ఇండియన్ ఫారెస్టు సర్వీస్ అధికారులు ఫిదా అయిపోయారు. దేశంలో ఎక్కడా లేదనివిధంగా ఏకంగా 160 కిలోమీటర్ల మేరకు పచ్చదనం నిర్వహణ కోసం నిరంతరంగా పనిచేసే ఓఆర్ఆర్ డ్రిప్ సిస్టం స్కోడా సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది. 1989 నుంచి 2014 బ్యాచ్‌లకు చెందిన తొమ్మిది రాష్ట్రాల నుంచి 16 మంది ఐఎఫ్ఎస్ అధికారుల బృందం 'ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్ మెంట్ : నీడ్ అండ్ మెథడ్స్ ఫర్ అసెస్‌మెంట్' అనే అంశంపై కంపల్సరీ ట్రైనింగ్ కోర్సులో భాగంగా మంగళవారం ఓఆర్ఆర్ గ్రీనరిని ఆద్యంతరం సందర్శించారు. వీరిలో 1989 బ్యాచ్‌కు చెందిన సీనియర్ పిసిసిఎఫ్ ఓంప్రకాష్ సింగ్ ఉన్నారు. ఓఆర్ఆర్ నిర్వహణలో తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఎ అర్బన్ ఫారెస్టు డైరెక్టర్ డా.బి.ప్రభాకర్ ఓఆర్ఆర్ గ్రీనరి నిర్వహణలో తీసుకుంటున్న మెలకువలను వివరించారు. వరల్డ్ గ్రీన్ అవార్డు అందుతున్న తరువాత తమ బాధ్యత ఎంతో పెరిగిందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ మార్గదర్శకంతో, మెట్రోపాలిటన్ కమిషనర్ అరవిందకుమార్ పర్యవేక్షణలో అనతి కాలంలోనే ఔటర్ రింగ్ రోడ్డు గ్రీనరి నిర్వహణ కోసం ప్రత్యేకంగా డ్రిప్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఓఆర్ఆర్ మొత్తం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు జరిగాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఓఆర్ఆర్ క్షేత్రస్థాయి పర్యటన తదుపరి నానక్‌రాం గూడలోని ఓఆర్ఆర్ డ్రిప్ ఆటోమేషన్ సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది, ఓఆర్ఆర్ మీద వివిధ రకాల ఫ్లవరింగ్ ప్లాంట్లు చూసి అధికారులు ముగ్ధులయ్యారు. యేడాది పొడవుగా ఔటర్ రింగ్‌రోడ్డుపై పూల మొక్కలు కనువిందు చేస్తాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంట సర్వీస్ రోడ్డులో ఉన్న సోలార్ సైకిల్ ట్రాక్ పనులను కూడా ఐఎఫ్ఎస్ అధికారుల బృందం పరిశీలించింది. ఆ తరువాత వారు హెచ్ఎండిఏ దుండిగల్ నర్సరీని పరిశీలించారు.

తెలంగాణ ఇంటర్-2023 ఫలితాల్లో

## నారాయణ విజయవిహారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్-2023 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు సత్తా చాటారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు రాష్ట్ర స్థాయి అత్యుత్తమ మార్కులు 468 మార్కులు 7గురు విద్యార్థులు సాధించగా, అందులో ముగ్గురు నారాయణ విద్యార్థులే కావటం గమనార్హం. అలాగే 467 మార్కులు 96 మంది, 466 మార్కులు 269 మంది, 465 మార్కులు 439 మంది విద్యార్థులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 437 అత్యుత్తమ మార్కులతో పాటు 436 మార్కులు 10 మంది, 435 మార్కులు 13 మంది కైవసం చేసుకున్నారు. అలాగే సీనియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 993 మార్కులతో ఇద్దరు విద్యార్థులు టాప్ మార్కు సాధించగా, 992 మార్కులు సాధించిన వారు 9 మంది,991 మార్కులు సాధించిన వారు 17 మంది,సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో1000 మార్కులకుగాను 991 మార్కులు ఒకరు సాధించగా, 990 మార్కులు ఆపైన సాధించిన వారు ఇద్దరు 989 మార్కులు ఆపైన సాధించిన వారు ఆరుగురు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరంభం నుంచి ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ను పటిష్టమైన మైక్రోషెడ్యూల్స్‌గా రూపొందించి కాన్సెప్ట్యువల్ ఓరియంటేషన్‌లో విద్యాబోధన చేయటం వల్లనే తమ విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలను సాధించగలిగామని తెలిపారు. తద్వారా తెలంగాణలోని నారాయణ విద్యా సంస్థల్లో జూనియర్,సీనియర్ ఇంటర్‌లలో అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించటం జరిగిందని చెప్పారు. సబ్జెక్టుల వారీగా విశ్లేషణాత్మక ధోరణిలో విద్యార్థుల మేధో సంపత్తిని పెంపొందించే విధంగా పాఠ్యాంశ బోధన చేయటం అనేది నారాయణ ప్రత్యేకంగా చెప్పారు. 44 సంవత్సరాల ఈ మహాప్రస్థానానికి కొనసాగింపుగా,నేటి ఈ ఇంటర్‌లో సాధించిన అత్యద్భుత మార్కులే రేపటి జెఈఈ మెయిన్,అడ్వాన్స్‌డ్,నీట్ ఫలితాలకు ఆరంభమని, ఆ ప్రవేశ పరీక్షలన్నింటిలోనూ తమ విద్యార్థులే అత్యద్భుత ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన తమ విద్యార్థులకు,తల్లిదండ్రులకు,అధ్యాపక బృందానికి నారాయణ విద్యా సంస్థల తరఫున అభినందనలు తెలియజేశారు.

## గొర్రెలు, మేకల దొంగల ముఠా అరెస్టు

48 గొర్రెలు, రూ.2.50లక్షల నగదు స్వాధీనం

**ఇబ్రహీంపట్నం, మే 9, ప్రభాతవార్త:** తాగుడుకు బానిసై ఈజీ మని కోసం గొర్రెలు,మేకలు దొంగతనానికి పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు.ఈ ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఈ సందర్భంగా సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ రవికుమార్ కథనం ప్రకారం.. వండర్‌లా సమీపంలో టాటాఇండికా కారులో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెప్పారు.వారిని విచారించగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు.షేక్ ఇక్బాల్(26),షేక్ జాఫర్(26)సయ్యద్ అహ్మద్(33),మహ్మద్ గౌస్(23),షేక్ అమీర్ (20) వీరందరు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. మేకలు,గొర్రెలు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను చాకచక్యంగా పట్టు కొని నగదు,మేకలు,గొర్రెలను రికవరి చేసినందుకు గాను ఎస్ఐ సురేష్,హెడ్ కానిస్టేబుల్ గిరి,కానిస్టేబుల్ ప్రసాద్,శివచంద్ర,ఉపేందర్‌రెడ్డి,వెంకన్నలకు రివార్డులను అందజేశారు.వారి సేవలను గుర్తించి అభినదించారు.

## ఇదేనా కిసాన్ సర్కార్ అంటే?

నేడు రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి కేంద్రాల వద్ద వైఎస్సార్‌టిపి ధర్నాలు

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తడిసిన వడ్లు కొనాలని, కోతలు పెట్టవద్దని రైతులు కాళ్ల వేళ్లా పడుతున్నారని, అయినా నీ గుండె కరగడం లేదా? కెసిఆర్ దొరా అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఇదేనా కిసాన్ సర్కార్ అంటూ ప్రశ్నించారు. ఎండనకా, వాననక, రైతులు కొనుగోలు సెంటర్‌లలో పడిగాపులు కాస్తున్నాన్నారు. గడీల్లో దర్జాగా బతకడమా? పెద్ద రైతును అని చెప్పుకునే స్వయం ప్రకటిత మేధావికి అన్నారు. రైతుల బాధలు నెత్తికెక్కడం లేదా అంటూ ప్రశ్నించారు. ఇంతైనా చలించని నికృష్టపాలనకు నిరసనగా ప్రతి గింజా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాల వద్ద ధర్నాలు చేస్తుందన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 29

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి.మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 29 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,940పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4640 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,41,312మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,617 మంది కోలుకోగా (99.49శాతం) మంగళవారం 44 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 212కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 20 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# నా కూతురు భూములను ఎక్కడా కబ్జా చేయలేదు

● కావాలనే బదనాం చేస్తున్నారు: ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తన కుమార్తె భూములను ఎక్కడా కూడా కబ్జా చేయలేదని, తనపేరిటనే ఉందని, కేవలం అగ్రిమెంట్ మార్చుకున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తీవ్ర బావోద్వేగానికి గురయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చేర్యాల భూమి విషయంలో కావాలనే తనను బదనాం చేస్తున్నారన్నారు. హైదరాబాద్ ఉప్పల్ పీఎస్‌లో కూతురు తనపై ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని, హబ్సిగూడలోని స్వాగత్ గ్రాండ్ భవనం తన కూతురుపేరిటనే ఉందని, కిన్నెర గ్రాండ్ అని పేరు మారడంతో లీజు అగ్రిమెంట్ మాత్రమే మార్చుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలు దగ్గరపడుతుండడంతో రాజకీయ ప్రత్యర్థులు తన కుమార్తెను అడ్డంపెట్టుకుని ఈ విధంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. చేర్యాలలో 1402 సర్వే నంబర్ పరిధిలో తన కుమార్తె పేరిట 12వందల గజాల స్థలం ఉందని దీనిపై కొంతమంది రాజకీయంచేసి కోర్టు, లోక్ అదాలత్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ సైతం ఇక్కడ ఎటువంటి కబ్జాలేదని అధికారిక ప్రకటన చేసిన సంగతి అందరికి తెలిసిందేనన్నారు. గతంలో



ఎన్నికల సమయంలో కూడా తనపై అనేక కుట్రలు జరిగాయని, అయినా సీఎం కేసీఆర్ టికెట్ ఇచ్చి ఆశీర్వదించగా ప్రజలు భారీ మెజార్టీతో అక్కున చేర్చు కున్నారన్నారు. కుటుంబంలోని జరిగే విషయాలను ఇలా చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు.

### తండ్రి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై కేసుపెట్టిన కుమార్తె

**హైదరాబాద్ (తార్నాక), మే 9, ప్రభాతవార్త:** వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన బీఆర్ఎస్ పార్టీ జనగావ నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై ఆయన కూతురు తుల్జా భవానిరెడ్డి ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫోర్జరీ కేసు పెట్టారు. తన స్థలాన్ని తండ్రి కాజేశారని ఫిర్యాదు చేశారు. హబ్సిగూడలోని 159 గజాల కమర్షియల్ బిల్డింగ్ విషయంలో ఆమె ఫిర్యాదు చేశారు. నాచారం హబ్సిగూడ కినారా గ్రాండ్ హోటల్‌కు తన తండ్రి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అక్రమంగా అగ్రిమెంట్ చేసి తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని ఫిర్యాదు చేశారు. దీంతో ముత్తిరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరిలో ఫిర్యాదు చేసినా ఉప్పల్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆరోపించారు.

## ముంబయి ఇండియన్స్ బ్యాటింగ్‌కు ఆర్సీబి గడబిడ

### ఆరు వికెట్ల తేడాతో ఆర్సీబి ఓటమి

**ముంబయి, మే 9:** ఐపిఎల్ 2023సీజన్‌లో 54వ మ్యాచ్ ఫ్యాన్స్‌కు ఆసక్తికరంగా మారింది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ జట్లమధ్య వాంఖడేలో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఆరువికెట్ల తేడాతో 20 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఆర్సీబీ బౌలర్ల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించడంతో ముంబయి ఇండియన్స్ ఛాన్స్‌తీసుకుని నెగ్గింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ ఆరువికెట్ల నష్టానికి 199 పరుగులుచేసి ముంబయికి 200 పరుగుల లక్ష్యం విధించింది. కట్టుదిట్టంగా ఆడి పరుగులు బ్రేక్‌చేసిన ముంబయి ఇండియన్స్ 21 బాల్స్ ఉండగానే నాలుగు వికెట్ల నష్టానికి 200 పరుగులుచేసి విక్టరీ నమోదుచేసింది.



తొలుత బ్యాటింగ్ 199కే పరిమితం అయిన ఆర్సీబీ ముంబయి ఇన్నింగ్స్‌లో తమ బౌలింగ్ పేలవంగా చేసారు. భారీ టార్గెట్‌నుప్రత్యర్థి ముందుంచినా బౌలర్ల పేలవ ప్రదర్శన ఆర్సీబీకి ఓటమి ఖాయంచేసింది. సూర్యకుమార్ యాదవ్ 35 బంతుల్లో 83 పరుగులుచేసి రాణించాడు. ఆరుసిక్స్‌లు, ఏడుఫోర్లు తనఖాతాలో వేసుకున్నాడు. నెహాల్ వధేరా 33 బంతుల్లో 52పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు రెండు సిక్స్‌లతో కలిపి అర్థసెంచరీతో మెరిసాడు. సిక్సర్‌తో వధేరా మ్యాచ్‌ను ముగించి విక్టరీనమోదుచేసాడు. భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబయి ఇండియన్స్‌కు ఇషాన్‌కిషన్ 21 బంతుల్లో 4 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 42 పరుగులుచేసి బోణీచేసాడు. మరో ఎండ్‌లో ఉన్న రోహిత్‌వర్మ ఏడు పరుగేచేసి మరోసారి నిరాశపరిచాడు. ఇషాన్‌కిషన్‌క్రీజులో ఉన్నంతవరకూ రోహిత్ ప్రేక్షకపాత్రపోషించాడు. అయితే బౌలింగ్‌కు వచ్చిన హసరంగ ఒకేఓవర్‌లో ఇద్దరినీ ఔట్‌చేసి ఆర్సీబీకి బ్రేక్‌ఇచ్చాడు. అయితేక్రీజులోనికి వచ్చిన వధేరా సూర్యకుమార్‌యాదవ్ ఆర్సీబీ ఆశలపై నీళ్లుచల్లారు. వీరిద్దరూ వాంఖడేలో సిక్సర్ల వర్షంకురిపించారు. మూడో వికెట్‌కు ఏకంగా 140 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. అనంతరం సూర్యకుమార్‌యాదవ్ ఔట్ అయ్యాడు. అయితే సిక్సర్‌బాదిన వధేరా తన అర్థసెంచరీతోపాటు మ్యాచ్‌నుసైతం ముగించేసాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 199 పరుగులుచేసింది. గ్లెన్‌మ్యాక్స్‌వెల్ 33 బంతుల్లోఎనిమిదిఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 68 పరుగులుచేసాడు. ఫాఫ్‌డుప్లెసిస్ 41 బంతుల్లో 65 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు మూడు సిక్స్‌లుకూడాసాధించాడు. చివరిలో దినేశ్‌కార్తీక్ 18 బంతుల్లో 30 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు ఒకసిక్స్‌తో ధాటిగా ఆడాడు. జేసన్ బెహ్రాండార్ఫ్ 3 వికెట్లుతీసాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ ఆరంభంలోనే వికెట్లను నష్టపోయింది. ఫామ్‌లో ఉన్న విరాట్‌కోహ్లీ ఒకటి, అనూజ్‌రావత్ ఆరు పరుగులతో వెంటవెంటనే ఔట్ అయ్యారు. దాంతో ఆర్సీబీ 16 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయి కష్టాల్లోపడింది. ఈ దశలోక్రీజులోకి వచ్చిన మాక్స్‌వెల్ మెరుపులు మెరిపించాడు. మరో ఎండ్‌లో ఉన్న డుప్లెసిస్‌తోకలిసి ఆర్సీబీ స్కోరు పరుగులు పెట్టించాడు. ఇద్దరూ మూడో వికెట్‌కు 120 పరుగులు సోడించారు. సెంచరీచేసేలా కనిపించిన మ్యాక్స్‌వెల్ భారీ షాట్‌కువెళ్లి ఔట్ అయ్యాడు. కాసేపటికే డుప్లెసిస్‌కూడా ఔట్ అయ్యాడు. చివరిలో కార్తీక్‌ధాటిగా ఆడటంతో ఆర్సీబీ 199 మార్కుచేరింది.

## త్వరలోనే రోబోటిక్స్ వినియోగంలో ఐదో స్థానానికి చేరుకోవాలి

స్టేట్ రోబోటిక్ ఫ్రేమ్ వర్క్‌ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** నూతన టెక్నాలజీలు అన్నింటిని అలవాటు చేసుకునే ప్రభుత్వంగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో రోబోటిక్స్ ఎకో సిస్టంను మెరుగుపరిచే లక్ష్యంతో మంగళవారం సాయంత్రం తెలంగాణ స్టేట్ రోబోటిక్ ఫ్రేమ్ వర్క్‌ను కెటిఆర్ టీ-హబ్‌లో ప్రారంభించారు. ప్రస్తుతం సమాజంలో జరిగే చాలా సమస్యలను పరిష్కరించేందుకు రోబోటిక్స్ ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధిలో ఐటీ వినియోగం పెంచాలని, టెక్నాలజీని వాడాలని సూచించారు. రోబోటిక్స్ సాంకేతిత వేగంగా పెరుగుతోందని తెలిపారు. గత మూడు దశాబ్దాల్లో మూడు రెట్లు వాటి వినియోగం పెరిగిందని అన్నారు. ప్రపంచంలోనే భారతదేశం రోబోటిక్స్ వినియోగంలో పదో స్థానంలో ఉందని గుర్తు చేశారు. త్వరలోనే ఐదో స్థానానికి చేరుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన మీర్జా రహమత్‌బేగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** నూతనంగా హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన మిర్జా రహమత్ బేగ్ మంగళవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన ఛాంబర్‌లో ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాశ్, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్, కార్వాన్ ఎమ్మెల్యే మొయినుద్దీన్, అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, టిఆర్ఎస్ఎల్పీ రమేశ్‌రెడ్డి, ఎంఐఎంఎల్పీ సెక్రటరీ షఫీ, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు. రహమత్ బేగ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కన్నడ ఎన్నికలపై తెలుగు రాష్ట్రాల్లో జోరుగా బెట్టింగ్

బిజెపి, కాంగ్రెస్ గెలుపుపై బెట్టింగ్ జోరు,

చేతులు మారుతున్న రూ.కోట్లు

కర్ణాటక ఎన్నికల ఫలితాల తీరు

తెలంగాణలో మరింత ప్రభావం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** కర్ణాటక ఎన్నికలు దేశ వ్యాప్తంగా ఆసక్తిని రేపుతున్నాయి. బుధవారం పోలింగ్ జరగనుండగా, 13వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. మరోపక్క,కర్ణాటక ఎన్నికల ఫలితాలపై తెలుగు రాష్ట్రాల్లో జోరుగా బెట్టింగ్ జరుగుతోంది. కాంగ్రెస్,బిజెపి గెలుపుపై హైదరాబాద్,కొంపల్లి,కూకట్‌పల్లి,గచ్చిబౌలి,భీమవరం తదితర ప్రాంతాల్లో జోరుగా బెట్టింగ్ కొనసాగుతోంది. కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 114 నుంచి 116 సీట్లు, బిజెపికి 80 నుంచి 82 సీట్లు వస్తాయని బెట్టింగ్‌లు కాస్తున్నారు. మొదట కాంగ్రెస్, ఆ తర్వాత బిజెపి,ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావొచ్చునని బెట్టింగ్‌లు కడుతున్నారు. జెడీఎస్‌కు 21 సీట్ల నుంచి 23 సీట్ల వరకు వస్తాయని మొదటి నుంచి బెట్టింగ్ కడుతున్నారు. బుధవారం పోలింగ్ సరళిని బట్టి కూడా బెట్టింగ్ మారవచ్చునని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, కర్ణాటక ఎన్నికల ఫలితాల ప్రభావం తెలుగు రాష్ట్రాలపై తప్పకుండా ఉండనుంది. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంపై ఉండనుంది. ఈ ఏడాదిలో చివరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ మరింత ఊపును అందుకోనుంది. ఇటీవలే ప్రియాంకగాంధీ సరూర్‌నగర్ స్టేడియంలో హైదరాబాద్ డిక్లరేషన్ కూడా ప్రకటించి వెళ్లారు. బిజెపి కర్ణాటకలో ఫలితాలు ఎలా ఉన్న తెలంగాణను వదిలే ప్రసక్తే లేదన్నట్లుగా వ్యూహ రచన చేసుకుంటోంది. కర్ణాటకలో ఒకసారి ఒక రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తే రెండోసారి అదే పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం లేదు. ప్రస్తుతం అక్కడ బిజెపి అధికారంలో ఉండగా, ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ కర్ణాటకలో మకాం వేసి ఎన్నికల ప్రచారం చేశారు. కర్ణాటకలో స్థానిక బిజెపి నేతల పనితీరును చూడకుండా తన ముఖం చేసి బిజెపికి ఓటు వేయాలన్న విధంగా ప్రచారం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి నేతృత్వంలోని జనతాదళ్ ఎస్ పార్టీకి బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మద్దతు ఇస్తామని చెప్పినప్పటికీ కర్ణాటకకు వెళ్లి ప్రచారం చేయలేదు.



కళా సుబ్బారావు స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక సాహితీవేత్త నోరి సుబ్రహ్మణ్యశాస్త్రికి అందించిన దృశ్యం

## కళాకారులకు ఆత్మీయులు కళా సుబ్బారావు

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 9, ప్రభాతవార్త:** రెండున్నర దశాబ్దాల క్రితం కళాసుబ్బారావు శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఎందరో కళాకారులకు వేదిక ఇచ్చి ప్రోత్సహించి వారికి ఆత్మీయులుగా నేటికి గుర్తు చేసుకుంటున్నారని తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కొనియాడారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన గానసభ నిర్వహణలో మూడు రోజుల పాటు జరిగే గానసభ వ్యవస్థాపకులు కళాసుబ్బారావు జయంతి సమావేశం ఆరంభమైంది. ముఖ్యఅతిథిగా మధుసూదనాచారి హాజరై సుబ్బారావు స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక సాహితీవేత్త నోటి సుబ్రహ్మణ్యశాస్త్రికి బహుకరించి ప్రసంగించారు. గానసభను జంటనగరాలలో కళావేదికగా రూపొందించి ప్రతిష్టను పెంచిన సుబ్బారావు సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి ముందు రత్నమాల శిష్యబృందం ఆధ్వర్యంలో కర్ణాటక సంగీత కార్యక్రమం జరిగింది.

## ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్‌తో నితీశ్ భేటీ

**భువనేశ్వర్, మే 9:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మంగళవారం ఒడిషా ముఖ్యమంత్రి, బిజూ జనతాదళ్ అధినేత నవీన్‌పట్నాయక్‌తో భేటీ కావడం ఊహాగానాలకు తావిస్తోంది. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసే కూటమిలోకి పట్నాయక్‌ను ఆహ్వానించేందుకే నితీశ్ వెళ్లినట్లుగా భావిస్తున్నారు. అయితే,వీరిద్దరి భేటీ అనంతరం నవీన్‌పట్నాయక్ మీడియాతో మాట్లాడ్తూ అలాంటిదేమీ లేదన్నారు. తమ మధ్య ఉన్న వ్యక్తిగత సంబంధాల గురించే ముచ్చటించామని నవీన్‌పట్నాయక్ అన్నారు. చాలాయేళ్లుగా తామిద్దరం మంచి మిత్రులమని ఆయన గుర్తు చేశారు. తమ మధ్య సంభాషణల్లో రాజకీయ పొత్తుల గురిం చిన ప్రస్తావన రాలేదన్నారు. నవీన్‌పట్నాయక్ మొదటినుంచీ కాంగ్రెస్, బిజెపికి సమదూరం పాటిస్తున్నారు. కేంద్రంలో ఎవరి ప్రభుత్వం ఉన్నా వారితో మైత్రీ సంబంధాలు కొనసాగించడం ఆనవాయితీగా చేస్తున్నారు. అయితే,నితీశ్‌తో ఉన్న సన్నిహిత సంబంధాల వల్లే ఆయనతో చర్చించేందుకు నవీన్‌పట్నాయక్ ఆసక్తి చూపినట్లు భావిస్తున్నారు.

# హైదరాబాద్‌లో మళ్లీ ఉగ్రవాదుల కదలికలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి ఉగ్ర కదలికలు వెలుగు చూడడం సంచలనం రేపింది. కొంత కాలంగా ఉగ్రవాద కదలికలు పెద్దగా లేని భాగ్య నగరంలో హిజ్బ్ ఉత్ తహరీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థ బలపడేందుకు పన్నిన కుట్రను కేంద్ర నిఘా వర్గాలు పసిగట్టడంతో ఐదుగురు ఉగ్రవాదులు దొ రికిపోయారు. ఒకవేళ కేంద్ర నిఘా వర్గాలకు దీనిపై సమాచారం అందడం ఆలస్యం అయివుంటే పరిస్థితి ఏమిటనే దానికి పోలీసులే సమాధానం చెప్పాలి. 2021 ఫిబ్ర వరిలో బిహార్‌లోని దర్భంగా రైల్వే స్టేషన్‌లో ఉగ్రవాదులు జరిపిన బాంబుదాడిలో పాల్గొన్న నిందితుల్లో ఇద్దరు హైదరాబాద్‌లో వుండగా ఎన్ఐఎ అధికారులు పట్టుకోవ డం అప్పట్లో సంచలనం రేపింది. అంతకు ముందు రెండుసార్లు ఐసిస్ ఉగ్రవాదులను ఎన్ఐఎ అధికారులు హైదరాబాద్‌లో పట్టుకున్నారు. తాజాగా హెచ్‌యుటి అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఐదుగురు టెర్రరిస్టులు హైదరాబాద్‌లో దొరికిపోవడం మరింత సంచలనం రేపింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మావోయిస్టులను కట్టడి చే సేందుకు వున్న ఎస్ఐబిని, ఉగ్రవాదులను నిర్మూలించేందుకు వున్న కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ (సిఐ సెల్)ను బలోపేతం చేయడం తెలిసిందే. అయితే మావోయిస్టులను కట్టడి చేయడంలో విజయం సాధించిన పోలీసులు ఉగ్రవాదుల విషయంలో ఆశించినంతగా ఫలితాలు అందుకోవడం లేదనే విమర్శలు వున్నాయి. హైదరాబాద్‌లో తల దాచు కుంటున్న ఉగ్రవాదుల గురించి ఇతర రాష్ట్రాల పోలీసులు లేదా ఎన్ఐఎ అధికారులు వచ్చి అరెస్టు చేసే వరకు ఇక్కడి పోలీసులకు సమాచారం లేక పోవడం పెద్ద వెలితిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

హైదరాబాద్‌ను ఉగ్రవాదులు మరోసారి టార్గెట్ చేశారు. వాస్తవానికి ఉగ్రవాదుల హిట్‌లిస్టులో హైదరాబాద్ చాలాకాలం క్రితమే చేరిందనేది అందరికి తెలిసిందే. మ క్కా మసీదులో బాంబు పేలుడు తరువాత లుంబినీ పార్క్, గోకుల్ చాట్‌లలో సంభవించిన జంట పేలుళ్ల దేశ వ్యాప్తంగా సంచలనం రేపాయి. అంతకు ముందు పలు మార్లు పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే పలు ఉగ్రవాద సంస్థలకు చెందిన అనేక మంది ఉగ్రవాదులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో అనేక కుట్రలు వుండడం విశేషం. వీటిలో సికింద్రాబాద్ గణేష్ దేవాలయంతో పాటు మరికొన్ని చోట్ల ఉగ్రవాదులు ముంబాయి తరహాలో వరుస పేలుళ్లకు కుట్ర పన్నడం గమనార్హం. అయితే గడచిన దశాబ్ద కాలంగా హైదరాబాద్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలు పెద్దగా లేకున్నా కొన్ని సందర్భాలలో వెలుగుచూస్తున్న ఉగ్రవాద కుట్రలు ప్రజల్లో భయాందోళనలు రేపుతు న్నాయి. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఐసిస్ ఉగ్రవాదులు పలువురు పట్టుబడడం గురించి చెప్పుకోవాలి. ఎన్ఐఎ అధికారులు రెండుసార్లు ఐసిస్‌కు చెందిన ప లువురిని అరెస్టు చేశారు. వీరంతా బిహార్‌తో పాటు పలు ఉత్తరాది రాష్ట్రాల్లో వరుస పేలుళ్లకు కుట్రలు పన్నారు. దీంతో పాటు హైదరాబాద్‌లో యువతను

మొన్న ఐఎస్ఐ, నిన్న ఐసిస్, పిఎఫ్ఐ,

నేడు హెచ్‌యుటి టెర్రరిస్టుల కదలికలు

పొరుగు రాష్ట్రాల పోలీసులు లేదా ఎన్ఐఎ అధికారులు

అరెస్టు చేస్తే తప్ప ఇక్కడి పోలీసులకు అందని సమాచారం

ఐసిస్‌లో చే ర్పించేందుకు వ్యూహాలు రచించారు. ఈ క్రమంలో అన్య మతస్తులు కూడా కొందరు ఐసిస్‌లో చేరారు. ఈ కుట్రలను ఎన్ఐఎ అధికారులు ఛేదించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇక ఇదే సమయంలో హైదరాబాద్‌కు చెందిన పలువురు యువకులు ఐసిస్‌లో చేరి సిరియా అంతర్యుద్ధంలో పాల్గొని మృత్యువాత పడ్డారు. హైదరాబాద్ నుం చి ఐసిస్‌లో చేరిన కొందరి జాడ ఇప్పటి వరకు తెలియరాలేదు. అయితే ఐసిస్ కార్యకలాపాలపై ఎన్ఐఎ కఠినంగా వుండడంతో ఆ సంస్థ కార్యకలాపాలు ప్రస్తుతం పెద్ద గా లేవనే చెప్పాలి. ఐసిస్ ఉగ్రవాదుల కార్యకలాపాలను నియంత్రించడంలో ఎన్ఐఎ అధికారులదే ప్రధాన పాత్రగా చెప్పాలి. దీని తరువాత 2021 ఫిబ్రవరి నెలలో బిహార్‌లోని దర్భంగా రైల్వే స్టేషన్‌లో జరిగిన పేలుడులో పాల్గొన్న నిందితుల్లో ఇద్దరు హైదరాబాద్‌లోని ఆసిఫ్‌నగర్‌లో ఏడాదిపాటు వస్త్రాల వ్యాపారుల ముసుగులో వుండడం సంచలనం రేపింది. వీరి ని అక్కడి పోలీసులు అరెస్టు చేసే వరకు ఇక్కడి పోలీసులకు కనీసం సమాచారం కూడా లేక పోవడం మరో వెలితిగా చెప్పాలి. దర్భంగా పేలుడు రెండేళ్ల క్రితం దేశ వా ్యప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. దీని తరువాత నిజామాబాద్‌లో వెలుగు చూసిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) ఉగ్రవాద కార్యకలాపాలు కూడా రాష్ట్రంలో సంచలనం రేపాయి ఈ సంస్థ కార్యకలాపాల గురించి బిజెపి నాయకులు చెప్పే వరకు పోలీసులకు తెలియక పోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. చివరకు బిజెపి నాయకులు దీనిపై ఆందోళనకు దిగి కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు చేశాక కానీ ఇక్క డి పోలీసులు ఆ సంస్థ ఉగ్రవాదులపై చర్యలు తీసుకోలేక పోయారు. ఈ సంస్థకు కాశ్మీర్‌తో పాటు పలు రాష్ట్రాలలో వున్న ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయని తేలడంతో దీనిపై విచారణకు ఎన్ఐఎ రంగంలో దిగింది. ఇక తాజా విషయానికి వస్తే హెచ్‌యుటి అనే ఉగ్రవాద సంస్థ హైదరాబాద్‌లో వేళ్లానుకునేందుకు ప్రయత్నాలు చేయసాగింది. ఈ సంస్థ ఐసిస్ తరహాలో ప్ర పంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లోనూ ఈ సంస్థ బలంగా వుంది. ఈ క్రమంలోనే భారత్ లో బలపడేందుకు హెచ్‌యుటి ప్రయత్నాలు చేయసాగింది. ఈ సంస్థకు చెందిన కొందరు ఉగ్రవాదులు హైదరాబాద్‌లో వివిధ రంగాల్లో మకాంవేసి అమాయకులను ఉ గ్రవాదం ఉచ్చులో లాగేందుకు కుట్రలు పన్నసాగారు. పట్టుబడ్డ ఐదుగురు ఉగ్రవాదుల్లో మహమ్మద్ సలీం అనే వైద్యుడు ఒక వైద్య కళాశాలలో కీలక విభాగానికి హెచ్ఒ డిగా వుండడం విశేషం. అబ్దుల్ రెహమాన్ అనే మరో ఉగ్రవాది మరో బడా సంస్థలో క్లౌడ్ ఇంజనీర్‌గా షేక్ జునైద్ అనే ఇంకో ఉగ్రవాది పాతబస్తీలో డెంటిస్ట్‌గా పని చేస్తున్నాడు. వీరితో పాటు దొరికిన మరో ఇద్దరు ఉగ్రవాదులు దినసరి కూలీలు. కాగా హెచ్‌యుటి కుట్రలను కేంద్ర నిఘా వర్గాలు సకాలంలో గుర్తించడంతో పెద్ద ము ప్పు తప్పిందని చెప్పాలి. రాష్ట్రంలో మరో ఐదారు నెలల్లో ఎన్నికలు రానుండడంతో ఈ సమయంలో ఉగ్రవాదుల కదలికలు వెలుగు చూడడం సంచలనం రేపింది. హె చ్‌యుటి ఉగ్రవాదులను పట్టుకోవడంలో తెలంగాణ పోలీసులతో పాటు మధ్యప్రదేశ్ పోలీసులు కూడా పాల్గొన్నా వీరి గురించి సమాచారం సేకరించిన కేంద్ర నిఘా వ ర్గాలకే ఇందులో కీలక పాత్రగా చెప్పాలి. మొత్తానికి హైదరాబాద్‌లో వెలుగు చూసిన మరో ఉగ్ర కుట్ర కేసులో రాష్ట్ర పోలీసు యంత్రాంగం పాత్ర కన్నా కేంద్ర నిఘా వ ర్గాలకే పెద్ద పీటగా మారింది. తాజా ఘటన నేపథ్యంలో ఉగ్రవాదుల విషయంలో సిఐ సెల్ మరిం అప్రమత్తం కావాల్సిన అవసరం వుందని చెప్పాల్సి వుంది.

## ఇద్దరి పిల్లలతో చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య

భర్తను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సత్తుపల్లి, మే 9, ప్రభాత వార్త:** ఇద్దరు చిన్నారులతో ఓ తల్లి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. సత్తుపల్లి సిఐ టి. కరుణాకర్, ఎస్ఐ బి. రాము తెలిపిన వివరాల ప్రకారం .... సత్తుపల్లి పట్టణంలోనే ఎన్టీఆర్ నగర్‌కు చెందిన పాటిబండ్ల ప్రశాంత్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా అమెరికాలో విధులు నిర్వహిస్తూ స్థిరపడ్డారు. దాదాపు 12 సంవత్సరాల క్రితం దమ్మపేట గ్రామానికి చెందిన అడపా కృష్ణయ్య దంపతుల కుమార్తె మృధుల (38) ను ప్రశాంత్‌తో వివాహం జరిగింది. ఈమెకు ఇద్దరు పిల్లలు. ప్రజ్వాన్ (8), మహన్ (5) కలరు. గత ఏడు సంవత్సరాల క్రితం అమెరికా నుంచి హైదరాబాదు వచ్చి ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ అమెరికాలోవిధులు నిర్వహించే టప్పుడు సంపాధించిన ఆస్తులను ప్రశాంత్ బెట్టింగ్,, షేర్ మార్కెటింగ్, ఆన్‌లైన్ కాయిన్స్ వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆ ఆస్తులను క్రమంగా మొత్తం కాజేసిట్లు పోలీసులు తెలిపారు. ఇది కాకుండా వివాహ సమయంలో తల్లిదండ్రులు మృధులకు ఇచ్చిన బంగారాన్ని సైతం ఆరు నెలల క్రితం రూ. 6.50 లక్షలకు అమ్మి కాజేసినట్లు మృతురాలి హ్యాండ్ బాగ్‌లో లభ్యమైన రసీదులను బట్టి పోలీసులకు ఆధారాలు దొరికాయి. ఇదే కాకుండా అత్తమామలు దమ్మపేటలో ఇచ్చిన ఏడున్నర ఎకరాల భూమిని సైతం మృధుల పేరున రాసిచ్చారు. ఇట్టి భూమిని కూడా అమ్మమని భార్య మృధులను ప్రశాంత్ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నట్లు ఆమె పేపర్‌లో రాసి ఉంచిన చిట్టీ పోలీసులకు దొరికింది. రాత్రి 10. గంటల సమయంలో తన పిల్లలను ఇద్దరిని తీసుకొని పట్టణ శివారులో ఉన్న తామర చెరువు వద్దకు వెళ్లి తన దగ్గర ఉన్న సెల్‌ఫోన్, హ్యాండ్ బ్యాగ్‌ను చెరువు కట్టపై ఉంచి పెద్ద పిల్లాడు తన చున్నీతో కట్టుకొని, చిన్న పిల్లవాడు మహన్‌ను చంకలో వేసుకొని తామర చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా పోలీసులు వేగవంతంగా ధర్యాప్తు చేయడంతో మంగళవారం ఉదయం తామర చెరువలో శవాలు పైకి రావడంతో మృత దేహాలను పోలీసులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాలను బంధవులకు అప్పగించారు. మృతురాలి తండ్రి అడపా కృష్ణ ఫిర్యాదు మేరకు సీఐ టి. కరుణాకర్, ఎస్ఐ బి .రాము కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి భర్త ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు.



# భద్రం బికేర్‌ఫుల్‌బ్రదరూ!

## కోహ్లీకి రవిశాస్త్రి హెచ్చరిక

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి కీలక హెచ్చరికలుచేసాడు. మైదానంలో జాగ్రత్తగా ఉండాలని సూచించాడు. కెమేరాలన్నీ కోహ్లీచుట్టూనే ఉంటాయని, డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లేవరకూ జాగ్రత్తగా నడుచుకోవాలన్నాడు. ఐపిఎల్ 2023సీజన్‌లోభాగంగా లక్నో సూపర్‌ఝెయింట్స్‌తోజరిగిన మ్యాచ్ అనంతరం కోహ్లీ గౌతమ్ గంభీర్‌ల వాగ్యుద్ధం వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈసంఘటనపై కోహ్లీ, ధోనీఇలకు కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నా, మహేంద్రసింగ్‌దోనీకి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆతను పక్కాప్రొఫెషనల్. ధోనీ ఎక్కడుంటే అక్కడ కెమేరాలు ఉంటాయన్న అంశం ఆతనికి బాగా తెలుసు. క్రికెట్ రంగానికి ఆతడుచేసిన సేవలకు దక్కిన గుర్తింపు అది. సచిన్‌టెండూల్కర్‌కూడా అంతే సచిన్ ఎక్కడుంటే కెమేరాలన్నీ అటువైపే తిరుగుతాయి. ఈ ఇద్దరిలాగే కోహ్లీకూడా ఈ విషయం గుర్తించాలి. ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలని రవిశాస్త్రిసూచించాడు. మ్యాచ్ అయిపోయాకా కూడా కెమేరాలన్నీ తనవైపే ఉన్నాయన్నది గుర్తిస్తే చాలు. మన మాటలు చేతలు అదుపులో ఉంటాయి. కెమేరాలద్వారామనం జనాల మనసులు గెలుచుకోవచ్చు. ఎందరికో ఆదర్శంగా మారవచ్చని తెలిపాడు. అలాగే ఒక్కరోజులోనే విలన్‌గా కూడా మారవచ్చని కాబట్టి కోహ్లీ జాగ్రత్తపడితే బెటర్ అన్నాడు.

# ధోనీ వచ్చే ఐపిఎల్‌లో కూడా ఆడటం ఖాయం: సురేష్ రైనా

**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఈ ఏడాదే ఐపిఎల్‌కి రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కొన్నిరోజులుగా అందుతున్న ఊహాగానాలపై ఆతనికి అత్యంత సన్నిహితుడు అయిన క్రికెటర్ సురేష్‌రైనా అసలు వాస్తవం బయటపెట్టాడు. ధోనీ వచ్చే ఏడాదికూడా ఐపిఎల్‌లో ఆడతాడని ధీమా వ్యక్తంచేసాడు. ఇటీవలే చెన్నైలోని చేపాక్‌స్టేడియంలో ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్ ఢీకొట్టింది. చెన్నై విజయం సాధించగా ఆ మ్యాచ్‌కి కామెంటేటర్‌గా రైనా వ్యవహరించాడు. ధోనీతోకలిసి చేపాక్ స్టేడియంలోరైనా మాట్లాడుతూ కనిపించాడు. ఆ టైమ్‌లో ధోనీ తన రిటైర్మెంట్‌గురించి చెప్పిన వ్యాఖ్యల్ని రైనా బహిర్గతంచేసాడు. ఐపిఎల్ టైటిల్ గెలిచిన తర్వాత మరో ఏడాదికూడా తాను ఐపిఎల్ ఆడతానని ధోనీ నాతో చెప్పాడు. ధోనీ మంచి ఫిట్‌నెస్‌తో కనిపిస్తున్నాడు. అలాగే చెన్నై టీమ్ కాంబినేషన్‌కూడా బాగుంది. అన్నింటికీ మించి చాలామంది ఆటగాళ్లు ధోనీనుంచి చాలా అంశాలను నేర్చుకుంటున్నారని కానీ ఆతని శరీరం ఏమేరకు సహకరిస్తుందనేదానిపై ఐపిఎల్ భవిష్యత్తు ఉంటుందని, తాను ధోనీతో మాట్లాడిన తర్వాత అర్థమయింది ఏమిటంటే కచ్చితంగా మరో ఏడాది ఐపిఎల్‌లో ఆడతాడని రైనా తెలిపాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన చెన్నై జట్టు ఆరుమ్యాచ్‌ల్లో విజయం సాధించింది. నాలుగుమ్యాచ్‌ల్లో ఓటమి పాలుకాగా ఒక మ్యాచ్‌వర్షం కారణంగా ఫలితం రాలేదు. 13 పాయింట్లతో సిఎస్కే పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో ఉంది. వచ్చే మ్యాచ్‌ను ఢిల్లీకేపిటల్స్‌తో బుధవారం చెన్నైలో ఆడుతుంది.





# గంభీర్ పెద్దమనసు వెల్లడించిన రాహుల్‌శర్మ

**న్యూఢిల్లీ:** ఆర్సీబీ కెప్టెన్‌తో జరిగిన ఘర్షణతో వార్తల్లోకెక్కిన లక్నోజట్టు మెంటార్ గౌతమ్‌గంభీర్ పెద్దమనసు కూడా ఇటీవల వార్తల్లోకి వచ్చింది. గౌతమ్ గంభీర్ తమ కుటుంబానికిచేసిన సాయాన్ని భారత మాజీ క్రికెటర్ రాహుల్‌శర్మ వెల్లడించాడు. గతనెల తనకు ఎంతోకష్టంగా గడిచిందని, మా అత్తకు బ్రెయిన్ హ్యామరేజి వచ్చిందని, తనపరిస్థితి విషమంగా మారిందని, కష్టకాలంలో గంభీర్ అన్న సాయం చేసాడని వెల్లడించాడు. తక్కువసమయంలోనే బెస్ట్ న్యూరాలజిస్ట్ ఆసుపత్రిని అందించారని, మా అత్తకు విజయవంతంగా సర్జరీ జరిగిందని ఆమె ఇపుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని వివరించాడు. గౌతమ్ గంభీర్‌కు ఆయన పిఎ గౌరవ్ అరోరాకు ధన్యవాదాలని ఎంతోజాగ్రత్తగాచూసిన గంగారాం ఆసుపత్రికి వారిసిబ్బందికి ధన్యవాదాలని, శ్రద్ధతో చికిత్స అందించిన డాక్టర్ మనీష్ చుగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలని రాహుల్‌శర్మ వెల్లడించాడు. తనభార్య అత్తతోకలిసి దిగినఫోటోలను కూడా తన పోస్టులో షేర్‌చేసాడు.

# ప్లే ఆఫ్స్ రేసుకోసం పోటాపోటీ

## నేడు చేపాక్‌లో సిఎస్కే వర్సెస్ ఢిల్లీకేపిటల్స్



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరువగా ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. ఢిల్లీకేపిట ల్స్‌తో బుధవారం చెన్నై చేపాక్‌లో జరిగే మ్యాచ్‌లో ధోనీ సేన గట్టిపో టీ ఇచ్చేందుకు సిద్ధం అవుతోంది. వరుసగా రెండు ఓటముల తర్వాత ముంబయి ఇండియన్స్‌పై మంచి విజయం సాధించిన చెన్నై ఆరువిజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండోస్థానంలో ఉంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే చెన్నై చివరిమూడు మ్యాచ్‌ల్లోరెండింటిలో గెలవాలి. ఈనేప థ్యంలోనే ఢిల్లీకేపిటల్స్‌ను ఎలాగైనా ఓడించాలని ఆజట్టు భావిస్తోంది.

మరోవైపు వరుస పరాజయాల తర్వాత పుంజుకున్న ఢిల్లీ నాలుగు విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో చివరిస్థానంలో నిలిచింది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే ఆ జట్టుప్రతిమ్యాచ్ గెలవాల్సిందే. ఈమ్యా చ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలాగే సిఎస్కే జట్టు కాంబినేషన్‌పైనా చర్చ సాగుతోంది. మోకాలి గాయంతో జట్టుకు దూరం అయిన బెన్ స్టోక్స్ ఫిట్ అయ్యాడని అంచనా. స్టోక్స్ నెట్‌ప్రాక్టీస్ సెషన్‌కు సంబం ధించిన ఫోటోలు, విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే బెన్‌స్టోక్స్ జట్టులోకి తీసుకుంటే ఎవరిని పక్కనపెట్టాలనేది సిఎస్కేకు తలనొప్పిగా మారింది. బ్యాటింగ్‌కోచ్ మైక్ హస్సీకూడా ఇదేభావనతో ఉన్నాడు. బెన్‌స్టోక్స్ ఫిట్ అయినా ఆతడు బెంచ్‌కే పరిమితం అయ్యే ఛాన్స్ ఎక్కువ ఉంది.

తుదిజట్టులో ఆడుతున్న మోయిన్ ఆలీ, మతీష పతిరణ, మహేశ్ తీక్షణ, మిచెల్‌శాంట్నర్‌లు అద్భుతంగా రాణిస్తుండ టంతో బెన్‌స్టోక్స్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్‌లేదు. అలాగే ఈమ్యాచ్ లో అదనపు స్పిన్నర్‌తో బరిలోకి దిగుతోంది. సూపర్‌ఫామ్‌లో ఉన్న బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంట ఇమార్పులు ఉండే అవకాశం లేదు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అంబటిరాయుడు, తుషార్‌దేశ్‌పాండేలు ఉన్నారు. ముందుగా బౌలింగ్‌చేస్తే తుషార్‌దేశ్‌పాండే, బ్యాటింగ్‌చేస్తే అంబటి రాయుడు బరిలోకి వస్తారు. తుదిజట్టుపరంగా దేవాన్ కాన్వే, రుతురాజ్‌గైక్వాడ్, అజింక్యా రహానే, అంబటిరాయుడు, శివమ్‌దూబే, మొయిన్ ఆలీ, రవీంద్రజడేజా, మహేంద్రసింగ్‌ధోనీ, దీపక్‌చాహర్, మహీశ్‌తీక్షణ, మహీశ్‌పతిరణలుంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా తుషార్‌దేశ్ పాండే ఉంటాడని అంచనా.

# స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ స్వదేశానికి పయనం



**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌కు గట్టిషాక్ తగిలింది. ఆజట్టు స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ ఐపిఎల్ 16 సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఆర్చర్ ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో స్వదేశానికి తిరుగుముఖం పట్టాడు. ఆతడి స్థానంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ క్రిస్ జోర్డాన్‌ను జట్టులోకి తీసుకుంటున్నట్లు ముంబయి ఇండియన్స్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించింది. క్రిస్ జోర్డాన్‌తో ముంబయి రెండుకోట్లకు ఒప్పందం చేసుకుంది. అయితే ఈసీజన్‌లో ఆర్చరన ఆశించినమేకు రాణించలేకపోయాడు. ఐదు మ్యాచ్‌లు ఆడి 9.50 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. 2016లో ఐపిఎల్ అరంగేట్రంచేసిన క్రిస్ జోర్డాన్ వివిధ సీజన్లలో ఆర్సీబీ సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్‌కింగ్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్ల తరపున ఆడాడు. మొత్తం 28 మ్యాచ్‌లు ఆడి 9.32 ఎకానమితో 27 వికెట్లుతీసాడు. ముంబయి ఇండియన్స్‌పరంగా ఈసీజన్‌లో ఇప్పటివరకూ 10 మ్యాచ్‌లు ఆడ ఇదు విజయాలు ఐదు ఓటములతో పాయింట్లపట్టికలో ఎనిమిదోస్థానంలో ఉంది.

# భారత్ స్టాక్ మార్కెట్లలోకి రష్యా ఇన్వెస్టర్లు


**న్యూఢిల్లీ, మే 9:** ఉక్రెయిన్‌పై దాడి అనంతరం రష్యాపై అమెరికా, ఐరోపాలు ఆంక్షలు విధించడంతో, రష్యా ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు భారత స్టాక్ మార్కెట్ల వైపు అడుగులు వేస్తున్నారు. రష్యాకు చెందిన రెండు సంస్థలు సెబి నుంచి 3 విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పిఐ) లైసెన్సులు పొందడం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఎఫ్‌పిఐలుగా సెబి వద్ద నమోదైన ఈ సంస్థలు మాస్కో కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఆల్ఫా కేపిటల్ మేనేజ్‌మెంట్ కంపెనీ కేటగిరి-1, కేటగిరి-2 విభాగాల్లో, సెవోలాడ్ రోజనోవ్ కేటగిరి-1 విభాగంలో నమోదైనట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీస్ వద్ద లభ్యమవుతున్న గణాంకాల ఆధారంగా తెలుస్తోంది. పైగా వీటికి జారీచేసిన లైసెన్సులు మూడేళ్ల పాటు అంటే 2026 ప్రారంభం వరకు చెల్లుబాటు కానున్నాయి. కాగా భారత్‌లో పెట్టుబడుల కోసం రష్యా ఇన్వెస్టర్లు ఎఫ్‌పిఐ మార్గాన్ని ఎంచుకోవడం ఇదే మొదటిసారి. సాధారణంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మార్గానికే వీళ్లు ప్రాధాన్యమిస్తుంటారు. పెట్టుబడులు పెట్టేందుకు భారత మార్కెట్ల వైపు రష్యా ఇన్వెస్టర్లు దృష్టిసారిస్తుండడం, కొత్త ఆర్థిక పరిణామాలకు దారి చూపొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డాలరుకు ప్రత్యామ్నాయ కరెన్సీపై విస్తృతంగా చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో రష్యా ఇన్వెస్టర్లు, సంస్థలు భారత కేపిటల్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టేందుకు యోచన చేస్తుండడాన్ని కూడా అదే కోణంలో చూడాల్సి ఉంటుందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ముఖ్య పెట్టుబడుల



వ్యూహకర్త వి.కె.విజయకుమార్ చెబుతున్నారు. పెట్టుబడుల పరంగా భౌగోళిక వైవిధ్యం ఉండడం కూడా భారత్‌కు మంచిదేనని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే అదానీ షేర్లలో ఎఫ్‌పిఐలు పెట్టుబడుల వ్యవహారం తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వెల్లడి నిబంధనలను సెబి మరింత కఠినం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

# బెంగళూరులో ఫాక్స్‌కాన్ స్థల సేకరణ

**బెంగళూరు, మే 9:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ బెంగళూరు శివారులో పెద్ద మొత్తంలో స్థలాన్ని కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని కంపెనీ లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీకి తెలియచేసింది. చైనా వెలుపలకు తయారీ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఫాక్స్‌కాన్ భారత్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయం విదితమే. ఆపిల్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను చేపడుతన్న ప్రధాన కంపెనీల్లో ఫాక్స్‌కాన్ ఒకటి. ప్రస్తుతం ఈ కంపెనీ కార్యకలాపాలు చైనాలో కేంద్రీకృతమై ఉన్నాయి. కానీ అక్కడ తలెత్తిన వివిధ సమస్యల వల్ల తయారీని ఇతర దేశాలకు విస్తరిస్తోంది. భారత్‌లో వ్యాపార విస్తరణకు అపార అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్న ఆపిల్ కూడా ఇక్కడి మార్కెట్‌పై దృష్టిసారించింది. బెంగళూరు ఎయిర్‌పోర్టుకు సమీపంలో ఉన్న దేవణహళ్లి ప్రాంతంలో 1.2 మిలియన్ చదరపు మీటర్ల స్థలాన్ని ఫాక్స్‌కాన్ కొనుగోలు చేసింది. దీని కోసం అనుబంధ సంస్థ ఫాక్స్‌కాన్ హాన్ హాయ్ టెక్నాలజీ ఇండియా మెగా డెవలప్‌మెంట్ దాదాపు రూ.300 కోట్లు చెల్లించినట్లు తెలిసింది. మరోవైపు వియత్నాంలోనూ ఫాక్స్‌కాన్ 4,80,000 చదరపు మీటర్ల స్థలం కొనుగోలు చేసింది. త్వరలోనే రాష్ట్రంలో కొత్త తయారీ కేంద్రంలో ఆపిల్ తమ ఐఫోన్లను తయారు చేయనుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మార్చిలో ప్రకటించిన విషయం విదితమే.



# హెచ్‌ఎస్‌బిసి బ్యాంకుపై ఆర్‌బిఐ భారీ జరిమానా..

**న్యూఢిల్లీ, మే 9:** నిబంధనలు పాటించని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపిస్తూ ఉంటుంది. ఇటీవల కొన్నింటిపై అపరాధ రుసుము విధించగా, మరికొన్నింటి లైసెన్సులు రద్దుచేసింది. తాజాగా హెచ్‌ఎస్‌బిసికి కేంద్ర బ్యాంకు వాత పెట్టింది. ఈ మేరకు భారీగా ఫైన్ కట్టాలని ఆదేశించింది. భారతీయ నిబంధనలను పాటించనందుకు హెచ్‌ఎస్‌బిసిపై రూ.1.73 కోట్ల జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సేవల్లో లోపాలపై ఆధారపడి ఈ చర్య తీసుకున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. మార్చి 31, 2021 నాటికి ఆ బ్యాంకు ఆర్థిక స్థితి, రిస్క్ అసెస్‌మెంట్ రిపోర్ట్ తయారు చేసేందుకు జరిపినప్పుడు దీనిని గుర్తించినట్లు పేర్కొంది. బకాయిలు లేని వివిధ క్రెడిట్ కార్డులకు సంబంధించి మొత్తం నాలుగు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు హెచ్‌ఎస్‌బిసి తప్పుడు సమాచారం అందించినట్లు ఆర్‌బిఐ గుర్తించింది. తద్వారా రిజర్వ్ బ్యాంకు నిబంధనలను అతిక్రమించినందుకు ఈ బ్యాంకుపై చర్యలకు ఉపక్రమించింది. దీని గురించి లోతైన దర్యాప్తు కోసం బ్యాంకుకు నోటీసు కూడా ఇచ్చినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సిఐసి నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎందుకు జరిమానా విధించకూడదో కారణం



చెప్పాలని హెచ్‌ఎస్‌బిసికి ఆర్‌బిఐ నోటీసులు పంపింది. అందుకు అది ఇచ్చిన సమాచారం, వ్యక్తిగత విచారణ సమయంలోని మౌఖిక సమర్పణలను పరిగణలోని తీసుకున్న తర్వాత, నగదు పెనాల్టీ విధించాలని నిర్ధారణకు వచ్చింది.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నానికి ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి మళ్లాయి. మరోవైపు



ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్ వంటి దిగ్గజ షేర్లు నష్టపోవడం కూడా మార్కెట్లను కలవరపెట్టింది. చివరికి సెన్సెక్స 2.92 పాయింట్ల స్వల్ప నష్టంతో 61,761.33 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 1.55 పాయింట్ల స్వల్ప లాభంతో 18,265.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఐసిఐసిఐబ్యాంకు, సన్ ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భవిష్యత్తు వృద్ధిపై మెరుగైన అంచనాల నేపథ్యంలో జిందాల్ పాలీ ఫిల్మ్స్ లిమిటెడ్ షేరు ఇంట్రాడేలో రూ.740 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 9.63 శాతం పెరిగి రూ.696.75 వద్ద నిలిచిందిద. గణేశ్ హౌసింగ్ కార్పొరేషన్ బోర్డు ఒక్కో షేరుపై రూ.2.40 డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో కంపెనీ షేరు 8శాతం వరకు పెరిగింది. చివరికి ఎన్‌ఎస్‌ఇలో 4.41 శాతం పెరిగి రూ.362.00 వద్ద నిలిచింది.

# లింక్డ్‌ఇన్ 716 మంది తొలగింపు

**ముంబై, మే 9:** అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితులు చాలా డైనమిక్‌గా మారాయి. మైక్రోసాఫ్ట్ యాజమాన్యంలోని జాబ్స్ సెర్చ్ యాప్ లింక్డ్‌ఇన్ తాజాగా ఉద్యోగుల తొలగింపును ప్రకటించింది. జాబ్ సెర్చ్ దిగ్గజం లింక్డ్‌ఇన్ దాదాపు 716 మంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించింది. ఇదేసమయంలో అమెరికాకంపెనీ చైనా-ఫోకస్డ్ జాబ్ అప్లికేషన్‌ను మూసివేయడానికి సిద్ధమైంది. బలహీనపడుతున్న ప్రపంచ ఆర్థిక దృక్పథం, డిమాండ్ తగ్గుదల మధ్య తాజా నిర్ణయం వెలువడింది. లింక్డ్‌ఇన్‌లో దాదాపు 20వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. గతసంవత్సరం ప్రతి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం పెరిగినప్పటికీ, దాని మాతృసంస్థ మైక్రోసాఫ్ట్‌తో సహా కార్మికులను తొలగించడంలో ప్రధాన సాంకేతిక సంస్థల హోస్ట్‌లోచేరింది. ఇది దాదాపు 3.5 శాతం ఉద్యోగాల కోతలకు దారి తీసింది. కార్యక్రమాలను క్రమబద్ధీకరించడంతో పాటు నిర్ణయాలు వేగవంతం చేసేందుకు తగిన రూట్ ఏర్పాటు చేస్తామని సిఇఒ ర్యాన్ రోస్లాన్స్కీ ఉద్యోగులకు లేఖ ద్వారా తెలిపారు.

# వాణిజ్యం

# గో ఫస్ట్‌పై కేంద్ర మంత్రి క్లారిటీ..

**ముంబై, మే 9:** డబ్బు కొరతతో నేలకొరిగిన గోఫస్ట్ విహంగాలను తిరిగి గాల్లోకి తీసుకొచ్చేందుకు వాడియా గ్రూప్ ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ప్రభుత్వం నుంచి ఏ చిన్న సాయం అందినా తాము తిరిగి సేవలను పునరుద్ధిస్తామని కంపెనీ సిఇఒ ఇటీవల ధీమాగా తెలిపారు. అయితే ఎయిర్‌లైన్ ఆశలు అడియాశలుగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈవ్యవహారంపై కేంద్ర సహాయమంత్రి వికె సింగ్ తాజాగా స్పందించారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీతో ఇంజిన్‌ల సరఫరా సమస్యను పరిష్కరించే వరకు నగదు కొరతతో ఉన్న గోఫస్ట్ ఎయిర్ లైన్స్‌కు ప్రభుత్వం బెయిలౌట్ చేసే అవకాశం లేదని వెల్లడించారు. నగదు కొరతతో విమాన సేవలను అకస్మాత్తుగా రద్దు చేస్తున్నట్లు కంపెనీ గతవారం ప్రకటిస్తూ స్వచ్ఛందంగా దివాలా కోసం ఎయిర్‌లైన్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. కంపెనీ ఎదుర్కొంటున్న తాజా పరిస్థితులకు ఇంజిన్-మేకర్ ప్రాట్ అండ్ విట్నీని నిందించింది. లోపభూయిష్ట ఇంజిన్‌ల కారణంగా 54 ఎయిర్‌బస్ ఎ320 నోయిస్ విమానాల్లో 50శాతం గ్రౌండింగ్ అయ్యాయని గో ఫస్ట్ ఆరోపించింది. ఈ సంక్షోభ సమయంలో విమానాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు లీజర్లు కోర్టును ఆశ్రయించినందున ఎయిర్‌లైన్ దివాలా పిటిషన్‌పై ఉత్తర్వులు జారీచేయాలని గో ఫస్ట్ లాయర్లు ట్రిబ్యునల్‌కు తెలిపారు. ఈ వివాదం కొనసాగుతుండగా విమాన టిక్కెట్ల విక్రయాన్ని కంపెనీ వెంటనే



నిలిపివేయాలని డిజిసిఎ కంపెనీకి నోటీసులు జారీచేసింది. అయితే గోఫస్ట్ విమానాలను త్వరగా తిరిగి ప్రారంభించలేక పోతే కంపెనీ తన స్లాట్లను కోల్పోవచ్చని తెలుస్తోంది.

# మ్యాన్‌కైండ్ ఐపిఒ భేష్..

**ముంబై, మే 9:** చాలా కాలంగా మార్కెట్లలో మంచి ఐపిఒ కోసం ఎదురు చూసిన ఇన్వెస్టర్లకు మంచి కాలం వచ్చింది. ప్రఖ్యాత దేశీయఫార్మా సంస్థ మ్యాన్‌కైండ్ ఐపిఒ మంగళవారం స్టాక్‌మార్కెట్లోకి అడుగు పెట్టింది. మ్యాన్ కైండ్ ఫార్మా ఐపిఒలో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు మంచి రాబడులను పొందారు. ఈ స్టాక్ బిఎస్‌ఇలో రూ.1300 వద్ద లిస్ట్ అయింది. అంటే షేర్లు మార్కెట్లో దాదాపు 20శాతం ప్రీమియం ధరకు ట్రేడింగ్ ప్రారంభించాయి. మధ్యాహ్నం సమయంలో స్టాక్ ధర రూ.1,375 వద్ద ఉంది. అలాగే ఇంట్రాడేలో గరిష్ట ధర రూ.1,414కు చేరింది. ఐపిఒ ప్రైస్ బ్యాంక్ గమనిస్తే ఒక్కో షేరు ధర రూ.1,026 నుంచి రూ.1,080గా ఉంది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఒక్కో షేరుపై ఐపిఒలో స్టాక్స్ పొందిన ఇన్వెస్టర్లు రూ.295 లాభం పొందారు. దీనికి ముందు 2020లో గ్లాండ్ ఫార్మా కంపెనీ రూ.6,480 కోట్ల ఐపిఒ ఫ్లోట్ చేయగా, ఆ తర్వాత ఫార్మా రంగంలో వస్తున్న అతిపెద్ద ఐపిఒగా మ్యాన్ కౌండ్ నిలిచింది. ముఖ్యంగా అర్హత కలిగిన సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి బలమైన ప్రతిస్పందన లభించడంతో ఐపిఒ విజయవంతం అయింది. దాదాపు 50 రెట్లు అధికంగా బిడ్డింగ్ జరిగింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.4,326 కోట్లను సమీకరించింది. ఈ ఐపిఒలో సిపిపిఐబి, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, గోల్డ్‌మన్ శాచ్స్, ఫిడిలిటీ, బ్లాక్‌రాక్, జిఐఎస్, నోమురా వంటి 16 మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ ఫార్మా ఐపిఒలో ఆసక్తిని కనబరిచాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Superior Printers (P) Ltd. and published at plot No. 4 - 40/1, Alugunoor, Karimnagar-505527, Ph:2223355, 2277034, 35, FAX:2277036 ; Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2001/7563.Postal Licence Regd. No. H/KAR/89/12-14

# జిల్లా ఖ్యాతిని చాటిన ఇంటర్ విద్యార్థులు

**-ఎంపీసీలో నిఖిల్, బైపీసీలో రోహిణి**

**-990 మార్కులతో రోహిణి (బైపీసీ) రాష్ట్రంలోనే ప్రభుత్వ కళాశాలలో ప్రథమ స్థానం**

**-విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త ::

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళశారం ప్రకటించిన ఇంటర్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఖమ్మం జిల్లా విద్యార్థులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అభినందించారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఖమ్మం నగరం పాకబండ బజార్‌కు చెందిన ఏఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని 990 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాను తొలిస్థానంలో నిలిపిందన్నారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన నిఖిల్ (ఎంపీసీ) 984, ఖమ్మం నగరం పాకబండ బజార్‌కు చెందిన ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని రోహిణి (బైపీసీ) 990 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రభుత్వ కళాశాలలో ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రోహిణిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు పరీక్షల్లో మంచి ప్రతిభను కనపరచడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రతిభ ఏ ఒక్కరి సొంతం కాదని, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని మంత్రి పేర్కొనారు. గురువులు చెప్పిన విషయాలను అనుసరించి సమయాన్ని వృధా చేయకుండా చదివితే విజేతలుగా నిలుస్తారని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు నిరూపించాలని అన్నారు. ఖమ్మం



జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటిన విద్యార్థులను ఉత్తమ విద్యార్థులకు తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయులను, సిబ్బందిని ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు కృషితో పట్టుదలతో ఉన్నతమైన విజయాలను సాధిస్తూ కన్న తల్లిదండ్రులకు పుట్టి పెరిగిన గ్రామాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో వెనుకబడిన జిల్లాగా పిలిచేవారని, కానీ నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత అన్ని రంగాల్లో దూసుకుపోతుందని, ముఖ్యంగా విద్యారంగంలో ఈ ప్రాంత విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారని తెలిపారు. ఇంటర్ విద్యా వ్యవస్థపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్లే ఈ సారి గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా మార్కులు సాధించి టాపర్‌లుగా నిలిచారని అన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్‌టియు అనుబంధ రిజిస్ట్రేషన్ నెంబర్ హెచ్ 74 ఖమ్మం ఐఎఫ్‌టియు ఆఫీస్‌లో జరిగింది. ఈ సమావేశానికి ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వెంకన్న, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని, నిర్మాణ కార్మికులకు సరైన భ్రత లేదని, భవన నిర్మాణ కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని, నిర్మాణ కార్మికులకు 50 సంవత్సరాలు దాటిన వారికి నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, లేబర్ ఆఫీసులో పెండింగ్ క్లెయిమ్స్ క్లియర్ చేయాలని, భవిష్యత్తులో నిర్మాణ కార్మికుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. వేముల ఉపేందర్, ఎం.మహేష్, పసుపులేటి నరసింహారావు, జి.లింగయ్య, వెంకట్రావు, తిరపయ్య, వెంకట నరసయ్య, రాకేష్, ఆదెప్పు కోటేశ్వరరావు, ప్రభాకర్, దుర్గారావు, వీరబాబు, ఖమ్మం ఏరియా కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 40, 42వ డివిజన్‌లో మంగళవారం సుడా నిధులు రూ.40లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దాదే అమృతమ్మ సతీష్, పాకలపాటి విజయ నిర్మల శేషగిరి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్, సిరాజ్, జని, హమీద్, యౌసఫ్, ఖజాబి, మజీద్, యాసిన్, గౌస్, అర్షద్, అహ్మద్, గోపి, నరేష్, 40,42 డివిజన్ల కార్యకర్తలు, మహిళలు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, డీఈ స్వరూప రాణి, ఏఈ నవ్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**-36వ డివిజన్‌లో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్, డీసీసీబీ బ్యాంకు చైర్మన్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్ డిసిసిబి బ్యాంక్ కార్యాలయం నందు డిసిసిబి బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కంటి వెలుగు



కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని 36వ డివిజన్ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం ఉచితంగా అందించే కళ్లద్దాలను అర్హులందరూ పొందాలని కోరారు. అవసరమైన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు చేయాలనే సదుద్దేశంతో సరికొత్త పథకాన్ని కేసీఆర్ రూపొందించి భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోరపెల్లి శ్వేత, స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ రాంబాబు, బిజెసివ్ బ్యాంక్ సీఈఓ వీరబాబు, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ లోహిత, డాక్టర్ అరుణ్‌కుమార్, డాక్టర్ పవన్‌కుమార్, కొత్త వెంకటేశ్వర్లు అడ్వకేట్, కన్నం ప్రసన్న కృష్ణ, డివిజన్ నాయకులు, డివిజన్ సెక్రెటరీ పిల్లుట్ల కృష్ణ, డివిజన్ మహిళ సహాయ కార్యదర్శి తాళ్లూరు శైలజ, కంటి వెలుగు వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఓటుకు ఆధార్‌లింక్‌ను అనుసంధానం చేసుకోండి

**-మున్సిపల్ కమీషనర్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



చీఫ్ ఎలెక్టోరల్ అధికారి హైదరాబాద్ ఆదేశాల ప్రకారం ప్రతివారం రాజకీయ పార్టీ నాయకులతో నిర్వహించవలసిన సమావేశం కమిషనర్ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షతన మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలో వివిధ జిల్లా స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఇప్పటివరకు ఓటరు జాబితాలలో జరిగిన చేర్పులు, మార్పులు, తొలగింపులపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమీషన్ మాట్లాడుతూ.. 112 ఖమ్మం నియోజకవర్గంలో 3,08,408 మంది ఓటర్లుగా నమోదు కాబడినారని తెలియజేస్తూ వారిలో 48% మంది పురుష ఓటర్లని, 51% మంది మహిళా ఓటర్లని, మిగిలిన 1% వాళ్ళు ఇతరులని తెలియజేశారు. అదేవిధంగా నేటి వరకు ఫారం-6, 6ఎ, 7, 8 ద్వారా అందిన దరఖాస్తు వివరాలు తెలియజేస్తూ, ప్రతి ఓటరు కూడా స్వచ్ఛందంగా తన ఓటుకు ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని కోరారు. ఈ విషయంలో ఏమైనా సందేహములు ఉంటే సంబంధిత బూత్ లెవల్ అధికారిని సంప్రదించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసిల్దార్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ పాల్గొన్నారు.

## కామ్రేడ్ రామారావు ఆశయాలకు కొనసాగిద్దాం

**-అరుణోదయ ఖమ్మం జిల్లా కమిటీ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

లెనిన్ నగర్ సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీ ఆఫీసులో మంగళవారం అరుణోదయ రామారావు నాలుగో వర్ధంతి వేడుకలు నిర్వహించి, రామారావుకు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పరకాల నాగన్న మాట్లాడుతూ.. భౌతికంగా మన నుండి దూరమై నాలుగేళ్ళు అయింది కానీ రామారావు రాగాల ఆలాపన అనునిత్యం మనల్ని మేలుకొలుపుతూనే ఉందని, ప్రజల ఆకలికేకలను జీవిత గాథల్ని కళారూపాలుగా మలచి ఆడి పాడిన చైతన్య గొంతుక రామన్నది అని ఆయన అన్నారు. సామాజిక మార్పు కోసం తన స్వరాన్ని అంకితం చేశాడు. సాంస్కృతిక రంగంలో సమాజ మార్పు ఆకాంక్షించే కవి కళాకారులను సమీకరించి దిక్కారస్వరాలతో శంఖారావం పూరించడమే రామారావుకు నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కిషన్ నాగేశ్వరరావు, మురళీ మోహన్‌రావు, పటేల్ సందీప్, లక్ష్మి, ఉపేందర్, మణికంఠ, చలపతి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి పేదలకు గొప్పవరం

**-లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ రేగా**



సారపాక, ప్రభాతవార్త:

బూరంపహాడ్ మండలం సారపాక పట్టణంలోని తాళ్ల గోమ్మూరు రైతు వేదిక నందు మండలానికి చెందిన సిహెచ్.లక్మి రూ.60వేలు, కే.ఆదినారాయణ రూ.42వేలు, రమేష్‌బాబు రూ.60వేలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన మొత్తం రూ.లక 62 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యకుడు రేగా కాంతారావు లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా అందజేయం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది అన్నారు. పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సంకేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బూరంపహాడ్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఓ సాధారణ వ్యక్తిలా టీ స్టాల్‌లో టీ తాగుతూ దర్శనమిచ్చిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు రూరల్,మే 09 ప్రభాతవార్త:



మణుగూరు పట్టణం మంగళవారం సాయంత్రం వేళ ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే రేగాకాంతారావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తతో కలిసి సురక్షాబస్టాండ్ నుండి అంబేడ్కర్ సెంటర్ వరకు కాలినడకన అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ..ప్రజా సమస్యలను తెలుసుకుంటూ కలియ తిరిగారు. పట్టణంలోని ఓ టీస్టాల్ వద్ద సామాన్య పౌరుడిలా చాయ్ తాగుతూ కనిపించారు.

## మండు టెండలో ఐకేపి వీవోఏల నిరవధిక ర్యాలీ,సమ్మె

మణుగూరు రూరల్,మే 09 ప్రభాతవార్త:




తమ న్యాయమైన సమస్యలు పరిష్కారించాలంటూ గత 23 రోజులుగా ఐకేపి వివోఏలు మండుటెండలో ఎండకు ఎండుతూ.వర్షానికి తడుస్తూ మణుగూరు ఎంపిడివో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. సమ్మెలో భాగంగా మంగళవారం సమ్మెశిబిరం నుండి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ ఎం.సౌజన్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐకేపి వివోఏల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనుగోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అదికారుల బెదిరింపులు,అసత్యప్రచారాలు, ఆటంకాలు కలిగిస్తున్న ఐకేపి వీవోఏల సమ్మె విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26000 ఇప్పించాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వలన్నారు. వివోఏలపై మహిళా సంఘాల ఒత్తిడి ఉన న్నందున సంఘాలకు విఎల్ఆర్,అభయహస్తం డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ఈ ర్యాలీలో రమేష్,స్రవంతి,చాందిని,లలిత, ధనలక్ష్మీ వివోఏలు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు, పూలమాలలతో అలంకరించి మేళతాళాలు డప్పు వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవాలయ ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

పినపాక ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఇంటర్ పరీక్ష ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. మండల కేంద్రంలో గల పినపాక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు వివరాలను ప్రిన్సిపాల్ శేషుబాబు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాలలో జనయ్ 444, ఇమ్రాన్ 441, సాహితీ 431, బైపీసీలో రమ్యశ్రీ 379, సాయిచరణ్ 355, సీఈసీలో శివ 289, హెచ్ఈసీలో రాకేష్ 280 సాధించగా ద్వితీయ సంవత్సరం సంబంధించిన ఫలితాలలో ఎంపీసీ గ్రూప్‌లో అభిషేక్ 968, సిహెచ్.మనోజ్ 961, ప్రణీత్ 936 మార్కులు, బైపీసీ గ్రూప్‌లో నిరీష 964, శైలజ 890 మార్కులు, సీఈసీ గ్రూప్‌లో చరిష్మా 759, హెచ్ఈసీ గ్రూప్‌లో సంతోష్ 951 మార్కులు సాధించారని ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల తరపున శుభాకాంక్షలు తెలిపారు.

## అదుపు తప్పిన బొలేరో వాహనం

**-ముగ్గురు మృతి**

చర్ల ప్రభాతవార్త:



చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని అవుపల్లి నుండి జగ్దల్‌పూర్ బొలెరో వాహనంలో ఓ వివాహ కార్యక్రమానికి వెళ్తుండగా కిలేపాల్ గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద వాహనం అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో బొలెరో వాహన ంలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలు మృతి చెందారు. ఆవుపల్లి గ్రామానికి చెందిన జాడి బాబురావు కుటుంబం గత కొన్నేళ్లుగా చర్ల పట్టణంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. వ్యాపారంతో పాటు తన కున్న లారీలను కిరాయికి తిప్పుకుంటు జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో బంధువుల వివాహానాకి వెళ్తు తమ కుటుంబ సభ్యులు మృత్యు ఒడిలోకి చేరుకోవడంతో అవుపల్లి చర్లలోని రైస్ పేట విషాదచాయలు అలుముకున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో వెనుకనే మరో వాహనంలో బాబురావు ఉన్నట్లు తెలిసింది.



## ప్రభుత్వం ఇసుక ర్యాంపు రేగుబల్లి గ్రామస్తులకు చెందాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని రేగుబల్లి గ్రామసమీపంలో గోదావరి నది ఒడ్డున ఉన్న ఇసుక ర్యాంపును రేగుబల్లి గ్రామస్తులకు చెందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామంలో ఆ సంఘ సమావేశం మంగళవారం జరిగింది. రేగుబల్లి ఇసుక ర్యాంపును రామారావుపేటకు చెందిన వారికి అప్పజెప్పడం ఏమిటని స్థానికంగా ఉన్న గ్రామస్తులకు ర్యాంపు నిర్వహణ బాధ్యతలు అప్పగించి రేగుబల్లి పేదలను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంబంధిత విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెట్టి వెంకటేశ్వర్లు, జక్క భిక్షం, వన్నాల రవి, వన్నాల జోగారావు, సావిత్రి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో హార్వెస్ట్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం విద్యా విభాగం, మే 09, ప్రభాతవార్త :



ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్స రానికి మంగళవారం వెలువడిన ఫలితాలలో హార్వెస్ట్ విద్యార్థినీ, విద్యార్థులు అగ్రశేణిలో ఫలితాలు సాధించినట్లు హార్వెస్ట్ కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఎంపిసి విభాగంలో 988 మార్కులు సాధించి అగ్ర స్థానంలో నిలిచిందని కళాశాల క రస్పాండెంట్ వి. రవి మారుత్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎ. భాను ప్రసాద్ 985, టి. సాయికేతన్ రెడ్డి 978, ఎ. హర్షితన 975, టి. ఆకాంక్ష 969, జి. గణేష్‌రెడ్డి 967, ఎంపిసి విభాగంలో ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి గ్రూఫ్ నుండి ఎం. చంద్రసిద్దార్థ 459 మార్కులు,ఇ. గణేష్ 499 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు. ఎం. నాగఫతి 451, ఎం. వంశీ 454, ఎన్. సంధ్య 454,తదిరత విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు కళాశాల యాజమాన్యం అభినందించారు.




# కేసీఆర్ ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలి: ఎమ్మెల్యే హరిప్రియ

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్





హరిప్రియ అన్నారు. ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం సమీపంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల సమీపంలోని ఎస్ఎస్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామ గ్రామాన బీఆర్ఎస్ అభిమానులు ఎంతో మంది ఉన్నారని, కొంత మది ఎక్కడి నుంచో ఇక్కడికి వచ్చి స్వార్థ పూరిత రాజకీయాలకు తెరలేపుతూ కాకమ్మ కబుర్లు చెబితే నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరన్నారు. బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను విమర్శించే వారిని నిగ్గదీసి అడగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విమర్శిస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. జాతీయస్థాయిలో అబికి బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్‌ను, బీఆర్ఎస్ పార్టీగా మార్చి దేశ స్థాయిలో ప్రబంజనం సృష్టిస్తున్నారన్నారు. రైతులకు రైతు బీమా, రైతుబంధు, ఎకరాకు రూ.10 వేల పెట్టుబడి సాయం, ఉచిత కరెంట్, అందిస్తూ రైతును తెలంగాణలో రాజుగా చేయడం సీఎం కేసీఆర్ ఘనత అన్నారు. నిరుపేదింట ఆడపడుతులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లతో అంగరంగ వైభవంగా కల్యాణం చేసుకునేందుకు రూ.లక్ష ఇచ్చి పెండ్లి కానుకగా అందిస్తున్నారు అన్నారు. కంటి వెలుగు యావత్తు దేశానికే ఆదర్శంగా మారిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా కొన్ని కొట్లాది మంది కంటి పరీక్షలు చేయించుకుని కళ్లద్దాలు, కంటి శస్త్ర చికిత్సలు, ఐడ్రాప్స్ లాంటివి తీసుకుని లబ్ది పొందారన్నారు. నేడు ప్రతి గ్రామాల రూపవురేఖలు మారిపోతున్నాయన్నారు. ప్రయాణించేందుకు సీసీ రోడ్లు, రాత్రి వేళల్లో వీధిలైట్లు, తాగునీరు అందించేందుకు ప్రతి ఇంటికి నాల్లా కనెక్షన్, వీధులు పరిశుభ్రంగా ఉండేందుకు డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలు, పచ్చని చెట్లు, రైతు వేదికలు తదితర



వాటితో తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా మారాయన్నారు. కొంతమంది తనను అప్రతిష్ట పాలు చేసేందుకు బురద జల్లుతున్నారని, అలాంటి వారికి బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు ముందు భారీ మోటార్ సైకిల్ ప్రదర్శనతో ఇల్లెందు పట్టణం నుంచి సభాస్థలికి చేరారు.

# సింగరేణి ఉద్యోగులకు ఉచిత బీమా సౌకర్యం : జీఎం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి సంస్థలో పనిచేసే అధికారులు, ఉద్యోగులు తమ బ్యాంకు అకౌంట్‌లను కార్పోరేట్ శాలరీ ఎకౌంటుగా మార్చుకోకుండా ఉన్నట్లైతే వెంటనే కార్పోరేట్ శాలరీ ఎకౌంటుగా మార్చుకోవాలని ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎంషాలేమురాజు తెలిపారు. మంగళవారం ఆయన జీఎం కార్యాలయంలో మాట్లాడుతూ కార్పోరేట్ శాలరీ ఎకౌంట్‌గా మార్చుకోవడం ద్వారా రూ. 40 నుంచి రూ.62 లక్షల ప్రమాద బీమా పొందవచ్చని తెలిపారు. ఈ స్కీం అమలు కావాలంటే తమ శాలరీ ఎకౌంటును కార్పోరేట్ సాలరీ ఎకౌంట్‌గా మార్చుకోవాలని అలా మార్చుకున్న ప్రతి ఉద్యోగి బ్యాంకు ద్వారా అమలులో ఉన్న ప్రమాద బీమా వర్తిస్తుందని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి పథకం ప్రకారం రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందని, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి పథకం ప్రకారం రూ.40 లక్షల నుంచి 62 లక్షల వరకు ప్రమాద బీమా వస్తుందని ఇతర బ్యాంకు ఎకౌంట్లు కలిగిన వారికి వారి బ్యాంకు ప్రమాద బీమా పథకాలు వర్తిస్తాయన్నారు. ఎవరైతే తమ అకౌంట్లను కార్పోరేట్ శాలరీ ఎకౌంట్‌గా మార్చుకొని వారికి మాత్రమే ఎటువంటి ప్రమాద బీమా పథకాలు వర్తించదని తెలిపారు. ప్రతి ఉద్యోగి తమ బ్యాంకు ఎకౌంటు కార్పోరేట్ శాలరి ఎకౌంటుగా మార్చుకోవడం, తమ కుటుంబ సభ్యుల సంక్షేమం



దృష్ట్యా ఒక బాధ్యతగా భావించాలని, తమ జీతం పొందుతున్న బ్యాంకుకు వెళ్లి తమ ఎకౌంట్ కార్పోరేట్ శాలరీ ఎకౌంటుగా మార్చమని ఒక దరఖాస్తు ఇస్తే సరిపోతుందని వ్యాంకు వారు తక్షణమ కొన్ని సౌకర్యాలు, రాయితీలు కూడా ఉన్నాయని, ఉద్యోగులకు ఇంకా ఏమైన వివరాలు కావాలంటే ఏరియాలోని ఏటీబీ సెల్ వారిని సంప్రదించి సహాయం పొందొచ్చని జీఎం తెలిపారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లెందులోని సింగరేణి జీఎం కార్యాలయం ముందు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు దేవరకొండ శంకర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బంధం నాగయ్యలు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సింగరేణి వ్యాప్తంగా సుమారు 18 రోజులు సమ్మె చేసిన సందర్భంగా సింగరేణి యాజమాన్యం అంగీకరించినటు వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 22 ను తక్షణమే అమలు చేయాలని, సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను 1990 అగ్రిమెంట్ ప్రకారం పర్మినెంట్ చేయాలని, హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని, ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట కార్మికుల పీఎఫ్ వివరాలు తెలపాలన్నారు. ఏ సంవత్సరానికి, ఆ సంవత్సరం అప్‌డేట్ చేయాలని, ఇటీవల ఐటీ శాఖా మంత్రి కేటీఆర్ పారిశుద్ధ్య కార్మికులకు రూ.వెయ్యి వేతనాలు పెంచుతూ ప్రకటించారని గుర్తు చేశారు. అట్టి వేతనాలు సింగరేణిలో



పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంట్రాక్టు కార్మికుల పక్షాన ఏఐటీయూసీ నిలబడి ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, సీపీఐ మండల కార్యదర్శి ఉడత ఐలయ్య, టీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ కృష్ణ, శంషుద్దీన్, రవిశంకర్, సుమన్, లింగన్న, కనకతార, ఎల్లమ్మ పాల్గొన్నారు.

# మినీ మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని ములుగు పట్టణ కేంద్రంలో జరిగిన మినీ మహానాడు కార్యక్రమానికి ఇల్లెందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో పట్టణ, మండల నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవ నినాదాన్ని చాటిన అన్న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో శ్యామ్ తివారి, కారు నర్సన్న, చందావత్ రమేష్‌బాబు, మాటేలా రత్నాకర్, వేమూరి సల్మాన్‌రాజ్,



పెట్యాల శ్రీను, జానీ, కంది రవి, సింగు రమేష్, గోపాలరావు, ముత్యాల రమేష్, జబర్ పాల్గొన్నారు.

# వీఓఏలకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ప్రదర్శన



**టేకులపల్లి, ప్రభాతవార్త:** గత ఇరవై మూడు రోజులుగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఐకేపీ వీఓఏలు నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటుందని వీఓఏలకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని సీఐటీయూ ఇల్లందు ప్రాంతీయ కన్వీనర్ అబ్దుల్ నబి ప్రభుత్వంను డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం నుండి బోడ్ ఎక్స్ రోడ్ సెంటర్ వరకు దాసరి చంద్రకళ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఆనంతరం మాట్లాడారు. ఐకేపీ పథకాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి ఆర్థిక స్థితిగతులను మార్చే వీఓఏలను ప్రభుత్వం ఆర్థాకలితో ఉంచుతుందని,ఐడీ కార్డులు, ఇన్సూరెన్స్, ఎస్ హెచ్‌జీల సభ్యులకు వడ్డీ లేని రుణాలను, అభయహస్తం డబ్బులు చెల్లించాలనే డిమాండ్లతో న్యాయ పోరాటం చేస్తున్న వీఓఏల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలకు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చిందని ఆ పిలుపులో ఎస్ హెచ్ జీ సభ్యులను భాగస్వామ్యం చేస్తామని, కార్మిక సంఘాలు గ్రామస్థాయి ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో గౌసియా, జయా, శిరోమణి, మంగీలాల్, రాజు, విజయ, కోటేశ్వరి, స్వప్న, సులోచన, సునిత, నాగమణి, ప్రమీల, రోజా, సంధ్య, రాజేశ్వరి, శిరిష, స్వరూప, శాంతి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ద్వితీయ ఉత్తీర్ణత 75శాతం



**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 75శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. కల్పన మంగళవారం తెలిపారు. టేకులపల్లి జూనియర్ కళాశాలలో మార్చి 2023 నిర్వహించబడిన పరీక్షలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 89మంది పరీక్షలకు హాజరు కాగా 67మంది ఉత్తీర్ణులై 75శాతం సాధించినట్లు, ప్రథమ సంవత్సరం 90మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 47మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 49శాతం సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న మేకల అభినయ ఎంపీసీ 1000/955 మార్కులు సాధించి కళాశాలలో అగ్రస్థానంలో నిలిచి మండల టాపర్గా ఉన్నట్లు తెలిపారు. ప్రథమ







సంవత్స ఫలితాలలో ఎంపీసీ ఇస్లావత్ ప్రదీప్ 470/425 ప్రథమ సంవత్సరంలో కళాశాలలో టాపర్గా నిలిచారన్నారు. బైపిసిలో తేజావత్ నవ్య 440/373 మార్కులు, ఆశ్రిత 440/363, బేబీ ఫాతిమా 440/342 మార్కులు సాధించినట్లు తెలిపారు. కళాశా మండల టాపర్గా నిలిచిన మేకల అభినయకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ముంతాజ్ అలీ, వేణుగోపాల్, యాకూబ్, రవి, చైతన్య,జయశ్రీ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మండల విద్యార్థిని ప్రతిభ

### 992 మార్కులతో కళాశాల టాపర్

దమ్మపేట, మే 9 (ప్రభాతవార్త):



మంగళవారం విడుదల కాబడిన ఇంటర్ పరీక్షా ఫలితాలలో దమ్మపేట మండలానికి చెందిన విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబర్చింది. మండల పరిధిలోని అప్పారావుపేట గ్రామానికి చెందిన కారుమంచి రవి కుమార్తె కారుమంచి విజయలక్ష్మి సత్తుపల్లి శాంతినికేతన్ విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తుంది. కాగా పరీక్షా పలితాలలో 992 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచి దమ్మపేట మండలానికి మంచి పేరు తీసుకువచ్చింది. ఇంటర్ ఫలితాల్లో మండలానికి మించి గుర్తింపు తీసుకు రావడం పట్ల పలువురు ప్రముఖులు విజయలక్ష్మిని ప్రశంశిస్తున్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

దమ్మపేట, మే 9 (ప్రభాతవార్త):



దమ్మపేట విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మండలంలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని మందలపల్లి, ముష్టిబండ, నాచారం, మొద్దులగూడెం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కావున రైతులు తమరు పండించిన ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందగలరని అన్నారు. అదే విధంగా ఈనెల 12న దమ్మపేట ఎఎంసిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ విద్యార్థినిల ప్రతిభ

అశ్వారావుపేట టౌన్, మే 9 (ప్రభాతవార్త):

మంగళవారం విడుదల కాబడిన ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాలలో అశ్వారావుపేటలో గల ముస్లిం మైనార్టీ గురుకుల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఇంటర్ 2022-23 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 58 మంది పరీక్ష వ్రాయగా 49 మంది ఉత్తీర్ణత సాధించారు. కాగా ఎంపిసిలో ఎస్‌కె హాసీనా 470కి 460 మార్కులు, అఫ్రోజ్ సమీనా 470కి 456 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదే విధంగా ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 41 మందికి గాను 34 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపిసిలో ఎండి సుహాన 1000కి 956, వై మహిత 943 మార్కులు సాధించగా బైపిసిలో ఎన్ అంకిత 953, కరీమ్‌బీ 953, నసీమా 953, నవ్య 946 సాధించినట్లు వివరించారు.

## ఇంటర్ ఫలితాల్లో వికెడివి విద్యార్థుల హవా

### రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు

అశ్వారావుపేట రూరల్, మే 9 (ప్రభాతవార్త):





2022-23 విద్యా సంవత్సరానికి గాను మంగళవారం విడుదల కాబడిన ఇంటర్ మీడియ్ పరీక్షా ఫలితాలలో స్థానిక వికెడివి విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు లభించాయి. ద్వితీయ సంవత్సరంలో 900లకు పైగా మార్కులు 74 మందికి రాగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 400లకు పైగా మార్కులను 81 మంది సాధించారు. ఇంటర్ ప్రథమలో కె గౌతమి 466, కె శాంతి 465, కె జీవన్మయి 422, ఎ పవనిక 422, కె కావ్య 417, పి చందన పద్మ 451, కె శ్రీఆంజనేయ 444 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి నుండి కె మనీషా 989 మార్కులు, మద్దాల సాయిలక్ష్మి 987, సిహెచ్ ఉద్యయిని 987, ఎస్ ఆకాంక్ష 987, బైపిసి నుండి ఎస్ సుకన్య 985, యుక్తశ్రీ లాస్య 984, సిఇసిలో ప్రసూన గంగోత్రి 962, వి లలితశ్రీ 935, ఎంఇసిలో జాహ్నవి 937 మార్కులు సాధించారు.

## గురుకులాలలో అత్యల్ప ఉత్తీర్ణతాశాతం

అన్నపురెడ్డిపల్లి, మే 09, (ప్రభాతవార్త

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో మండలంలోని గురుకులాలలో ఉత్తీర్ణతా శాతం తక్కువగా వచ్చింది. సాంఘీక సంక్షేమ బాలుర గురుకులంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 65 మంది కి 20 మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 70 మందికి 57 మంది ఉత్తీర్ణులయ్యారు. గిరిజన బాలికల గురుకులంలోఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో మొత్తం 114 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 100 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణులయ్యారు. కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలోమొత్తం 34 మంది విద్యార్థినిలు పరీక్షలు వ్రాయగా 8 మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

## ప్రతీ పేదవానికి అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం



అశ్వారావుపేట రూరల్, మే 9 (ప్రభాతవార్త):

ప్రతీ పేదవానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా 70 మంది లబ్ధిదారులకు మంజూరి కాబడిన చెక్కులను వాటితో పాటు చీరలను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింట ఆడ బిడ్డలకు కల్యాణలక్ష్మి ఒక వరమని మన మండలంలో ఇప్పటి వరకూ రూ.14కోట్ల మేర ఈ పథకం ద్వారా పలువురికి లబ్ధి చేకూరిందని అన్నారు. అంతే కాకుండా గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సిఎం కెసిఆర్ అన్ని విధాలా మన నియోజకవర్గ అభివృద్ధికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. మాయ మాటలు చెప్పు కొందరు వస్తుంటారని వారిని నమ్మ వద్దని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని ఆయన చేసిన మంచిని మనం మర్చి పోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, తహశీల్దార్ విల్సన్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటి వద్ద విఓఎల ధర్నా



అశ్వారావుపేట రూరల్, మే 9 (ప్రభాతవార్త):

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మెలో భాగంగా విఓఎలు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఇంటి వద్ద ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పలు డిమాండ్‌ల సాధనకై విఓఎలు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన విఓఎలు నిరసన ర్యాలీ నిర్వహించి ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి అనేక సేవలు అందించే విఓఎలు చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విఓఎలలో చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఓఎలు రేవతి, షాహీనా, కృష్ణకుమారి, అమీనా, శ్రావణి, రాజ్యలక్ష్మి, పుష్ప, సత్యనారాయణ, నాగేశ్వరావు, కనకలక్ష్మి, దుర్గ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన ఎంపిఓ



దమ్మపేట, మే 9 (ప్రభాతవార్త):

దమ్మపేట మండల పంచాయతీ అధికారిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి రామారావు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన తాటి సుబ్బన్నగూడెం వెళ్ళి దమ్మపేట మండలంలోని పలు విషయాలపై చర్చించారు. ఈ క్రమంలో మండల కేంద్రమైన దమ్మపేటలో డ్రైనేజీ వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయాలని, రానున్న వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే ఎంపిఓకు ఆదేశించారు.




## .ఇంటర్మీడియేట్‌లో విద్యార్థుల ప్రతిభ

దమ్మపేట రూరల్ ,మే 9 (ప్రభాతవార్త :

ఇంటర్మీడియేట్ విద్యార్థులు పరిక్షలలో తమ సత్తా చాటారు. వివిధ కళాశాలల్లో మండలానికి చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటి దమ్మపేట మండల కీర్తిని పెంచారు. వారిలో అప్పారావుపేట గ్రామానికి చెందిన కారుమంచి రవికుమార్ కుమార్తె విజయలక్ష్మీ ఇంటర్ ద్వితీయ సంవత్సర పరిక్షలలో 1000 మార్కులకుగాను 992 మార్కులు సాదించింది. ఈమెకు మండలంలోని పలువురు రాజకీయ ప్రముఖులు,విద్యావేత్తలు అభినందనలు తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ శ్రీచైతన్య కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియేట్ చేస్తున్న పట్టణానికి చెందిన తాళ్ళ శంఖర్ కుమారుడు తేజ 470 మార్కులకు గాను 461 సాదించారు. అచ్యుతాపురం కు చెందిన రాగం సాంబయ్య కుమారుడు మనోజ్ 470 కు గాను 458 మార్కులు సాధించాడు.మండలపల్లి గ్రామానికి చెందిన మాణికాల నాగేశ్వరావు కుమార్తె స్వరూపారాణి ఖమ్మం కృష్ణవేణి కళాశాలలో మొదటి సంవత్సరం బైపిసి లో 440 మార్కులకు గాను 430 మార్కులు సాధించారు. కొండ్రముచ్చు బాజీ కుమారుడు నాగరాజు సత్తుపల్లి విద్యాభారతిలో ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 932 సాధించారు.వీరిని పట్టణానికి చెందిన పలువురు ప్రశంసించారు.వారిలో ముఖ్యంగా జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ దారా యుగంధర్, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు, వేదపండితులు కామవరపు విజయమారుతీశర్మ, తదితరులు ఉన్నారు.

## ఎంఎల్‌ఏ నివాసాన్ని ముట్టడిచేసిన విఓఏలు



దమ్మపేట రూరల్ ,మే 9 (ప్రభాతవార్త :

ఐకెపిలో వివోఏలు గా విధులు నిర్వహిస్తున్న నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి, చండ్రుగుండ,ములకలపల్లి,అశ్వారావుపేట,దమ్మపేట మండలాల గ్రామదీపికలు మంగళవారం స్థానిక శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఇంటిని తాటిసుబ్బన్నగూడెంలో ముట్టడి చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కు వినతి పత్రం అందించారు. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని, గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిరవధిక సమ్మె చేపట్టి 23 రోజులు దాటిందని,మండల సమాఖ్యలలో పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు తమతో అధికారులు వెట్టి చాకిరి చేయించారని,ఆవేదన చెందారు. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో ర్యాలీ జరిపి తమ నిరసనను తెలియజేశారు. కార్యక్రమంలో అన్ని మండలాల గ్రామదీపికలు హాజరయ్యారు.

## కోపరేటివ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

దమ్మపేట రూరల్ ,మే 9 (ప్రభాతవార్త :

ఈనెల 12 వతేదీనుండి కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం, మొక్కజొన్న పంటలను కొనుగోలు చేయనున్నట్లు చైర్మన్ రావు జోగేశ్వరరావు మంగళవారం తెలిపారు.రైతులు నేరుగా తమ పంటలను తీసుకువచ్చి నిర్దేశించిన కొనుగోలు కేంద్రాలవద్ద విక్రయించి, తగిన గిట్టుబాటు ధరలను పొందే అవకాశం ఉందని అన్నారు. కావునా రైతులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## నేడు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

దమ్మపేట రూరల్ ,మే 9 (ప్రభాతవార్త :

నేడు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను స్థానిక అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అందజేయనున్నట్లు తహశీల్దార్ స్వామి ఓ ప్రకటనలో తెలిపారు. కావునా లబ్ధిదారులు ఉదయం 10గంటలలోపు కార్యాలయనికి హాజరుకావాలని కోరారు.

## వినాయక మందిరంలో పూజలు



<u>వైరా, మే09,ప్రభాతవార్త:</u>

వైరా పట్టణ పరిధిలోని సత్రం బజార్‌లో కెవిసిఎం డిగ్రీ కాలేజి దగ్గర ఉన్నటువంటి వరసిద్ధి వినాయక దేవాలయం నందు సంకటహార చతుర్ధశి సందర్భంగా అష్టోత్తర పూజా కార్యక్రమాలు, పంచామృతాలతో అభిషేకాలు, గోత్రనామాలతో ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక దేవాలయం చైర్మన్ అనంతరాములు, సెక్రటరీ రంగా సత్యనారాయణ, కోశాధికారి మాదినేని లక్ష్మణరావు, పూజారి రాము, చావా శ్రీనివాసరావు దంపతులు , భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంకటహార చతుర్ధశి సందర్భంగా మహంకాళి నరేష్, మౌనిక దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, పూజా సామాగ్రి అందజేశారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందించారు.

## అన్ని వర్గాల వారిని ఆదుకుంటాం: డాక్టర్ కాపా



<u>వైరా, మే09,ప్రభాతవార్త:</u>

వైరా లయన్స్‌క్లబ్ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి చేయూత అందిస్తుందని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా ఆధ్వర్యంలో లయన్స్ నూకల ప్రసాద రావు, అన్నపూర్ణ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించిన అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ తారతమ్యం లేకుండా వర్గాలకు అతీతంగా నిరుపేదలైన ప్రతిఒక్కరిని ఆదుకోవడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం విడిజి2 నంబూరి మధుసూదనరావు చేతుల మీదుగా కుట్టుమి షన్‌ను అందించారు. పల్లిపాడు గ్రామానికి చెందిన నిరుపేద మహిళ శిక్షణ పూర్తి చేసుకుందని ఆర్ధిక స్థోమత లేని షేక్ పర్వీన్‌కు కుట్టుమిషన్ అందించామని మధు తెలిపారు. దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి,రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, సభ్యులు గజ్జల కృష్ణమూరిత, గజ్జల మణి, చింతల పూడివెంకటేశ్వరరావు,కొల్లారాంబాబు,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 12వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



<u>వైరా, మే09,ప్రభాతవార్త:</u>

వైరాలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని రిలే నిరహార దీక్షలు చేపట్టి 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని వైరా పాత బస్టాండ్ సెంటర్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద పంచాయతీ కార్యదర్శులు ప్లేకార్డులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగాలు చేపట్టి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం నేటికి రెగ్యులరైజేషన్ చేయకుండా కాలయాపన చేస్తుందని, దీనివలన సర్వీస్ కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో పాటు కార్యదర్శుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిలే నిరహార దీక్షలు చేపట్టి 12 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నేటికి స్పందించడం లేదని, వెంటనే సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమానికి సిపిఎం, కాంగ్రేస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరి, సింగరేణి, తిలక్, కిషోర్, సురేష్, అనురాధ, సీమశ్రీ, సంతోష్, రవీందర్, లాల్, ఉపేందర్‌గౌడ్, సాయికుమార్, నాగరాజు, సుధీర్, సురేష్,అబ్దుల్ రహీం, రామకృష్ణ, ప్రశాంత్, మురళీకృష్ణ, సిపిఎం నాయకులు బొంతు రాంబాబు, తోట నాగేశ్వరరావు, కాంగ్రేస్ నాయకులు శీలం వెంకటనర్సి రెడ్డి, పారుపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో కెజిబివి విద్యార్థుల ప్రతిభ

### -ఉత్తమ ర్యాంకులతో ప్రధమ స్థానం





<u>కారేపల్లి, ప్రభాతవార్త, మే 9</u>

తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో కస్తూరిబా విద్యాలయం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ రెండో సంవత్సరం ఫలితాలలో పచ్చిపాల ప్రమీల బైపిసిలో వెయి య్యకి 955 మార్కులు, మోరు నవ్య వెయ్యికి 924 మారు ్కలు సాధించారు అదేవిధంగా ఎంపిసిలో ఎరప మాదవి వెయ్యికి 917 మారు ్కలు పొందారు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 59 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 46 మంది ఉత్తీర్ణులై 78శాతం విజయం సాధించారు. కాగా మొదటి సంవత్సరం ఎంపిసిలో మల్లం విజయలక్ష్మి 470 మార్కులకు 444 మార్కులు సాధించి మండలంలో ప్రదమ ర్యాంకు పొందారు అదేవిధంగా శ్రావణ్య 470 మార్కులుగా 410 సాధించారు బైపిసిలో బి భాను 440 మార్కులకు 399 పొందగా మాలోతు అర్చన 470కి 375 సాదించారు. కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్ధినీలను స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీసౌజన్య అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో జూనియర్ కళాశాల విజయభేరి

<u>కారేపల్లి, ప్రభాతవార్త, మే 9</u>

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో విజయభేరి మోగించారు. కార్పోరేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాదించడం విశేషం.






అరకొర వసతులతో ప్రభుత్వ కళాశాల నిధుల లేమితో ఇబ్బందులు పడుతున్న క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది దాతల సహకారంతో ప్రభుత్వ కళాశాలకు అన్ని హంగులు సమకూర్చారు. గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి అత్యధిక మంది విద్యార్థులు కళాశాలలో ప్రవేశం పొందారు. అధ్యాపక సిబ్బంది కృషితో నేడు ఉత్తమ పలితాలు సాధించటం విశేషం. కాలేజిలో ద్వితీయ సంవత్సరంలో 128 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 105 మంది విద్యార్థులతో 80శాతం మంది ఉత్తీర్ణులయ్యారు ప్రథమ సంవత్సరంలో 190మంది విద్యార్థులకు 151 మంది ఉత్తీర్ణులై 70శాతం ఉత్తీర్ణత పొందారు. ఎంపిసి ద్వితీయసంవత్సరం విద్యార్ధి బోయిన తేజసాయి వెయ్యికి 959 మంది మార్కులు సాదించగా బానోతు రజిత వెయ్యికి 890 మార్కులు పొందారు. వృత్తి విద్యా విభాగంలో సంగం మనీషా వెయ్యికి 932 మార్కులు సాధించగా కె సౌమ్యకి వెయ్యి 919మార్కులు పొందారు. విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించటం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం, బోదన బోదనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో మోడల్ విద్యార్థుల ప్రతిభ

<u>కారేపల్లి, ప్రభాతవార్త, మే 9</u>

కారేపల్లిలోగల మోడల్ పాఠశాల ఇంటర్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. మొదటి సంవత్సరంలో 114 మంది విద్యార్థులు పరీక్షలు






రాయగా 75 మంది ఉత్తీర్ణులై 66 శాతం విజయం సాధించారు. కాగా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 108మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 88 మంది ఉత్తీర్ణులై 82 శాతం ఉత్తీర్ణులయ్యారు ఎంపిసిలో ఎం భార్గవి వెయ్యి మార్కులు 980 సాధించి మండలంలో ప్రథమ ర్యాంకు పొందారు, స్రవంతి వెయ్యి మారు ్కలకు 969 మార్కులు పొందారు. బైపిసిలో గుగులోతు లావణ్య వెయ్యి మార్కులకు గాను 951 లభించగా భూక్యా నాగేశ్వరికి వెయ్యికి 950 పొందారు, సిఇసిలో శృతి వెయ్యికి 968 సాధించగా జి సాయిరాం వెయ్యికి 891 పొందారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ అక్తర్ జమాన్, సిబ్బంది అభినందించారు.




## ఉపాధి పనులను ప్రారంభించిన సర్పంచ్



<u>కారేపల్లి, ప్రభాతవార్త, మే 9</u>

సింగరేణి మండలం గాదెపాడులో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గాదెపాడు పెద్దచెరువు సమీపంలో సర్పంచ్ కేలోతు సూర్యకుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జాతీయ ఉపాది హామీ పథకం ద్వారా కూలీలకు పని వేతనం కల్పించే క్రమంలో ప్రభుత్వం పలు రకాల పనులను ప్రారంభించిందన్నారు. ప్రతి రోజు కూలీలు పనులు జరిగే ప్రాంతానికి వచ్చి పనులు నిర్వహించుకోవాలన్నారు. ప్రభుత్వం కూలీలకు పనిచేసే స్తలాల వద్ద తాగునీరు ఇతర సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పలు రకాల పనులను నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలను ప్రబుత్వం కల్పిస్తుందన్నారు గ్రామ పంచాయతీలో జాబ్‌కార్డు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవ్లా, రాంబాయి, పద్మ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు బిజెపి చేయూత

### -పుట్టింటి కానుకగా మెట్టెలు, పుస్తెలు అందజేత




<u>కారేపల్లి, ప్రభాతవార్త, మే 9</u>

బిజెవైఎం ఆధ్వర్యంలో బిజెపి నేతలు సింగరేణి మండలంలో వినూత్నరీతిలో వివాహం జరిగే పేదింటి ఆడపిల్లలకు పుట్టింటి కానుకగా మెట్టెలు, తాళిబొట్టును మంగళవారం మల్లన్నగూడెం, పేరుపల్లి గ్రామాలలో బిజెవైఎం నాయకులు వైరా నియోజకవర్గ నాయకులు కాట్రావత్ మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో అందజేసారు. మల్లన్నగూడెంలో పొదెం రామ్మూర్తి, రమణల కుమార్తె సుప్రియకు, పేరుపల్లికి చెందిన అలెం గోపయ్య లింగమ్మల కుమార్తె శ్రావణి వివాహానికి పుస్తె, మెట్టెలు వితరణగా అందజేసారు. అదేవిధంగా గాదెపాడులో జక్కుల వినయ్ ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబానికి రూ. 5వేల ఆర్ధిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా మోహన్ నాయక్ మాట్లాడుతూ ఈనాడు వివాహ వ్యవస్తలో పలు కుటుంబాలకు ఆర్ధిక బారంగా మారాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని నిరుపేద కుటుంబాలకు తన వంతుగా పార్టీ తరపున అంద చేయడం సంతోషంగా ఉందన్నారు గ్రామీణ ప్రాంతాలలో బిజెపి పట్ల ప్రజలు ఆదరణ చూపుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళల అబ్యున్నతి కోసం ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టి వందలాది మహిళా కుటుంబాలకు న్యాయం చేకూరుస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను తెలుసుకుని నిరుపేద మధ్యతరగతి కుటుంబాల వారు ఆర్ధిక సాయం పొందవచ్చున్నారు. నేడు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉన్నాయని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేయకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, మండల అధ్యక్షులు దనసరి శ్రీనివాస్, మండల ప్రదాన కార్యదర్శి మేకల మల్లేష్, బిజెపి జిల్లా కార్యదర్శి పొదెం రామ్మూర్తి, బిజెవైఎం మండల అధ్యక్షులు అనిల్, నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## క్రీడా పోటీల నిర్వహణపై సమావేశం

**కామేపల్లి, మే 9 ప్రభాతవార్త :** కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారంఉదయం 11గంటలకు మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణపై సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు స్త్రీలు, పురుషులకు క్రీడా పోటీలను నిర్వహిస్తామని తెలిపారు.

## సాల్మన్‌రాజుకు ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలి



*కల్లూరు, మే 9, ప్రభాతవార్త*

టియూసిసిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనే సాల్మన్‌రాజుకు రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలని అఖిల భారత క్రైస్తవ సమైఖ్య ముఖ్య నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ముక్తకంఠంతో కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలో శాంతినగర్ నందు ఉన్న ఇమ్మానియేల్ బాప్టిస్ట్ చర్చిలో అఖిల భారత క్రైస్తవ సమైఖ్య ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసిసి మండల అధ్యక్షులు బ్రదర్ టి. సంజీవరావు మాట్లాడుతూ క్రైస్తవ సమాజ పక్షాన అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సమాజ పక్షాన విస్తృతమైన సేవలందిస్తున్న తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనే సాల్మన్‌రాజుకు క్రిస్టియన్ ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు. ఆయన గత 20 సంవత్సరాలుగా క్రైస్తవ సమాజం కోసం అనేక శాంతియుత పాదయాత్రలు చేసి సమాజ అభివృద్ధికి దోహదపడ్డారని గుర్తు చేశారు. అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ క్రైస్తవ పాస్టర్లకు వెన్నుదన్నుగా ఉంటున్న ఆయనకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించి, మాకు సముచిత స్థానాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి రాష్ట్ర నాయకులు రెవ. పి. ఎనోష్‌కుమార్, జిల్లా నాయకులు రెవ. టి. నిర్మల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బ్ర.ధర్మాసి బాలరాజు, జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు పాస్టర్ దాసరి డేవిడ్ రాజు, పాస్టర్ జి. జీవన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పాస్టర్ పెరుమాళ్ళ దయాకర్, కోశాధికారి పాస్టర్ జాన్ వరంజ్యోతి, పాస్టర్ సుందర్‌రాజు, పాస్టర్ టి.సంసోన్, బ్రదర్ టి. ఇస్రాయేల్ తదితరులు పాల్గొన్నారు.




## ఒక్క సారి అవకాశం ఇవ్వండి :డాక్టర్ మట్టా



*పెనుబల్లి రూరల్, మే 09, ప్రభాతవార్త:*

పెనుబల్లి రాతోని చెరువులో పని చేస్తున్న ఉపాధి కూలీలను మంగళవారం డాక్టర్ మట్టా దయానంద్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సారి అవకాశం ఇవ్వాలని, గుండెల్లో పె ట్టుకొని చూసుకుంటానని ఉపాధిహామీ ద్వారా గతంలో వచ్చిన రూపాయలు తగ్గించారని, ట్రావెలింగ్ అలవెన్స్ తగ్గించారని, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు లేవని, ఎండ తీవ్రత ఉన్నప్పుడు విశ్రాంతి తీసుకోవడానికి కనీసం టెంట్ సౌకర్యం లేదని, పనిలో చిన్న చిన్న గాయాలు అయితే ప్రథమ చికిత్స నిమిత్తం ఫస్ట్ ఎయిడ్ బాక్సులు కూడా లేవని, తాగునీటిని కూడా ఏర్పాటు చేయలేదని, గతంలో తాగునీటి కోసం రోజుకు రూ. 5 మస్టర్‌కు జమ చేసేవారని, అవి కూడా నిలిపివేశారని మట్టా దయానంద్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, కూలీలందరికీ అనారోగ్యం వస్తే తన హాస్పిటల్ ద్వారా ఎటువంటి ప్రారంభ రుసుము లేకుండా తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తానని ఒకసారి అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గ ప్రజలను గుండెల్లో పె ట్టుకొని చూసుకుంటానని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని కూలీలను కోరారు. అనంతరం సుమారు 300 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు, చల్లమల రాజకుమార్, కాటిని చె న్నకేశవ, బెజవాడ సాయి, చెక్కిలాల వంశీ, వంగా సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో క్రీస్తు జ్యోతి కళాశాల విద్యార్థికి రెండవ ర్యాంక్






*తల్లాడ, మే 9, ప్రభాతవార్త*

ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాల్లో మండల పరిధిలోని క్రీస్తు జ్యోతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్‌ను సాధించి కళాశాల ప్రతిష్ఠను రాష్ట్ర స్థాయిలో ఇనుమడింపజేశారు. రెండవ సంవత్సరం ఎంపిసి విభాగంలో నూతనకల్ గ్రామానికి చెందిన షేక్ ఆరిఫాకు 1000 మార్కులకు గాను 993 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించగా, బైపిసి విభాగంలో కె. వినోద్ 1000 మార్కులకు గాను 981 మార్కులు, సిఈసి విభాగంలో వి. అక్షయ 1000 మార్కులకు గాను 946 మార్కులు, ఎంపిహెచ్ విభాగంలో కె. చాందినికి 958 మార్కులు, ఎంఎల్‌టి విభాగంలో ఐ. శ్రావణికి 950 మార్కులు సాధించారు. 2020-2021 సంవత్సర ఫలితాల్లో కూడా క్రీస్తు జ్యోతి కళాశాలలో చదివిన సోని రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కె. థామస్, అధ్యాపక బృందం సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.

కెవిఎం విద్యార్థుల విజయభేరి..

మంగళవారం ప్రకటించిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కెవిఎం విద్యార్థులు విజయభేరి మ్రోగించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో యాసా ఉమాదేవి 977 మార్కులు, సిహెచ్. ఉషారాణి 976 మార్కులు, కె. సాత్విక 976 మార్కులు సాధించటంతో కెవిఎం కళాశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు అభినందించారు.

## 12 మంది పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరిక

*తల్లాడ, మే 9, ప్రభాతవార్త*

జూనియర్ పంచాయితీ కార్యదర్శులు గత పది రోజుల నుండి సమ్మె చేస్తుండగా మంగళవారం సాయంత్రం వరకు విధుల్లో చేరకుంటే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించిన నేపథ్యంలో రాత్రి గం. 9.00ల వరకు 12 మంది విధుల్లో చేరినట్లు ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి తెలిపారు. మండలంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు 21 మంది ఉండగా 12 మంది విధుల్లో చేరారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నాలుగు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న తమకు రెగ్యులర్ చేయాలని శాంతియుతంగా సమ్మె చేస్తుండగా ప్రభుత్వం సంఘాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా ప్రభుత్వం హెచ్చరికలు జారీచేయటం తగదని సమ్మెలో ఉన్న పంచాయితీ కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణంగా ఉద్యోగులు విధుల్లో చేరిన తరువాత రెండు సంవత్సరాలకు రెగ్యులర్ చేయాల్సిన బాధ్యత ఉండగా తాము విధుల్లో చేరి నాలుగు సంవత్సరాలు పూర్తైన ఉద్యోగ భద్రత లేకపోవడంతో రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చి గత్యంతరం లేని స్థితిలో ముందు జాగ్రత్తగా సమ్మకు దిగాల్సి వచ్చిందని, అయినా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాల్సింది పోయి నియంత లాగా వ్యవహరించి, తమ హక్కులను కాలరాస్తుందని, అయినా సమ్మెను విరమించేది లేదని కార్యదర్శులు స్పష్టం చేస్తున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కల్లూరు విద్యార్థుల ప్రతిభ

*కల్లూరు, మే 9, ప్రభాతవార్త*

ఇంటర్ ఫలితాల్లో కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. రెండో సంవత్సరం ఎంపిసి విభాగంలో పి.రోహిత, ఏ. తేజస్వినిశ్రీ, లావణ్య, బైపిసిలో ఎండీఎస్. సిద్దిక, షేక్ ఆయేషా, సీఈసిలో సిహెచ్. ప్రవల్లిక, లాలి భువనేశ్వరి, మొదటి సంవత్సరం ఎంపిసిలో జువేరియా జాస్మిన్, మధులత, దీపక్, బైపిసిలో వైష్ణవి, లావణ్య, సిఇసిలో వెంకటేష్‌లు అత్యంత ప్రతిభ కనబరిచారు. గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 68 మంది పరీక్ష వ్రాయగా 40 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, ద్వితీయ సంవత్సరంలో 72 మందికి గాను 67 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో జీవన్, రేవతి, విష్ణు, ప్రథమ సంవత్సరం ఎంపిసిలో ఎం. అనిల్‌కుమార్, కె. జయేంద్ర, ఉమామహేశ్వరావు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఇంఛార్జి ప్రిన్సిపాల్ అతహర్ అలి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను కల్లూరు ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్‌లతో పాటు పలువురు ప్రముఖులు అభినందించారు. ఉత్తమ ఫలితాలకు కృషిచేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## సెల్‌ను అప్పగించిన ఎస్సై



*తల్లాడ, మే 9, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొత్త వెంకటగిరి గ్రామానికి చెందిన మోగులూరి ప్రశాంత్ కు పోగొట్టుకున్న సెల్‌ను ఎస్సై పి. సురేష్ అందజేశారు. ఇటీవల ప్రశాంత్‌కు చెందిన వీవో ఫోన్ పోగొట్టుకుని స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీస్‌లు సిఇఐఆర్ ద్వారా చేధించి, ఫోన్‌ను ప్రశాంత్‌కు ఇవ్వటం జరిగిందని ఎస్సై తెలిపారు.

## అంధత్వ నివారణకే కంటివెలుగు

*మరిపెడ, మే9, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం అంధత్వ నివారణ కొరకే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తుందని ఎంపిపి అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్‌లు అన్నారు. మంగళ వారం మండలంలోని సోమ్లతండా, బాల్యాతండాలలో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేసీఆర్ దూరదృష్టితో ఆలోచించి రాష్ట్రంలో 18సంవత్సరాలు పైబడి ఉన్న ప్రతి ఒక్కరు కంటిచూపుతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు స్వాతికాలునాయక్, భూక్య కృష్ణ, ఎంపిటిసి సభ్యులు నారాయణ, ఏఎన్ఎంలు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఎంజెపి ట్రైబల్ వెల్ఫేర్ పరీక్ష

*మహబూబాబాద్, మే9, ప్రభాతవార్త*

నేడు ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్ఈఎస్ బ్యాక్‌లాక్ ప్రవేశ పరీక్ష జరుగనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు మంగళవారం పెర్కొన్నారు. ఈ పరీక్షలో 2187మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి వెళ్లాలని, ఎలాంటి నిషేధిత వస్తువులు తీసుకెళ్లరాదని సూచించారు. పరీక్ష సెంటర్ వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని, సమీప సెంటర్‌లో జిరాక్స్ సెంటర్‌లు మూసి వేయాలని తెలిపారు.

## కొనసాగుతున్న కార్యదర్శుల సమ్మె

*కల్లూరు, మే 9, ప్రభాతవార్త*



గత 12 రోజులుగా చేస్తున్న పంచాయితీ కార్యదర్శులు తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు తగ్గేదేలే.. విరమించేది లేదు.. అంటూ కదం తొక్కుతున్నారు. 26 మంది కార్యదర్శులు గత 12 రోజులుగా సమ్మె చేస్తుండటంతో గ్రామాల్లో సేవలు నిలిచిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వంలో ఎలాంటి స్పందన రాకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు, నానా తంటాలు పడుతున్నారు. మంగళవారం సాయంత్రం కల్లా విధుల్లో చేరనిచో తొలగిస్తామని ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసినా కార్యదర్శులు సమ్మెలోనే ఉన్నారు. సమస్యలు పరిష్కరించి విధులకు వచ్చేటట్లు చేయాలని ప్రభుత్వాన్ని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

# ముసలిమడుగులో కంటి వెలుగు ప్రారంభం



*వైరారూరల్, మే09,ప్రభాతవార్త:* వైరా రూరల్ మండలం ముసలిమడుగు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాంను గ్రామ సర్పంచ్ చింతనిప్పు సుధారణి, లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు ఆప్తాలమిస్ట్ వుంద్రు శ్యామ్‌బాబుతో కలిసి ఆమె ప్రారంభించారు. పది రోజులపాటు నిర్వహించే కంటి వెలుగు ప్రోగ్రాంను గ్రామ ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. తెలంగాణలో అంధత్వానికి గురైన అన్ని ప్రాంత ప్రజలకు వారు ఎక్కడ నివసిస్తున్నా కంటి సమస్య ఉన్నవారైనా నివారణ మార్గాలను అత్యున్నత నాణ్యతతో కలిగిలిన వైద్యం ఖర్చు లేకుండా అందుబాటులోకి తేవడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కళ్ళద్దాలను అవసరమైన వారికి ఇస్తారని సుధారాణి తెలిపారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ముసలిమడుగు గ్రామంలో వంద మంది గ్రామ ప్రజలకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళద్దాలను అందించారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆప్తాలమిస్ట్ వుంద్రు శ్యామ్‌బాబు గ్రామ ప్రజలకు కళ్ళజోళ్ళు ఉపయోగించే విధానాన్ని ప్రజలకు తగిన విధంగా సూచనలు చేశారు. కళ్ళజోడును నీటితో కడుక్కోవాలని, తర్వాత తుడవాలని పొడిగా ఉన్న కళ్ళద్దాలను తుడిస్తే గీతలు పడతాయని పొడి గాలిలో కళ్ళజోడును ఆరనివ్వాలని, లేకపోతే మెత్తని శుభ్రంగా ఉన్న బట్టతో తుడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ నల్లమల బాంధవిచౌదరి, సూపర్‌వైజర్ అనంతరాములు, డిఈవో కిరణ్, ఏఎన్ఎంలు కవిత, ఆదిలక్ష్మి, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ, కుంట మహేశ్వర స్వామి ఉత్సవాలు

*మామునూర్ ప్రభాతవార్త మే 09:* గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ కడిపికొండ గౌడ సంఘం అధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ, కంట మహేశ్వర స్వామి ఉత్సవాల్లో బి.ఆర్.ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతూ శ్రీరేణుక ఎల్లమ్మ, కంట మహేశ్వర స్వామి చల్లగా చూస్తున్న దేవతల పూజ ఉత్సవాలలో పాల్గోనడం సంతోషం అన్నారు. వీరి ఉత్సవాలకు ఇంక ఏమైన కార్యక్రమాలు తమ వంతు సహాయ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజిపేట దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, 44వ డివిజన్ అధ్యక్షుడు దోపతి జయపాల్ రెడ్డి, 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర రావు, కాజిపేట రైతు సమితి మండల అద్యక్షులు కంకణాల సంపత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీలేఖ కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు రజినకర్, శాంతి కుమార్ గౌడ కులస్థులు, పాల్గొన్నారు.

# రాష్ట్ర, జిల్లా స్థాయిలో సత్తాచాటిన సాహితి






*ఇల్లెందుటౌన్, ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పట్టణానికి చెందిన సాహితి జూనియర్ కళాశాల రాష్ట్ర, జిల్లా స్థాయిలో సత్తా చాటిందని కళాశాల డైరెక్టర్ ఎం.సీ.నాగిరెడ్డి తెలిపారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో 470మార్కులకు నాగ భవ్యశ్రీ 467, బైపీసీ విభాగంలో జుహెదా కౌసర్ 435/440,సిఈసి విభాగంలో పాయల్‌రాజ్ పురోహిత్ 466/470 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులను సాదించారని తెలిపారు. సీనియర్ ఇంటర్ విభాగంలో సైతం బైపీసీ విభాగంలో ధనాల శృతి 990/1000, ఎంపీసీ విభాగంలో నమ్ర జోహ్రా,నామా దివ్య 989/1000 మార్కులను సాధించినట్లు పేర్కొన్నారు. ఎంఈసీ విభాగంలో అంచల్ లోటి 979/1000, సీఈసీ విభాగంలో కీర్తి ప్రజాపత్ 974/1000 అత్యధిక మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో ఇల్లెందు కీర్తిని ఇనుమడింపచేసినట్లు తెలిపారు. విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేందకు కృషి చేసిన అధ్యాపక బృందానికి కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్ అభినందించారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీచైతన్య ప్రతిభ






*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* ఇంటర్, మొదటి ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పట్టణానికి చెందిన శ్రీచైతన్య కళాశాల ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం ఫలితాలలో అన్ని గ్రూపుల్లో ప్రతిభ చూపిందని కళాశాల ప్రిన్సిపల్ పత్తి శ్రీనివాస్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎండీ.ఫటాహ్ సరోశ్ 981/1000, బైపీసీ విభాగంలో టి.భవ్యశ్రీ 985/1000, సీఈసీ విభాగంలో ఎండీ.సోనియా 955/1000 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులను సా ది ం చి న ట్ల పేర్కొన్నారు. మొదటి ఇంటర్ విభాగంలో పి.నవ్య 450/470, బైపీసీ విభాగంలో బి.నాగేశ్వరీ 391/440,సీఈసీ విభాగంలో ఈ.నరేందర్ 386/500 మార్కులను సాధించినట్లు తెలిపారు. గడిచిన 20 సంవత్సరాలుగా ఇల్లెందు పట్టణంలో ఇంటర్మీడియట్ విద్యలో రాణిస్తూ విద్యార్థుల, తల్లిదండ్రుల ఆకాంక్షకు, ఆశయాలకు అనుగునంగా ముందుకు సాగుతున్న శ్రీచైతన్య కళాశాల ముమ్ముందు మరిన్ని విజయాలకు చేరువవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, అద్యాపక బృంధానికి కళాశాల డైరెక్టర్లు అభినందనలను తెలిపారు.

# గురుకుల కళాశాలలో 90శాతం ఉత్తీర్ణత




*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో 90 ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ అరుణకుమారి తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 140 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 126 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. మొదటి సంవత్సరంలో 124 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 112 మంది విద్యార్థులు పాసయార్యని తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో బి.రమ్య 978/1000, జి.శ్వేత 970/1000 మార్కులతో ప్రతిభ చాటారన్నారు. ప్రథమ సంవత్సరం విభగంలో బి.స్వప్న468/500, ఎస్.వర్షిణి 458/500 సా ది ం చి న ట్ల పేర్కొన్నారు. అత్యధిక ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కృషి చేసిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.




## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల హవా..



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* ఇ ం ర్మీ డి య ే ట్ ఫలితాలలో ప్రభుత్వ జూనియరల్ కళాశాల ఇల్లెందు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపల్ రామలింగేశ్వర్‌రావు తెలిపారు. ఎంపీహెచ్‌డబ్లూ విభాగంలో ఎస్కే.సానియా కౌసర్ 982/1000, ఓప ఎస్కే.యాస్మిన్ 980/1000,ఎంఈ విభాగంలో కె.నాగరాజు 904/1000, ఎంటీ విభాగంలో పి.సంతోశ్ 786/1000, ఎంపీసీ విభాగంలో కె.మానస 933/1000, బైపీసీ విభాగంలో ఎ.నవ్యశ్రీ 891/1000, సీఈసీ విభాగంలో పి.గౌతమి 799/1000, ఏ.అంజలి హెచ్ఈసీ విభాగంలో 659/1000 మార్కులు సాధించగా మొదటి సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో 493/500 మార్కులతో రాష్ట్రస్థాయిలో నిలిచినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధిచిన విద్యార్థులకు, అద్యాపక బృందానికి కృతజ్ఞతలను తెలిపారు.

## అప్పుడే పుట్టిన బిడ్డను పరిశీలిస్తున్న డిఎం అండ్ హెచ్‌వో మాలతి



*వైరా, మే09,ప్రభాతవార్త:* ఖమ్మం జిల్లా వైరా ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా పధకాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి మాలతి సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో మహిళా రోగులను పరీక్షిస్తున్న తీరును, కేంద్రానికి వస్తున్న మహిళల సంఖ్యను డిఎం అండ్‌హెచ్‌వో పరిశీలించారు. ఆసుపత్రిలో జరుగుతున్న మరమ్మత్తులను తిరిగి చూశారు. ఆసుపత్రిలో జన్మించిన బిడ్డను చూసి తల్లిని క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో ఓ.రాంబాబు, వైరా ఆసుపత్రి వైద్యులు ఉదయలక్ష్మి, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ బాంధవి, ధనలక్ష్మి, ఏఎన్ఎంలు ఉన్నారు.

## మండలంలో పర్యటించిన కలెక్టర్

*అన్నపురెడ్డిపల్లి, మే 09, ప్రభాతవార్త* మండలంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మంగళవారం పర్యటించారు. గుంపెనలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని, దళారులను నమ్మిమోసపోవద్దన్నారు. సొసైటీలోని పలు రికార్డులను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే సీజన్‌కల్లా రైతులకు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచాలని, బిపిటి మిషన్ల ద్వారానే ఎరువుల అమ్మకాలు జరపాలని సూచించారు. అనంతరం యర్రగుంట ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్యమహిళా కార్యక్రమంలో మహిళలకు అందుతున్న వైద్య వివరాలను వైద్యాధికారి ప్రియాంకను అడిగి తెలుసుకున్నారు. వార్డులు, ఔషదశాల, ఆపరేషన్ థియేటర్‌లను పరిశీలించారు. ఆరోగ్య మహిళాకార్యక్రమంలో సిబ్బంది అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం గురించిగ్రామాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి శిరీష, డిప్యూటీ జిల్లా వైద్యాధికారిసుకృత, తహశీల్దార్ భద్రకాళి, యంపిడిఓ అన్నపూర్ణ, సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు, వైస్ యంపిపి రామారావు, సర్పంచ్ బసవయ్య తదితరులు ఉన్నారు.

# రైతుల వద్ద ఉన్న ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తాం

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



**చంద్రుగొండ, మే 9 – ప్రభాతవార్త:**
రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ రైతులకు భరోసా కల్పించారు. మంగళవారం మద్దుకూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. తేమశాతం పరిశీలించి రైతుల ధాన్యాన్ని వెంటనేకాటాలు వేయాలన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, తడిసిన ధాన్యం సైతం వెంటనే కాటాలు వేయాలన్నారు. మిల్లర్లు ఇబ్బందులు పెట్టినట్లు తన దృష్టికి తీసుకురావాలన్నారు. మిల్లర్లు ఇబ్బందులు పెడితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. మిల్లర్ల సమస్యను తాను స్వయంగా చూసుకుంటానన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కాటాలు అయ్యేలా చూడాలన్నారు. అలసత్వం వహించవద్దని అన్నారు. ఆయన వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వరరావు, అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వర్సా రవికుమార్, ఏఈవో విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో మారుతీ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలంలోని మారుతీ జూనియర్ కళాశాల ఒకేషనల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో విజయదుందుబి మోగించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) మొదటి సంవత్సరంలో 500ల మార్కులకు గాను ఏ.అమృత 465, ఎం.పావని 446, ద్వితీయ సమయంలో 1000 మార్కులకు గాను ఈ.పవిత్ర 918, కే.శృతిలక్ష్మి 911 మార్కులు సాధించారు. ఎమ్మెల్టీ మొద టి సంవత్సరంలో 500ల మార్కులకు గాను బీ.శ్రీజన్య 429, ఎస్కే షాజహాన్‌పాషా 421 ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకుగాను పీ.వర్షిత 907, కే.అశ్విని 864 మార్కులతో విజయం సాధించారు. వీరిని కళాశాల సెక్రటరి, కరస్పాం డెంట్ డా.ఎస్.ఎల్.కాంతారావు, చైర్మన్ బి.సుబ్బరాజు, ఎస్.ఎన్.వీ.రామారావు, డైరెక్టర్ మెమోంటోస్ అందజేసి అభినందించారు.









# లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల అఖండ విజయభేరి



**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభు త్వం మం గళవారం ప్రక టించిన 2022 –2023 ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాలలో భద్రా చలం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని, విద్యార్థుల రాష్ట్ర స్థాయి మార్కుల సాధనతో విజయఢంకా మ్రోగించారు. ఇంతటి ఘనవిజయం సాధించిన చిన్నారులను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్‌బాబు, మాగంటి రమేష్‌లు అభినందించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్‌లో 1000 మార్కులకు గాను గాదె మౌనిక 990 మార్కులు, మిద్దె సాయిప్రసన్న 989 మార్కులు సాధించి విజయఢంకా మ్రోగించారు. ఈ సందర్భంగా మాగంటి ప్రసాద్ బాబు, మాగంటి రమేష్‌బాబులు మాట్లాడుతూ .. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు కళాశాలకు, మీ ఊరికి మంచిపేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, అధ్యాపక బృందంకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.








# సత్తా చాటిన దుమ్ముగూడెం జూనియర్ కళాశాల విద్యార్థులు

**-ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 92 శాతం**
**-మొదటి సంవత్సరంలో 88 శాతం ఉత్తీర్ణత**
**-990 మార్కులతో టాపర్‌గా నిలిచిన కొండా సాయితేజ**






**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో దుమ్ముగూడెం జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు తమ సత్తాను చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 143 మంది విద్యార్థులకు గాను 129 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 92 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 153 మంది విద్యార్థులకు గాను 136 మంది విద్యార్థులు పాసైయ్యారు. 88 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. చిన్నఆర్లగూడెం గ్రామానికి చెందిన కొండా సాయితేజ అనే విద్యార్థి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 990 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. బైపీసీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కల్లూరి అంజలి 975 మార్కులు సాధించి బైపీసీలో టాపర్‌గా నిలిచింది. పర్ణశాల గ్రామానికి చెందిన మొసలి గంగాభవానీ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 449 మార్కులు సాధించి ఫస్ట్ ఇయర్ టాపర్‌గా నిలిచింది. ఫస్ట్ ఇయర్ బైపీసీలో నూపా శ్రావణి అనే విద్యార్థిని 395 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సంపాదించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పీ.సాయి అలేఖ్య 982 మార్కులు సాధించి కళాశాలలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎం.యువశ్రీ, సాయికృష్ణ అనే విద్యార్థి ఎంపీసీ సెకండియర్‌లో 983 మార్కులు సాధించాడు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.